UNIVERSAL
LIBRARY
OU_204032
UNIVERSAL
LIBRARY

OUP—556—19-7-71—4,000.


OSMANIA UNIVERSITY LIBRARY


Call No. T927.8 Accession No. PG T529

Author A61C
వనపర్తి వేంకటనాథ, వాళ్ళపాక.


Title అన్నమాచార్య పరిచయము-1949.

This book should be returned on or before the date last marked below.


తిరుమల తిరుపతి దేవస్థాన
ము(చాత్ర(శాలయందు ము(దిత్తము..
తిరుపతి.
ప్ర. 250 2-3-49



ప్రాచ్యపరిశోధనాలయము



సంకీర్తనముల తేకులు

పీఠిక—విషయసూచిక.

			పేజి.
1	అవతరణిక	...	1
2	అన్నమయ వంశము	...	2
3	అవతారము	...	2
4	బాల్యము	...	3
5	స్వామిసాక్షాత్కారము	...	4
6	తిరుపతికిపయనము	...	5
7	శేషాద్రిదర్శనము	...	9
8	తలయేరుగుండు	...	11
9	శ్రీపాదములు	...	12
10	కురువనంబి	...	13
11	పెద్దయెక్కుడు	...	15
12	కర్పూరపుఁగాలువ	...	15
13	మోకాళ్లముడుపు	...	15
14	త్రోవభాష్యకారులు	...	17
15	స్వామిపుష్కరిణి	...	18
16	దేవాలయప్రవేశము	...	19
17	విష్వక్సేనుఁడు	...	20
18	హనుమంతుఁడు	...	20
19	ప్రసాదములు	...	21
20	స్వామిదర్శనము	...	22
21	స్వామియభయహస్తము	...	24

			పేజీ.
22	స్వామిమహిమలు	...	25
23	శుక్రవారాభిషేకదర్శనము	...	31
24	అన్నమయగురువు	...	35
25	ఇంటికిఁబయనము	...	36
26	శతకోపయతి	...	41
27	రాజాశ్రయము	...	42
28	రాజదౌర్జన్యము	...	43
29	అన్నమయపాట	...	49
30	శృంగారసంకీర్తనము	...	51
31	రాజధిక్కారము	...	52
32	ఆచార్యునిసంకెల	...	55
33	రాయలశైంకర్యములు	...	57
34	నాఁటియన్నమయ	...	58
35	కొండకుఁబయనము	...	59
36	అన్నలజోల	...	60
37	అన్నమయజోల	...	61
38	అన్నమయలాలి	...	62
39	అన్నమయమహిమలు	...	64
40	అన్నమయ పురందరదాసులు	...	66
41	సంకీర్తనసంఖ్య	...	68
42	ద్విపదరామాయణము	...	69
43	వెంకటాచలమాహాత్మ్యము	...	70
44	ఇతరగ్రంథములు	...	72
45	అన్నమాచార్య విగ్రహము	...	73

			పేజీ.
46	సంగీతరచన	...	76
47	అన్నమయసంకీర్తనము-నరసింగన్న	...	81
48	పెదతిరుమలయ్య	...	84
49	అంధ్రవేదాంతము	...	88
50	సంకీర్తనభండారము	...	90
51	చినతిరుమలయ్య	...	91
52	పెదతిరువెంగళనాథుడు	...	92
53	చిన్నన్న	...	93
54	ధర్మైకైంకర్యములు	...	93
55	కోనేటి తిరువెంగళనాథుడు	...	96
56	తిరువెంగళప్ప	...	96
57	తిరుపతి శాసనములు	...	97
58	నేటితాళ్ళపాకవారు	...	98
59	నందవరీకులు—వైష్ణవత	...	99
60	అన్నమాచార్యులుతిరిగినదేశములు	...	100
61	కీర్తించినవేల్పులు	...	100
62	సంకీర్తనముద్రాసామ్యములు	...	101
63	అన్నమయపలుకుబళ్లు	...	101
64	ఛాయాపహారులు	...	102
65	భాషావిశేషములు	...	105
66	కవితారీతులు	...	106
67	వైష్ణవులనఁగా	...	107
68	లక్ష్మీవిలాసములు	...	111
69	తత్త్వవిచారణ	...	112

		పేజి.
70	పెండ్లితిరునాళ్లు ...	117
71	అంపకాలు ...	118
72	రెండు శృంగారసంకీర్తనలు ...	119
73	ఆళ్వార్లు అన్నమాచార్యుఁడు ...	121
74	అంధ్రసంకీర్తనములు-ద్రవిడపాశురములు	122
75	శ్రీవెంకటేశ్వరవైభవము ...	123
76	అన్నమాచార్యచరిత్రపరిశోధనము ...	127

పీఠిక సంస్కరణములు.

పుట.	బంతి.	ఉన్నది.	ఉండవలసినది.
41	13	యున్నాఁడియెయితఁడు	యిదెయున్నాఁడితఁడు
61	15	నీవని	నివన
69	15	వేలుండును	వేలనాల్గువందలుండును. సంకీర్తనములు పదునాల్గువేలుండును.
70	14	హాత్మ్యము	మాహాత్మ్యము
78	18	చూడ	చూడా
81	18	క్రీ 1453	క్రీ 1553
84	15	1453	1553
88	3	తిరుమయ్య	తిరుమలయ్య
99	5	ముడుంపాడు	మూచనూరు
131	14	కొండవాఁడ	కొండలవాఁడ
132	11	యనవార్త	యనువార్త
133	6	పొరంకొంటి	పొరంటికొంటి



అన్నమాచార్యులు



పెద్దతిరుమలాచార్యులు

అన్నమాచార్యచరిత్రపీఠిక.

అవతరణిక

అన్నమాచార్యచరిత్రము కథాపురుషుని మనుమఁడే రచించినది కాఁబట్టి విలువగల ప్రామాణిక చరిత్ర గ్రంథము. తెనుఁగున ప్రాచీన కాలపుఁజరిత్రగ్రంథములు కవీశ్వరులవి, ప్రాచీనులే ఆయా కవీశ్వరుల దగ్గఱి కాలమువారే కవితతో రచించినవి, చాలఁ దక్కువ.

బసవపురాణము, పాండితారాధ్యచరిత్రము, తిక్కనచరిత్రము (దశకు- ౧ ఆ.) కృష్ణరాయచరిత్రము, రఘునాథనాయకాభ్యుదయము నృసింహగురుచరిత్రము, ఇట్టిని కొన్నిమాత్రమే వ్రేళ్లలెక్క కెక్కియున్నవి. అందీయన్నమాచార్యచరిత్రము మతపాండిత్యకవితాప్రఖ్యాతిగన్న మహనీయుని చరిత్రమై చాలఁగా జరగిన విషయములనే సవదరించునదిగా నిరూపణకెక్కి నా కెక్కువమక్కువ గొల్పినది.

దీనిరచయిత చినతిరువెంగళనాథుఁడని నిండుపేరుగల చిన్నన్న. ఈతని విషయము 'అన్నమాచార్యసంతతి' అనుపట్టున వివరింతును.[1]

[1]ఈ యన్నమాచార్యచరిత్రమునుబట్టియే కాక, అన్నమాచార్య రచితము లయిన సంకీర్తనములఁ బట్టి, తత్ప్రసక్తము లయిన శాసన

---

(1) ఈయన్నమాచార్యచరిత్ర కాగితపుప్రాతిపుస్తకమును కడపజిల్లా రాయచోటి తాలూకా మడితాడుగ్రామవాసి శ్రీతాళ్లపాక సూర్యనారాయణయ్యగారు తిరుపతి వెంకటేశ్వరప్రాచ్యగ్రంథాలయమున కొసఁగిరి. ప్రాత తాటాకుప్రతి ననుసరించి వారుచానిని 1940 సంలో వ్రాసిరట. దానితో రేవణూరి వెంకటాచార్యుని శ్రీపాదరేణుమాహాత్మ్యమును, తాళ్లపాక చిన్నన్న తామ్రశాసనమును గూడ వారి గ్రంథాలయమున కొసఁగిరి. తామ్రశాసనమును, శ్రీ మా. రామకృష్ణకవిగారు ఇక్కడి జర్నల్ వాల్యూం 1 పార్టు 1 లో ప్రకటించిరి.

ఈ యన్నమాచార్యచరిత్రవ్రాతప్రతిలో గ్రంథము ముగిసినతర్వాత 7 పుటలో "తాళ్లపాకతిరువెంగళనాథుని జీవితచరిత్రము కాల్వేటినగరసంస్థానములో ఉన్నది. చూడవలెను." అని కలదు. అట్లదికాల్వేటినగరమునఁ గలదేమో.

పూర్ణిమ జన్మతిథిగాఁ గూడ నిర్ణయింపవచ్చును. శక. 1424. క్రీ శ. 1503 దుందుభి ఫాల్గుణ బహుళ ద్వాదశినాఁ డాతఁడు దివ్యధామమందినాఁడు. ఆతని జీవితపరిమాణము 79 ఏండ్లు. ఇటుచూడఁగా నేఁటికాతఁడు జన్మించి 524 ఏండ్లయినది. దివ్యత్వమంది 445 ఏండ్లయినది.

వేదాంతదేశికులు శ్రీవెంకటేశ్వరస్వామివారి గుడిమంట యంశమున నవతరించిరని ప్రఖ్యాతి. మనయన్నమాచార్యులు స్వామి నందకము (ఖడ్గము) నంశమున నవతరించిరని ప్రఖ్యాతి. (చూ. 10 పుట.)

బాల్యము

అన్నమాచార్యునకు బాల్యమునఁ దల్లిదండ్రులు వదినెయన్నలు పనులు చెప్పుటయు, భగవద్భక్తిపరాయణుఁడైన యాతఁడు వానినిఁ జేయఁజాలక చీకాకుపడుటయు జరిగెను. (చూ. 11, 12 పుటలు.) కుటుంబమువారివలనఁ దాను జీకాకు పొందుటను సూచించు సంకీర్తనములు కొన్ని యన్నమాచార్య సంకీర్తనములలోఁ గలవు. అందొకటి :—

సామంతం

అయ్యో పోయం బ్రొద్దాయముఁ గాలము ।
మయ్యంచుమనసున నే మోహమతి నైతి ॥ పల్లవి ॥

చుట్టంబులా తనకు సుతులుఁ గాంతలుఁ జెలులు ।
వట్టియాసలఁ బెట్టువారే కాక ।
నెట్టుకొని వీరు గడు నిజ మనుచు హరి నాత్మఁ ।
బెట్టనేరక వృథా పిరివీఁత నైతి ॥ అయ్యో ॥ 1

తరుబంధులా తనకుఁ దల్లులునుఁ దండ్రులును ।
వగలఁ బెట్టుచుఁ దిరుగువారే కాక ।
మిగుల వీరలపొందు మే లనుచు హరి నాత్మఁ ।
దగిలించలేక చింతాకరుఁడ నైతి ॥ అయ్యో ॥ 2

ములఁబట్టి, అన్నమాచార్యుల పుత్రపౌత్రాదులు రచించిన సంకీర్తన కావ్యాదులనుబట్టి, కూడఁ దచ్చరిత్రము కొంత గుర్తింపనగును. నలు దెఱఁగుల సాధనములను గ్రుచ్చి యెత్తి హృద్యమయిన తచ్చరిత్రము నుద్ధరింప యత్నింతును.

అన్నమయ వంశము

అన్నమాచార్యుఁడు నందవరీక వైదిక బ్రాహ్మణవంశమున జన్మించినాఁడు. ఈవంశమువారు ఋగ్వేదులు. ఆశ్వలాయనసూత్రులు. భరద్వాజగోత్రులు. పొత్తపినాఁటిలోని తాళ్లపాకగ్రామమున[1] నుండినవారు.

లభించిన తాళ్లపాకవారి యితరగ్రంథములలో నెనుఁగాని యన్నమయ పితృపితామహాదులప్రశంస లేదు. ఇందే అది కలదు. (చూ. 4 నుండి 8 పుటలు.) అన్నమాచార్యునితాత విద్యాభ్యాసము నకు ఊటుకూరను బంధుగ్రామమున కరిగినట్లున్నది.[2]

అవతారము

అన్నమాచార్యునితల్లి లక్కమాంబ మాడుపూరి మధవస్వామి భక్తురాలట. అది యామె పుట్టినింటివారి యూరు గాఁబోలును. అన్నమయ శక. 1347 క్రీ. 1424 క్రోధి వైశాఖమాసమున విశాఖా నక్షత్రమున జన్మించినాఁడు. పద్మిన్యాదిరాశ్యాఖ్యలలో ముఖ్యులగు నమ్మా శ్యాఖ్యలు (శతకోపయతి) కూడ వైశాఖవిశాఖనే జన్మించిరి. జన్మోత్పత్తి వము పుట్టిన నక్షత్రమును బట్టియును, నిర్యాణోత్పవము చనిపోయిన తిథిని బట్టియును జరపుట సంప్రదాయము. వైశాఖమాసమున విశాఖా నక్షత్రము స్థాయికముగా పూర్ణిమాతిథికి వచ్చును. కనుక వైశాఖ

---

(1) తాళ్లపాక నేఁటికడపజిల్లా రాజంపేట తాలూకాలోనిది.

(2) చినతిరుమలయ్య ఊటుకూరి చెన్నరాయనివిూఁద సంకీర్తనములు రచించెను. ఊటుకూరు తాళ్లపాకదగ్గఱనే రాజంపేట తాలూకాలోనే నేఁడున్నది.

(3) మాడుపూరు, కడపజిల్లా సిద్ధవటముతాలూకాలో నున్నది.

పూర్ణిమ జన్మతిథిగాఁ గూడ నిర్ణయింపవచ్చును. శక. 1424. క్రీ శ. 1503 దుందుభి ఫాల్గుణ బహుళ ద్వాదశినాఁ డాతఁడు దివ్యధామమందినాఁడు. ఆతని జీవితపరిమాణము 79 ఏండ్లు. ఇటుచూడఁగా నేఁటికాతఁడు జన్మించి 524 ఏండ్లయినది. దివ్యత్వమంది 445 ఏండ్లయినది.

వేదాంతదేశికులు శ్రీవెంకటేశ్వరస్వామివారి గుడిఘంట యంశమున నవతరించిరని ప్రఖ్యాతి. మనయన్నమాచార్యులు స్వామి నందకము (ఖడ్గము) నంశమున నవతరించిరని ప్రఖ్యాతి. (చూ. 10 పుట.)

బాల్యము

అన్నమాచార్యునకు బాల్యమునఁ దల్లిదండ్రులు వదినెయన్నలు పనులు చెప్పుటయు, భగవద్భక్తిపరాయణుఁడై యాతఁడు వానినిఁ జేయఁజాలక చీకాకుపడుటయు జరిగెను. (చూ. 11, 12 పుటలు.) కుటుంబమువారివలనఁ దాను జీకాకు పొందుటను సూచించు సంకీర్తనములు కొన్ని యన్నమాచార్య సంకీర్తనములలోఁ గలవు. అందొకటి :—

సామంతం

అయ్యో హోయం బ్రొయ్యముఁ గాలము ।
ముయ్యంచుమనసున నే మోహమతి నైతి ॥ పల్లవి ॥

చుట్టంబులా తనకు సుతులుఁ గాంతలుఁ జెలులు ।
వట్టియాసలఁ బెట్టువారే కాక ।
నెట్టుకొని వీరు గడు నిజ మనుచు హరి నాత్మఁ ।
బెట్టనేరక వృథా పిరివీఁతి నైతి ॥ అయ్యో ॥ 1

తగుబంధులా తనకుఁ దల్లులునుఁ దండ్రులును ।
వగలఁ బెట్టుచుఁ దిరుగువారే కాక ।
మిగుల వీరలపొందు మే లనుచు హరి నాత్మఁ ।
దగిలించలేక చింతాకురుఁడ నైతి ॥ అయ్యో ॥ 2

అంతహితులా తనకు నన్నలునుఁ దమ్ములును ।
వంతువాసికిఁ బెనఁగువారే కాక ।
అంతరాత్ముఁడు వెంకటాద్రీశుఁ గొలువ కీటు ।
సంతకూటములయలజడికి లోనైతి ॥ అయ్యో ॥ 8

అన్న. అధ్యా. 29, శ్లోకు.

స్వామి సాక్షాత్కారము

అన్నమయకుఁ బదునాఱవయేఁట స్వామి ప్రత్యక్షమయినట్లాయన సంకీర్తనముల తొలిరాగితేకునిమీఁదఁ జెక్కఁబడియున్నది. నాఁటనుండియే స్వామియూహతిచొప్పున నాతఁడు సంకీర్తనములు రచింప నారంభించెను. నమ్మాళ్వార్లు (శఠకోపయతి) కూడఁ బదునాఱవయేఁటనే ప్రజ్ఞాపూర్ణులై దివ్యప్రబంధరచన సాగించిరి. అన్నమయ తనకు స్వామి బాల్యమున దర్శనమిచ్చుట నిట్లు సంకీర్తనములఁ జెప్పుకొన్నాఁడు.

భూపాలం.

ఇప్పు డిటు కలగంటి నిల్ల లోకములకు ।
నప్పుడగు తిరువెంకటాద్రీశుఁ గంటి ॥ పల్లవి ॥
అతిశయంబైన శేషాద్రిశిఖరము గంటి ।
ప్రతిలేనిగోపురప్రభలు గంటి ।
శతకోటిసూర్యతేజములు వెలుఁగఁగఁ గంటి ।
చతురాస్యుఁ బొడగంటిఁ జయ్యన మేలుకంటి ॥ ఇప్పు ॥ 1
కనకరత్నకవాటకాంతు లిరుగడఁగంటి ।
ఘనమైనదీపసంఘములు గంటి ।
అనుపమమణీమయ మగుకిరీటము గంటి ।
కనకాంబరము గంటిఁ గ్రక్కున మేలుకంటి ॥ ఇప్పు ॥ 2



ఆనందనిలయము.



తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారు

అరుదై నశేంఖచక్రాదు లిరుగడఁ గంటి ।
సరిలేనియభయహస్తము గంటిని ।
తిరువెంకటాచలాధిపునిఁ జూడఁగఁ గంటి ।
హరిఁ గంటి గురుఁ గంటి నంతట మేలుకంటి ॥ ఇప్పు ॥ 3

అన్న. అధ్యా. 6 తేకు.

పాడి.

సందేహ మెక్కడా లేదు సంతోషించుకొంటి నేను ।
కందువ బ్రహ్మానందము గైకొంటి నేను ॥ పల్లవి ॥

నున్నఁగా సంకీర్తన నానోరి కిచ్చితి గనుక ।
నన్నురఁతింతువే యనుచు నమ్మితి నేను ।
పిన్ననాఁడే నీవు నన్నుం బేరుకొంటివి గనుక ।
యెన్నంగ నీడేర్తు వని యియ్యకొంటి నేను ॥ సందే ॥ 1

శ్రీకాంతుఁడ నీమూర్తి నాచిత్తములో నిల్పఁగాను ।
నాకు నీవు గల వని నమ్మితి నేను ।
దక్కొని లోకములో నీదాసుం డనిపించఁగా ।
ఈడక నేలితి వని యెఱిఁగితినేను ॥ సందే ॥ 2

కైవనమై నీవు నాకుఁ గలలో నానతియ్యఁగా ।
నావద్ద నున్నాఁడవని నమ్మితినేను ।
ఏవేళా శ్రీవేంకటేశ యెదుటనే వుండఁగాను ।
పావనమై యిన్నిటాను బ్రబలితి నేను ॥ సందే ॥ 3

అన్న. అధ్యా. II వాల్యూం 244 పేజి.

తిరుపతికిఁ బయనము

అన్నమయ్య కాడినమాఁ టెల్ల నమృతకావ్యముగాను పాడినపా

చెల్లఁ బరమగాళ్ళకుఁగాను గాఁజొచ్చినని. తిరుపతి యాత్రకుఁ బయన మయ్యెను. పరుసగుంపుపారిల్లు పాడఁజొచ్చిరి. (చూ 13 పుట.)

వేడుకొందామా వెంకటగిరి వెంకటేశ్వరుని ॥ పల్లవి ॥

ఆమటిమొక్కులవాఁడే ఆదిదేవుఁడే వాఁడు
తోమని పళ్ళాలవాఁడే దురితదూరుఁడే ॥ వేడు ॥ 1


వడ్డికాసులవాఁడే వనజనాభుఁడే పుట్టు
గొడ్డురాండ్రకు బిడ్డలనిచ్చే గోవిందుఁడే ॥ వేడు ॥ 2

ఎలమిఁగోరినవరా లిచ్చేదేవుఁడే వాఁడు
అలమేల్మంగా శ్రీవెంకటాద్రినాథుఁడే ॥ వేడు ॥ 3

తాళ్ళపాక శేషాచార్యులుగారి వ్రాతప్రతి.

దిగువతిరుపతి క్షేత్రము పొలిమేరలో తాళ్ళపాకగంగమ్మ యను గ్రామదేవత గలదు. తాతాయగుంట గంగమ్మ[1] అంకాళమ్మ ఇత్యాది నామముల గ్రామసీమాదేవత లింకను గలరు. అందరికంటెఁ దాళ్ళపాక

(1) తాతాయగుంటగంగమ్మను గూర్చి యీకథ గలదు:— ఎప్పుడో తిరుపతి నుండి తిరుమలతాతాచార్యులవారు శిష్యరంచాగము చేయుచు కడపప్రాంతముల నొక యూరి కరుగఁగా జరిగినది:— ఆయూరి వెన్నెడో వెలసియున్న గంగానమ్మ భయం కర వ్యాధులచే ప్రభవత్సరము నసంఖ్యాకజనమును నాహుతి కొనుచుండుటయు నొక ప్పుడు జాతి జరుగుచుండఁగా నామె జాలి దలఁచి యేఁడాది కొకనరబ లిచ్చుచో నీమార్గణ మాపివేయుఁడు ననుటయు గ్రామమున లదుల కంగీకరిందుటయు జరిగెను. ఏఁటేట జాతరనాళ్లలో బాటసారిగా వచ్చిన పరాయియూరివాని నొకని బలిపెట్టుట జరుగుచుండెను. ఒకయేఁట తాతాచార్యులుగారు చిక్కిరి. గురువుగారిని గోల్పో వుటాయని యూరివారు తటపటాయింపసాగిరి. ఎట్లో తెలిసి ఆచార్యులవారు భీముని వలె బలి యగుదుమని వెఱపు మాన్పిరి. బలి గావలసినవాఁడు జాతరచోట అష్టాక్షరి నారాయణకవచాదుల ననుసంధించుచు శిష్యులకుఁ బేయు శంఖచక్రముద్రాంకితముల తీరున వీపున కణకణ సిమ్ము గాల్పించి శంఖచక్రముద్రల వెల్లడిగ వాల్చి యుంచిరి.



తాళ్లపాక గంగమ్మగుడి



తాళ్లపాక గంగమ్మ

గంగమ్మ ప్రాచీనదేవతయట. ఇప్పటికి నాదేని తిరుపతి పాలిమేరలోనే కలదు. పూర్వము తిరుపతియాత్రకు వచ్చు యాత్రికు లాక్షేత్రదేవత నర్చించి క్షేత్రప్రవేశము చేయుచుండెడివారట. అన్నమయ్య యాదేవతకుగ్రమ్ముకు చెల్లించెను. (చూ. 14 పుట.) తొలుత నాదేవతను తాళ్లపాక యన్నమయ్య యర్చించుటచేతనేమో యామెకు తాళ్లపాక గంగమ్మ యని పేరయ్యెను. తిరుపతిలో నేటేటి జరుగు గంగమ్మ జాతర యీగంగానమ్మలకై యేర్పడినదే.

అన్నమయ్య యంతటఁ దిగువతిరుపతికి విచ్చేసి యిట్లు సంకీర్తనము చేసెను.

చులహరి.

అదె చూడు తిరువెంకటాద్రి నాలుగుయుగము ।
లందువెలుఁగొంది ప్రభమించుఁగాను ॥ పల్లవి ॥

తగనూటయిరవై యెనిమిది తిరుపతులం గల
స్థానికులును చక్రవర్తి పీఠకములును ।


జాత్రలో నమ్మవారి పూనకముతో నొకబత్తుడు బలిబలి యనుమ వారిమీఁదికి దూఁకెను. ఆచార్యులవారు పట్టుకార్లతో శంఖచక్రముద్రల నాపూనకమువాని రెండు భుజములమీఁద గట్టిగా నంటించఁ బోయిరి. శివశక్తి పాటిపోఁజూచి వెనుదిరిగెనుగాని మంత్రప్రభావముచే నడుగు సాగక నిలిచిపోయెను. ముద్ర వీవుమీఁదఁ బడెను. తాతాచార్యులుగారిముద్ర భుజముపప్పినా వీవుతప్పదన్న సామెత తదాదిగా వెలసెను. గంగానమ్మ యా యాచార్యులవారి కాళ్లపై వాలి శరణాగతురా లయ్యెను. ఆమెకు శిష్యురా లనుగ్రహించి యాచార్యులవారు తిరుపతికిఁ దోడ్తెచ్చి యీవారివెలుపల నెలకొల్పిరి. నాఁటితోనాగ్రామపువారి కామెపలని పీడ తొలఁగెను. నాఁటినుండి తిరుపతిలో తాతాచార్యులవారియనుమతి నామె కేఁటేఁట జంతుబలులతోను మద్యపుఁజూఅలతోను నిన్నటిదాఁక జాతర సాగినది. మహోత్సవయనుగ్రమున నేఁడామె శుద్ధ సాత్త్వికురాలై మద్యపుఁజూఅను జంతుబలిని విడనాడినది.

అగణితంబైన దేశాంత్రులమఠంబులును
నధికమై చెలు వొందఁగాను ।
మిగుల నున్నతములగు మేడలును మాడుగులు
మితిలేనిదివ్యతపసు లున్న గృహములును ।
వొగినొరగుఁ బెరుమాళ్లవునికిపట్టయి వెలయు
దిగువ తిరుపతి గడవఁగాను ॥ అదె ॥ 1

పొదలి యరయోజనము పొడవుననుఁబొలుపొంది
పదినొండుయోజనంబుల పరపుననుఁ బరగి ।
చెదర కేవంకఁ జూచినమహాభూజములు
సింహశార్దూలములును ।
కదిసి సురవరులు కిన్నరులు కింపురుషులును
గరుడగంధర్వ యక్షులును విద్యాధరులు ।
విదితమై విహరించు విశ్రాంతదేశముల
వేడుకలు దై వాఱఁగాను ॥ అదె ॥ 2

ఎక్కువల కెక్కువై యెసగి వెలసిన పెద్ద
యెక్కు డతిశయముగా నెక్కు నంతటిమీఁద ।
అక్కజంబైన పల్లవరాయనిమఠము
అలయేట్లపేడగడవ ।
చక్కనేఁగుచు నవ్వచటే గడచి వారిఁదలఁచి
మ్రొక్కుచును మోఁకాళ్లముడుగు గడచినమీఁద ।
నక్కడక్కడ వెంకటాద్రీశుసంపదలు
అంతంతఁ గాన రాఁగాను ॥ అదె ॥ 3

బుగ్గలుకొను పరిమళంబుల పూవుదోఁటలును
పొందైన నానావిధంబుల వనంబులును ।



లక్ష్మీనారాయణస్వామి



గోవిందరాజస్వామి

నిగిడి క్రిక్కిఱిసి పండినమహావృక్షముల
నీడలను నిలిచి నిలిచి ।
గగనంబు దాఁకి శృంగారరసభరితమై
కనకమయమైన గోపురములనుఁ జెలువొంది ।
జగతీధరునిదివ్యసంపదలుగల నగరు
సరగుననుఁ గానరాఁగాను ॥ అదె ॥ 4

ప్రాకటంబైన పాపవినాశనములోన
భరితమగు దురితములు పగిలిపాఱుచునుండ ।
ఆకాశగంగతోయములు సోఁకిన భవము
లంతెంత వీడిపాఱఁగను ।
ఈకడనుఁ గోనేట యతులు బాశుపతుల్ మును
లెన్న నగ్గలమై వున్న వైష్ణవులలో ।
నేకమై తిరువెంకటాద్రీశుఁ డాదరిని
యేప్రొద్దు విహరించఁగాను ॥ అదె ॥ 5

అన్న. అధ్యా. 37 చేకు.

శేషాద్రి దర్శనము.

శ్రీరాగం.

అదివో అల్లదివో హరివాసము ।
పదివేల శేషుల పడగలమయము ॥ పల్లవి ॥
అదె వేంకటాచల మఖిలోన్నతము ।
అదివో బ్రహ్మాదుల కపురూపము ।
అదివో నిత్యనివాస మఖిలమునులకు ।
నదె చూడుఁ డదె మ్రొక్కుఁ డానందమయము ॥ అది ॥ 1

చెంగట నల్లదివో శేషాచలము ।
నింగి నున్న దేవతల నిజవాసము ।
ముంగిట నల్లదివో మూలనున్న ధనము ।
బంగారుశిఖరాల బహుబ్రహ్మమయము ॥ అది 2

కైవల్యపదము వేంకటనగ మదివో ।
శ్రీవెంకటపతికి సిరు లయినది ।
భావింప సకలసంపదలరూప మదివో
పావనముల కెల్ల పావనమయము ॥ అది ॥ 3

అన్న. అధ్యా. 4 తేకు.

రామక్రియ.

కట్టెదుర వైకుంఠము కాణా చయనకొండ ।
తెట్టె లాయ మహిమలే తిరుమలకొండ ॥ పల్లవి ॥
వేదములే శిలలై వెలసినది కొండ ।
యేదెసఁ బుణ్యరాసులే యేఱులై నది కొండ ।
గాదిలి బ్రహ్మాదిలోకముల కొనలకొండ ।
శ్రీదేవుఁ డుండేటి శేషాద్రి యీకొండ॥ కట్టె ॥ 1

సర్వదేవతలు మృగజాతులై చరించేకొండ ।
నిర్వహించి జలధులే నిట్టచఱులై న కొండ ।
పుర్వీఁ దపసులే తరువులై నిలిచిన కొండ ।
పూర్వపు టంజనాద్రి యీపొడవాటికొండ ॥ కట్టె ॥ 2

వరములు కొటారుగా వక్కణించిపెంచేకొండ ।
పరగులక్ష్మీకాంతు సోబనపుఁ గొండ ।
కురిసి సంపద లెల్ల గుహాలనిండినకొండ ।
విరివైన దిదివో శ్రీవేంకటపుఁ గొండ ॥ కట్టె ॥ 3

అన్న. అధ్యా. 283 తేకు.

ఆహిరి.

తోరణములే త్రో వెల్లా ।
మూరట బారట ముంచినలతల ॥ పల్లవి ॥

కూరిమి మటములు గోపురంబులును ।
తేరుపడగలే తెరు వెల్లా ।
కోరినపండ్లు గురిసేటి తరువులు ।
తోరములైన వెదురుజొంపములు ॥ తోర ॥ 1

ఆటలుఁ దిరుపులు నందవు టురుపులు ।
పాటలు వనవై భవ మెల్లా ।
కూటువనెమిళ్ల కోవిలగుంపులు ।
పేటలఁ దేటల పెనుఁగూటములును ॥ తోర ॥ 2

వింజామరలును వినకట్టలును ।
గొంజెగొడుగులే కొండెల్లా ।
అంజనగిరిరాయఁడు వెంకటపతి ।
సంజీవని పరుషల కొదవఁగను ॥ తోర ॥ 3

అన్న అధ్యా. 20 తేకు.

అన్నమయ దిగువతిరుపతినుండి వేకువజామున బయలుదేరి అడిపడి నరసింహుని, తలయేరుగుండును, పెద్దయెక్కుడును, కపురపుఁగాలువను, దర్శించుచు జామెక్కునరికి మోఁకాళ్లముదుపుకడ కేఁగెను.

తలయేరుగుండు.


అడిపడిదగ్గఱనే గొప్పచింతచెట్టు నేడును గలదు. శ్రీవేంకటేశసేవాక్రతువున నది ప్రస్తుతిగన్నది. అన్నమాచార్యుఁడు దీనిఁబేర్కొన్నట్టు లేదు.

చించా మున్నిద్రసుభగాం దివ్యాం తన్మూలత ర్ముభే ।
శ్రీనివాసపదాంభోజే స్వసంకల్పాత్ సముత్థితే
తన్మూలతస్స్వయంవ్యక్తా సరోయోగిముఖానపి ।
లక్ష్మీనృసింహాం శేషాద్రిం ప్రణిపత్య కృతాంజలిః ॥ సేవాక్రమః.


చింతచెట్టు దాటినతర్వాత నరసింహస్వామి, తలయేరుగుండు, అక్కడనే శ్రీపాదములు, నున్నవి. కొండమీఁది కెక్కువారును దిగువారును తలనొప్పి కాలునొప్పి కలుగకుండుటకై యాగుండును దలతో మోఁకాళ్లతోఁ దాఁకుదురు. కనుకనే దానికిఁ దలయేరుగుండన్న పేరయ్యెను. (చూ 14 పుట.)

శ్రీపాదములు.


శ్రీరామానుజాచార్యులవారు తిరుపతికి విచ్చేసి కొండపై స్వామి సన్నిధిని మూన్నాళ్లు వసించి యటుపై దిగున తిరుపతిలో నొకవత్సరము నెలకొని తిరుమలనంబిగారికడ రామాయణరహస్యార్థములఁ దెలిసికొనిరట! తిరుమలనంబి ప్రొద్దుట స్వామిని సేవించి కొండదిగి యడిపడికడ దలయేరుగుండు దగ్గఱిమండపమునకు రాఁగా రామానుజాచార్యులవారు గోవిందరాజ సన్నిధినుండి యక్కడికరిగి రహస్యార్థములఁ దెలిసికొనుచుండెడివారట. తిరుమలనంబి యొకనాఁడు స్వామి సన్నిధి మధ్యాహ్నపూజ సాగదయ్యెఁగదా యని ఖిన్నుఁడు కాఁగా స్వామి నీకాకొఱత తొలగిపోఁగలదు దుఃఖింపకుమని స్వప్నోద్బోధము కావించిరట. మఱునాఁడు ప్రాతఃకాల పూజచేసి వచ్చి రామానుజులకుపదేశము చేయుచుండఁగా మధ్యాహ్నపూజా సమయమునకు దివ్యకుసుమ తులసీ మృగమదకర్పూర సుగంధముతో స్వామిపాదములు ప్రత్యక్షమయ్యెనట. తదాది శ్రీపాదములకక్కడ ప్రతిష్ఠకలిగెను. ఇతిహాసకూలలోనే ఈకథ.



శ్రీపాదములు



తలఱేరుగుండు



కురువనంబి



కురువనెంబ

ముఖారి.

బ్రహ్మ గడిగిన పాదము
బ్రహ్మము దా నీపాదము ॥ పల్లవి ॥
చెలఁగి వసుధ గొలిచిన నీపాదము ।
బలి తలమోపిన పాదము ।
తలఁకక గగనము దన్నినపాదము ।
బలరిపు గాచిన పాదము ॥ బ్రహ్మ ॥ 1
కామిని పాపము గడిగిన పాదము ।
పాము తల నిడిన పాదము ।
ప్రేమపు శ్రీసతి పిసికేటిపాదము ।
పామిడి తురగపు బొదము ॥ బ్రహ్మ ॥ 2
పరమ యోగులకుఁ బరిపరి విధముల ।
పరమొసఁగెడి నీపాదము ।
తిరువేంకటగిరి తిరమనిచూపిన ।
పరమపదము నీపాదము ॥ బ్రహ్మ ॥ 3

అన్న. అధ్యా. 31 తేకు.

కురువనంబి.

తలయేరుగుండు దాటిన తర్వాత కుమ్మరమండపమని యొక స్థలము గలదు. అదినేఁడు చెడినది. అక్కడిఱాళ్లు మెట్లకుఁ బ్రక్కగోడ ఱాళ్లుగా మాఱినవి. ఆఱాళ్లమీఁదఁ గురువనంబి కథాశిల్పము లున్నవి.

ఒక కుమ్మరి స్వామికిఁ బ్రతిదినమూ వంటకుండలుచేసి యర్పించుచు దానియాయతిచే జీవించుచుండెను. అనుదినము నెడతెగక యాపని యుండుటచే నాతనికి స్వామిదర్శనము తఱుచుగా లభింపదయ్యెను. కొయ్యతో శ్రీనివాసమూర్తిని గల్పించుకొని యాతఁడు కుండలు

చేయఁగా మిగిలిన మట్టితోఁ బుష్పములు గావించి యామూర్తి నర్చించుచుండెను. తొండమానుఁడనురాజు ప్రతిదినము స్వామికి బంగారుపూలతో దొలిపూజ జరుపుచుండెను. ఒకనాఁడు రాజు స్వామిపాదములపై నర్పించిన బంగరుపూ లొకప్రక్కకు జాఱియుండుటయు మట్టిపూవులు శ్రీపాదములపై నుండుటయుఁ గానవచ్చెను. రాజుచూచి విచారింపఁగా కుమ్మరి తనయున్నచోట నర్పించుచుండినపూవు లవి యగుట తెలియవచ్చెను. రాజు కుమ్మరిని దర్శించి, తన భక్తియోగ్యత నర్థించెను. స్వామి కుమ్మరికిని అహంకృతి తొలఁగించుకొనిన రాజునకును సాన్నిధ్యమొసఁగెను. ఈకథ వెంకటాచలమాహాత్మ్యమునను గలదు.

కురువనంబి.

కాంబోది.


కురువనంబి తిరుమల కురువనంబి నీ
చరణములే కొలిచి బ్రతికె కిరీటము గలరాజు ॥ పల్లవి ॥

దవ్వులామటనుండి నీవు పువ్వులఁ బూజించితే అవి।
చివ్వున అప్పనియడుగుఁదామెరలపై చెలఁగియప్పుడే నిలిచె।
పువ్వులకు తెక్కలున్నవో లేక పుండరీకాక్షుని మహిమో।
నివ్వటిల్లు నీభక్తియోకాని నేఁడు నాతోఁ జెప్పవే ॥ కురు ॥


పొంకపుదోసిటి యడుసున లెన్న పొరలిన గన్నేరుఁ బువ్వులు।
కుంకుమగంధ మాకల్పములపై కోరివేడి నిలిచె।
బంకమ న్నది యెంతవాసనో లేక పారిజాతములకెక్కుడో।
వెంకటపతికెంత వేడుకో నాకు వివరింపవె అప్పయ్య ॥ కురు ॥ 2

దోసిటిలోపలఁ బెట్టిన శ్రీతులసి సేవంతిపువ్వులు।
వాసిగ జగమెల్ల కుక్షిలో నిడుకొన్న వాని మేనెల్లనిండె।
వేసదారి యలమేలుమంగ శ్రీవేంకటేశ్వరుని మహిమో నీ।
దాసరితనము బలమో కాని తలఁపునాతోఁ జెప్పవే ॥ కురు ॥

శేషాచార్యులుగారి వ్రాతప్రతి.



పారువేట మండపము



పెద్దయెక్కుడు

పెద్దయెక్కుడు.

ఇక్కడ మెట్లు నిట్టనిల్వునను చాలాయెత్తుగాను నుండును. తిరుమల యెక్కుటలో నెక్కువశ్రమకర మయినయెక్కుడి ది.

కర్పూరపుగాలువ.

"కపురంపుదావులు గడు నూలు కొలుపు కపురంపుగాలువ" యట. పెద్దయెక్కుడు దాటినతర్వాత మోకాళ్ల ముడుపునకుఁ బూర్వ మీకాలువ గలదట. అక్కడ నాసెలయేటిజాలునీళ్ళు సుగంధము గలిగి యుండునట. సేవాక్రమమున నిల్లున్నది. "తతఃకర్పూరసురభి తీర్థం కర్పూరనిర్ఝరమ్"

మోకాళ్ల ముడుపు.

సాలగ్రామమయ మైనది గనుక నిఁకమీఁదఁ బర్వతము పాదములతోఁ గాక మోకాళ్లతో నడచుట జరిగెడిదట. కాన మోకాళ్ల ముడు పనిపే రయ్యె నందురు. ఒక్కొక్కమెట్లు మోకాలి యెత్తుగలిగి మోకాళ్లు ముడుచుకొనుచు నెక్కవలెను. గనుక నాపేరయ్యెననియు నందురు.

"అలమేలుమంగకు నాశుమార్గమున
సలలితంబుగ నొక్కశతకంబు సెప్పె"

తెలియక చెప్పుఁగాళ్లతోఁ గొండ నెక్కుచు బడలి మోకాళ్ల ముడుపుదగ్గఱ నన్నమయ నెదురుపొదరింద నొకబండపై మైమఱచి నిద్రించుచుండఁగా నలమేలుమంగాంబ దర్శనమిచ్చి యూఱడించి, చెప్పులు విడిచి కొండ నెక్కుమని తెలిపి దివ్యప్రసాదము ప్రసాదించి యాకలిదీర్చి యరుగుట, మెలకువగొని కళవళముంది యాతఁడది నిజమో

కాదేమో యనినంశయించి, కడకు నమ్మి యాశుకవితగా నమ్మవారి మీఁద శతకముచెప్పుట జరిగినది.

చ॥ అరసెలు నూనెబూరియలు నోఁగులుఁ జక్కెరమండెగిల్ వడల్
బురుఁగులు పాలమండెఁగ లప్రూపము లయ్యలమేలుమంగ నీ
కరుదుగ విందువెల్లఁ బరమాన్నశతంబుల నూపకోట్లతో
నిరతవినిర్మలాన్నముల నేతులసోనల వేంకటేశ్వరా !

ఉ॥ చొచ్చితిఁ దల్లి నీమఱుఁగు సొంపుగ నీకరుణాకటాక్ష మె
ట్లిచ్చెదో నాకు నేఁడు పరమేశ్వరి యోయలమేలుమంగ నీ
మచ్చిక నంమ నీతెరుణిమ్నను నే నినుఁ గంటి నీకు నా
బచ్చెనమాల లేమిటికి ప్రాతివి చూడఁగ వేంకటేశ్వరా !

ఉ॥ యోగ్యత లేని కష్టుఁడ నయోగ్యుఁడ నన్నిటఁ జూడ నగ్గని
ర్భాగ్యుఁడ నీకృపామతికిఁ బ్రాప్తుఁడ నోయలమేలుమంగ నా
భాగ్యము నీకృపాగరిమఁ బ్రాపము కావు మటంచు సారె నీ
భాగ్యవతీశిరోమణిని బ్రస్తుతిచేసెద వేంకటేశ్వరా !

ఉ॥ అమ్మకుఁ దాళ్లపాకకునుఁ డన్నఁడు పద్యశతంబు సెప్పఁగా
కొమ్మసి వాక్ప్రసూనములఁ గూరిమితోఁ నలమేలుమంగకుఁ
నెమ్మది నీవు చేకొని యనేకయుగంబులు బ్రహ్మకల్పముల్
నమ్మద మంది వర్ధిలుము జవ్వనిలీలల వేంకటేశ్వరా ! *


'వేంకటేశ్వరా' యని పద్యాంతసంబోధన మున్నను నిందుఁ బ్రతిపద్యమును నలమేలుమంగాంబికా ప్రస్తుతిపరమే. కడపద్యములో కవికూడ- అమ్మకు అలమేల్మంగకు పద్యశతము చెప్పితిననెను- కనుక నిదియలమేల్మంగాంబికాస్తుతి శతకమేయనఁదగినది.

---

* దీనిని వావిళ్ల వారు ప్రకటించిరి



శ్రీపద్మావతి అమ్మవారు



పెద్దగోపురము. (శ్రీవారి పడికావలిగోపురము.)

అన్నమాచార్యచరిత్రలో నన్నమయ కొండ నెక్కినాఁటి కని మిదేండ్లవాఁడనియున్నది గాని, దాని నుపనయనముచే ద్విజత్వము వచ్చిన దాదిగా నని యన్వయించుకొని యెనిమిదేండ్లవాఁడని, మాతృగర్భమున నుండి పుట్టినదాది పదునాఱేండ్లవాఁడనిసరిచూచుకోవలెను. కొండనెక్కినాఁటి కాతఁడు సంకీర్తనకర్త. పదునాఱవయేఁట స్వామిప్రత్యక్షమై సంకీర్తన రచనానుగ్రహము చేసినాఁడని రాగిజెకుమీఁదనున్నది.

త్రోవభాష్యకారులు.

చేశాళం.

గతులన్ని ఖిలమైన కలియుగ మందును।
గతి యీతఁడే చూపె ఘనగురుడై వము ॥ పల్లవి ॥

ఈతనికరుణనేకా యిల వైష్ణవులమెతి।
మీతనివల్లనే కంటి మీతిరుమణి।
యీతఁడే కా వుపదేశ మిచ్చె సప్తాక్షరమంత్ర।
మీతఁడే రామానుజులు ఇహపరుడై వము ॥ గతు ॥ 1

వెలయించె నీతండెకా వేదపురహస్యములు।
చలిమి నీతండె చూపె శరణాగతి।
నిలిపినాఁ డీతండెకా నిజముద్రాధారణము।
మలసి రామానుజులే మాటలాడే డై వము ॥ గతు ॥ 2

నియమము లీతండెకా నిలిపెఁ బ్రపన్నులకు।
దయతో మోక్షము చూపెఁ దగ నీతండె।
నయమై శ్రీవేంకటేశునగ మెక్కి వాకిటను।
దయఁ జూచీ మమ్ము నిట్టి తల్లిదండ్రి డై వము ॥ గతు ॥ 3

అన్నమయ కొండ నెక్కి స్వామిపుష్కరిణిని దర్శించి తొలుత నందు స్నానముచేసినాఁడు. అప్పుడు పుష్కరిణి నిట్లు ధ్యానించినాఁడు. (18 పుట చూ.)

స్వామి పుష్కరిణి.

గుండక్రియ.

దేవుని కిదే వునికి నీవెప్పుల కోనేరమ్మ ।
వేవేలు మొక్కులు లోకసావని నీ కమ్మా ॥ పల్లవి ॥

ధర్మార్థకామమోక్షతతులు నీసోబనాలు ।
అర్మిలి నాలుగువేదా లదే నీదరులు ।
నిర్మలపు నీజలము నిండు నప్పసాగరాలు ।
కూర్మము నీలోఁతువో కోనేరమ్మా ॥ దేవు ॥ 1

తగిన గంగాదితీర్థములు నీకడళ్ళు ।
జగతి దేవతలు నీజలజంతులు ।
గగనపుఁ బుణ్యలోకాలు నీదరిమేడలు ।
మొగి నీ చుట్టుమాఁకులు మును లోయమ్మా ॥ దేవు ॥ 2


వైకుంఠనగరమువాకిలే నీ యాకారము ।
చేకొను పుణ్యము లే నీజీవభావము ।
యేకడను శ్రీనెంకటేశుండె నీవునికి ।
దీకొని నీ తీర్థ మాడితిమి కావవమ్మా ॥ దేవు ॥ 3

అన్న. అధ్యా. 185 శ్లోకు.


పెద్దగోపురమును నీడతిరుగనిచింతచెట్టును[1] గరుడగంభమును

---


1 ఈచింతచెట్టు శేషాంశమట. సేవాక్రమమునను వేంకటాచలమాహాత్మ్యమునను పరమయోగికిలాసమునను నీచింతచెట్టుస్తుతికలదు. ఈచెట్టు నేఁడులేదు కాని సేవాక్రమమున పర్యంతాదిరోహణోపక్రమమునఁగూడ నొకచింతచెట్టుఁగట్టు వర్ణనమున్నది. ఆ చింతచెట్టునేఁడును గలదు.




సారె పెట్టెలు




స్వామిపుష్కరిణి.




గరుడగంభము.



కల్యాణమండపము.



బంగారువాకిలి.



సంపంగిప్రదక్షిణము

చంపకప్రదక్షిణమును దివ్యప్రసాదము లొసఁగుప్రదేశమును అక్కడిప్రసాదములను నడగోపురమును శ్రీనివాసుని భాష్యకారులను నరసింహుని జనార్దనుని అలమేలుమంగను యాగశాలను ఆనందనిలయమును కళ్యాణమంటపమును బంగారుగరుడుని శేషుని పునుఁగుచట్టలనుకాచి తైలమువడియఁగార్చుప్రదేశమును స్వామిని స్తుతించుచిలుకలపంజరములను శ్రీభండారమును బంగారుగాదెలను బంగారువాకిటిని దర్శించి స్తుతించి లోనికి స్వామిని సేవింప నరిగెను. ఈసందర్భములలోఁబెక్కింటికి సంకీర్తనములున్నవి.

దేవాలయప్రవేశము.

పాడి.

సేవించి చేకొన్నవారి చేతిభాగ్యము ।
వేవేగ రారో రక్షించీ నిన్నుఁ డీడను ॥ పల్లవి ॥

గరుడగంభముకాడ కడుఁ బ్రాణాచారులకు ।
వరము లొసఁగీని శ్రీవల్లభుండు ।
తిరమై కోనేటిచెంతఁ దీర్థఫలము లెల్ల ।
పరుషల కొసఁగీని పరమాత్ముఁడు ॥ సేవించి ॥ 1

నేనమొదలారివద్ద చిత్తములో సుజ్ఞానము ।
నానాగతిఁ బుట్టించీని నారాయణుండు ।
కానుక పైఁడిగాదెలకాడ నిజరూపు ।
ఆనుక పొడచూపీని అఖిలేశుఁడు ॥ సేవించి ॥ 2

సన్నిధి గర్భగృహాన చనవిచ్చి మాటలాడి ।
విన్నపాలు వినీ శ్రీవేంకటేశుఁడు ।
ఎన్నికం బొదాలవద్ద ఇహము పరముఁ జూపీ ।
మన్ననల నలమేలుమంగవిభుఁడు ॥ సేవించి ॥ 3

విష్వక్సేనుఁడు.

లలిత.

నీవేకా చెప్పఁ జూప నీవేకా ।
శ్రీవిభుప్రతినిధివి సేనమొదలారి ॥ పల్లవి ॥

నీవేకా కట్టెదుర నిలుచుండి హరివద్ద ।
దేవతలఁ గనిపించే దేవుండవు ।

యేవంక విచ్చేసినాను యిందిరాసతికి నిజ ।
సేవకుండవు నీవేకా సేనమొదలారి ॥ నీవేకా ॥ 1

పసిఁడిబద్దలవారు పదిగోట్లు గొలువ ।
దెసలఁ బంపులు వంపే ధీరుఁడవు ।

వసముగా ముజ్జగాలవారి నిందఱిని నీ ।
సిసువులఁగా నేలినసేనమొదలారి ॥ నీవేకా ॥ 2

దొరలై నయసురులఁ దుత్తుమురుసేసి జగ ।
మిరవుగా నేలితి వేకరాజ్యమై ।

పరగుసూత్రవతిపతివై వెంకటవిభు ।
సిరులపెన్నిధి నీవె సేనమొదలారి ॥ నీవేకా ॥ 3

అన్న. అధ్యా. 42 తేకు.

హనుమంతుఁడు.

సాళంగనాట.

మొక్కరో మొక్కరో వాఁడె ముందర నిలుచున్నాఁడు ।
యెక్కువ రామునిబంటు యేకాంగవీరుఁడు ॥ పల్లవి ॥

పెట్టినజంగతోడి పెద్దహనుమంతుఁడు ।
పట్టెను యెడమచేత బలుముష్టి ।

మెట్టినాఁడు పాదముల మించురాకాసితలలు ।
కొట్టే ననుచు నెత్తె గొప్పవలకేలు ॥ మొక్కరో ॥ 1
వంచెను శిరసునిూఁద వాలుగాఁ దనతోఁక ।
పెంచెను మిన్నులు మోవఁబెను దేహము ।
నించినాఁడు రౌద్రము నిడుపాటిదవుడల ।
కాంచనపుఁబట్టుకాసె కడు బిగియించెను ॥ మొక్కరో ॥ 2
పెనఁచి తొడలుదాఁక పెద్దపదకము వేసె ।
తనువుపై వ్రేలాడేదండలతోడ ।
అనయము శ్రీవెంకటాద్రిదేవునిబంటు ।
వెనుబలమై యున్నాఁడు విట్టలములోనను ॥ మొక్కరో ॥ 3

అన్న. అధ్యా. 252 శ్లోకు.

ప్రసాదములు.

దేసాళి.

ఏపొద్దు చూచిన దేవుఁ డిట్లానె యూరగించు
రూపులతోఁ బదివేలు రుచులై నట్లుండెనూ ॥ పల్లవి ॥
మేరుమందరాలవలె మెఱయు నిడెనలు ।
నూరియచంద్రులవంటి చుట్టుఁబళ్లేలు ।
ఆరని రాజాన్నాలు అందుపై వడ్డించఁగాను ।
బోరన చుక్కలు రాసిఓసినట్లుండెను ॥ ఏపొద్దు ॥ 1
పలుజలధులవంటి పైఁడివెండి గిన్నెలు ।
వెలిఁగొండ లంతలేసి వెన్నముద్దలు ।
బలసిన చిలువాలు పంచదార గుప్పఁగాను ।
అలరువెన్నెల రస మందిచ్చినట్లుండెను ॥ ఏపొద్దు ॥ 2

పండిన పంటలవంటి పచ్చట్లుగూరలును ।
వండి యలమేలుమంగ వడ్డించఁగా ।
అండనె శ్రీవెంకటేశుఁ డారగించి మిగులఁగ ।
దండిగా దాసులకెల్ల దాఁచినట్లుండెను ॥ ఏపొద్దు ॥ 3

అన్న. అధ్యా. 252 తేకు.

స్వామిదర్శనము.

శంకరాభరణం. అటతాళం

పొడగంటిమయ్య నిమ్ము పురుషోత్తమా, మమ్ము
నెడయకవయ్య కోనేటిరాయఁడా ॥ పల్లవి ॥

కోరి మమ్ము నేలినట్టికులదైవమా, చాల ।
నేరిచి పెద్ద లిచ్చిన నిధానమా ।
గారవించి దప్పిదీర్చు కాలమేఘమా, మాకు ।
చేరువఁ జిత్తములోని శ్రీనివాసుఁడా ॥ పొడ ॥ 1

భావింపఁ గైవసమైన పారిజాతమా, మమ్ము ।
చేవదేర గాచినట్టిచింతామణీ ।
కామించి కోరిక లిచ్చే కామధేనువా, మమ్ము ।
తావై రక్షించేటిధరణీధరా ॥ పొడ ॥ 2

చెడనీక బ్రదికించే సిద్ధమంత్రమా, రోగా ।
లడఁచి రక్షించే దివ్యౌషధమా ।
బడిఁ బొయక తిరిగే ప్రాణబంధుఁడా, మమ్ము ।
గడియించినట్టిశ్రీవేంకటనాథుఁడా ॥ పొడ ॥ 3

రామక్రియ అటతాళం

కంటిఁగంటి నిలువుచక్కనిమేను కండలును
నంటుఁజూపులను జూచే నవ్వుమోము దేవుని ॥ పల్లవి ॥

కనకపుఁబొదములు గజ్జెలు నందెలును ।
ఘనపీతాంబరము పైకట్టు కటారి ।
మొనసియొడ్డాణపు మొగపుల మొలనూలు ।
ఒనర నాభీకమల ముదరబంధములు ॥ కంటి ॥ 1

గరిమ వరదహస్తకటిహస్తములును ।
నరస నెత్తినశంఖచక్రహస్తములు ।
ఉరముపై కౌస్తుభ మొప్పగుహారములు ।
..... ॥ కంటి ॥ 2

కట్టిన కంటసరులు ఘనభుజకీర్తులు ।
కట్టాణిముత్యాల సింగారనామము ।
నెట్టన శ్రీవెంకటేశ నీకుఁ గర్ణపత్రములు ।
నట్టసిరసుమీఁద నమరే కిరీటము॥ కంటి ॥ 3

శేషా. వ్రాతప్రతి.

భూపాళం

పావనము గావో జిహ్వా బ్రదుకవో జీవుఁడా ।
వేవేల కితని నింక వేమాఱుఁ బొడి ॥ పల్లవి ॥

హరినామములే పాడి అతనిపట్టపురాణి ।
ఇరవై మించినయట్టియిందిరఁ బొడి ।
సరస నిరువంకలాను శంఖచక్రములఁ బొడి ।
వరదకటిహస్తాలు వరుసతోఁబొడి ॥ పావ ॥ 1

ఆదిపురుషునిఁ బొడి అట్టిభూమినతిఁ బొడి ।
పాదములఁ బొడి నాభిపద్మముఁ బొడి ।
మోదపుబ్రహ్మాండాలు మోచే వుదరముఁ బొడి ।
ఆదరానఁ గంబుకంఠ మంకెతోఁ బొడి ॥ పావ ॥ 2

శ్రీవెంకటేశుఁ బాడి శిరసుతులసిం బాడి ।
శ్రీవత్సముతోడురమునఁ జెలఁగి పాడి ।
లావుల మకరకుండలాలకర్ణములు పాడి ।
ఆవటించి యితనిసర్వాంగములుఁబాడి ॥ పావ ॥ 3

అన్న. అధ్యా. 178 చూడు.

స్వామియభయహస్తము.

సామంతం.

ఇందఱికి నభయంబు లిచ్చుచేయి
కందువ లగుమంచి బంగారుచేయి ॥ పల్లవి ॥

వెలలేనివేదములు వెదికి తెచ్చినచేయి ।
చిలుకుగుబ్బలికిందఁ జేర్చుచేయి ।
కలికియగు భూకాంతఁ గౌఁగిలించినచేయి ।
వలనై నఖానగోళ్ల వాఁడిచేయి ॥ ఇంద ॥ 1

తనివోక బలిచేత దాన మడిగినచేయి ।
ఒనరంగ భూదాన మొసఁగుచేయి ।
మొనసి జలనిధి యమ్మ్రొ మొనకుఁ దెచ్చినచేయి ।
యెనయ నాఁగేలు ధరియించుచేయి ॥ ఇంద ॥ 2

పురసతు[illegible]మాఁముల పొల్లచేసినచేయి ।
తురగంబుఁ బరిపెసిదొడ్డచేయి ।
తిరువెంకటాచలాధీశుఁడై మోక్షంబు ।
తెరువు ప్రాణుల కెల్లఁ దెలిపెడిచేయి ॥ ఇంద ॥ 3

II వాల్యం 215 పుట.

స్వామిమహిమలు.

శంకరాభరణం. పల్లవి.

ఎటువంటివాఁడవో నీమహిమ
లెట్లుదెలియవచ్చును ।
నిటలలోచనుఁడు అజుఁడు తెలియలేరు
ని న్నెట్లుదెలిసేరు మానవులు ॥ పల్లవి ॥

తిరుమలనంబి తాతాత యన్ననాఁడె
తెలిసెఁబో మీపెద్దతనములు ।
కురువనంబిగారి చేతిబంకమట్టి పువ్వులు
కొన్ననాఁడె తెలిసె మీభోగము ।
మఱియు ననంతాళువారిచెఱువుగట్ట
మన్ను మోయఁగా దెలిసె మీనటనలు ।
గరుడగంభముకాడ కాసు కొక్కవరమిచ్చి
గడియించఁ దెలిసె మీసంపద ॥ ఎటు ॥ 1

తొండమాంజక్రవర్తికి సంపద
తొలుత నియ్యఁగాఁదెలిసె మీయీవులు ।
అండయెఱుకువారి కొట్టచేనియెన్ను
లారగించగాఁ దెలిసె మీరుచులు ।
వుండి గొల్లలకావిళ్ల పాలెల్ల
వుట్టుకోఁగఁ దెలిసె మీనేమములు ।
దండిగ సంపంగిమాఁకుల నడిపించ
దైవరాయ తెలిసె మీవిద్యలు ॥ ఎటు ॥ 2

మును దాసు తిమ్మన్న తుంబురుకొండకు
మోక్ష మియ్యఁగా దెలిసె మీబుద్ధులు ।

పనివడి తాళ్ళపాకఅన్నమయ్యగారి
పదములలోఁ దెలిసె మీఓజలు ।
యెనయ శ్రీవెంకటనాథ యలుమేమంగ
నెద నుంచఁగాఁ దెలిసె మీగోప్యము ।
వెనుకొని పరమవారికెదురు వోయి
వెంటరాఁగాఁ దెలిసె మీరాజనము ॥ ఎటు ॥ 3

శేషా. వ్రాఁతప్రతి.

బొళి,

ఎంతమాత్రమున నెవ్వరు దలఁచిన అంతమాత్రమెనీవూ
అంతరాంతరము లెంచి చూడఁ బిండంతె నిప్పటి యన్నట్లూ॥ ప ॥
కొలుతురు మిము వైష్ణవులు కూరిమితో విష్ణుండని ।
పలుకుదురు మిము వేదాంతులు పరబ్రహ్మ మనుచు ।
తలఁతురు మిము శైవులు తగినభక్తులను శివుఁడనుచు ।
అలరి పొగడుదురు కాపాలికులు ఆదిభైరవుఁ డనుచు ॥ ఎంత ॥ 1
సరి నెన్నుదురు శాక్తేయులు శక్తిరూపు నీ వనుచు ।
దరిసెనముల మిము నానావిధులను తలఁపులకొలఁదుల భజింతురు।
సిరుల మిమ్మునే యుల్లబుద్ధిఁ దలఁచినవారికి నల్పం బవుదువు ।
గరిమల మిమునే ఘనమని తలఁచిన ఘనబుద్ధులకు ఘనుఁడవు॥ఎంత॥ 2
నీవలనఁ గొఱఁతలేదు మఱతే నీరుకొలంది తామరవు ।
ఆవల భాగీరథిదరి బోవుల ఆజలమే వూరినయట్లు ।
శ్రీవెంకటపతి నీవై తే మముఁ జేకొనివున్నవైవమని ।
యీవల నే నీశరణనిమెద నిదియే పరతత్వము నాకు ॥ ఎంత ॥ 3

అన్న. అధ్యా. 179 జేకు

బౌళి.

ఏమి వలసిన నిచ్చు నెప్పుడైనను
ఏమఱక కొలచిన నితఁడే దైవము ॥ పల్లవి ॥

ఘనముగా నిందఱికిఁ గన్ను లిచ్చుఁ గాళ్లిచ్చు ।
పనిసేయఁ జేతు లిచ్చు బలియుఁడై ।
తనుఁ గొలువుమని చిత్తము లిచ్చుఁ గరుణించి ।
యొనర లోకాన కెల్ల నొక్కఁడే దైవము ॥ ఏమి ॥ 1

మచ్చిక తనుఁ గొలువ మనసిచ్చు మాట లిచ్చు ।
కుచ్చితములేని కొడుకుల నిచ్చును ।
చొచ్చినచోటే చొచ్చి శుభమిచ్చు సుఖమిచ్చు ।
నిచ్చలు లోకాన కెల్ల నిజమైనదైవము ॥ ఏమి ॥ 2

పంతమాడి కొలచినఁ బ్రౌఢ మిచ్చు ప్రాయ మిచ్చు ।
యెంతటిపదవులైన నిట్టె యిచ్చు ।
వింతవింత విభవాల వెంకటేశుం డిదే మా ।
యంతరంగమున నుండే అరచేతిదైవము ॥ ఏమి ॥ 3

అన్న. అధ్యా. । 8 శ్లోకు.

స్వామిదర్శనము (చూ. 22, పుట.) ఇక్కడి వర్ణనము వంటిదే పరమయోగివిలాసమునను స్వామివర్ణనమున్నది.

ఆవరణంబుల కాదియై మిగులఁ
గోమరారు వై కుంఠగోపురంబునకుఁ
బ్రమదంబుతో మున్ను ప్రణమిల్లి యంతఁ
జనుదెంచి గారుడస్తంభంబు చక్కి

వినతుఁడై చెంతఁ గొవ్విరిసాల కేఁగి
వలనొప్పు చంపకావరణంబు వేగ
వలచుట్టి వచ్చి యాస్వామిపుష్కరిణి
తోయంబు లాని యుత్తుంగభాగమున
నాయహికులపతి యవతారమగుచుఁ
దిరుగనిచింతలం దెఱలించు నీడ
తిరుగనిచింత కెంతే భక్తి మ్రొక్కి
రమణ రెండవగోపురము దాఁటి లోని
కమల మహానసాగార నేవించి
నెలకొని యానందనిలయాఖ్య మగుచుఁ
నలువొందు మణివిమానంబు నేవించి
పటుమహామణి మంటపంబు నేవించి
యట వచ్చి తురగతార్క్ష్య హినాయకుల *
నేవించి నిత్యుల నేవించి కూర్మ
నావేళ లోనికి నరుదెంచి యచటి
పంచాస్త్రకోటుల భావంబు మించి
పంచవిగ్రహాములభాసిల్లి పసిఁడి
గజ్జెలు నందియల్ కనకాంబరంబు
గొజ్జంగిముత్యాలకుచ్చుకటారి
బెడఁగుగాఁ గటిమీఁద బెరసిన కేలు
నుడుగక వరముల నొసగుకెంగేలు
నుదరబంధంబు కేయూరహారములుఁ
బూదలుతావుల తట్టుపునుఁగుపై పూత
కుడిరొమ్మమచ్చ యక్కున నెలకొన్న
కడలికన్నియదివ్యకంఠనరంబు

ధళధళదులకించు దరము చక్రంబు
బలసి చూపట్టెడుపాణి పద్మములు
బింబాధరంబు నొప్పెడుకపోలములు
కంబుపోతంబు నెక్కసమాడుగళము
మకరకుండలములు మణికిరీటంబు
వికసితధవళారవిందనేత్రములు
చల్లనిచూపును జారునాసికము
తెల్లనిమెఱుఁగుము త్తియపు నామమును
గలిగి యెంతయును శృంగారభావంబు
మలయు నయ్యలమేలుమంగామనోజు.

పరపదమో 8 ఆశ్వా.

బంగారుగజ్జెలుఁ బసిఁడియందియలు
జెంగావిచాయమించినపై ఁడివలువ
మొగపులమొలనూలు ముత్యాలకుమ్ము
బిగిసి చూపట్టుముప్పిడికతారంబుఁ
గటి ఘటియించిన కరపల్లవంబుఁ
బటువరంబుల నిచ్చు పాణిపద్మంబు
వలమురి నెఱివాఁడి వలయపుఁగ త్తి
బలసి చూపట్టెడు పాణియుగ్మమును
బొడ్డుమానికము కెంపులబిటారించు
నొడ్డాణమున మించునుదరబంధంబు
భుజకీర్తులును బావుపురులు తాయెతులు
భుజగభూషలుఁ దట్టుపునుఁగుమైపూత
యక్కననెలకొన్నయలమేలుమంగ
యక్కజంబగువై జయంతిసరంబుఁ

దారహారములు పుత్తడిబన్నిదములుఁ
జారుమకరికకంఠసరముఁ బేరురము
కంబుకంధరమును గౌస్తుభమణియు
బింబాధరంబు నొప్పెడికపోలములు
మందస్మితంబును మకరకుండలము
లిందుబింబము హసియించు నెమ్మోము
తెలిదమ్మికన్నులుఁ దిలనాసికంబుఁ
దెలిమించునాణిము త్రియపునామంబు
కనకపిప్పలదళ కలిత పట్టంబు
ననుపమమణిమయం బగుకిరీటంబు
గలుగు శ్రీవేంకటగ్రావాధినాథు."

పరమయో 2 అశ్వా.

పైయన్నింటను స్వామిముఖమున ముత్యాలనామ మున్నట్లు వర్ణనమున్నది. అది యూభరణరూపము.

స్వామికి శుక్రవారమునాఁటి తిరుమజ్జనోత్సవమును అన్నమయ్యఁదత్పుత్రులును బదింబదిగా వర్ణించిరి.

అది యీనాఁటి నిట్లు సాగుచున్నది:— పునుఁగుతైలపుటభ్యంజనమును శీరఘటాభిషేకమును కుంకుమపూవు కస్తురి, కర్పూరము, నూఁటి బంగరుగిన్నెలనించిన యనుకుతో నలుఁగును స్వల్పజలాభిషేకమును అనుకనలుఁగుతోఁ గలసిన యూతీర్థము స్వామిపాదతీర్థముగా నేకరమయిన మీఁద నిరివిగా జలాభిషేకమును జరగును. తలకుఁ దడియారఁగా బొడివలువ పిడిచుట్లు చుట్టి దివ్యమంగళవిగ్రహము నెల్లఁ బొడివలువతో దుడిచి నీరుపూఁతగా ముఖమున దూమెఱుఁగుగా నర్వాంగమున పునుఁగు తైలముపూఁత ముఖమునఁ గర్పూర చూర్ణముతో నామము సాతుట యూనామమునకు నడుమఁ గస్తూరి తిలకము దిద్దుట అలమేల్మంగ హారము (మంగతాళి) మొదలగు దివ్యాభరణములను వీతకౌశేయములు ధరింపించుట జరగును.

తాళ్లపాకవారినాఁట నిట్లు సాగెడిది:—

ఆపాదమస్తకము పునుఁగుతైలపుటభ్యంజనముచేసి కుంకుమపూ వుమొదలగువాని యనుకుతో నలుఁగువెట్టి పన్నీటను శుద్ధోదకమునను జలకమార్చి తుడిచి సర్వాంగములందు నారఁగాఁ గర్పూరధూళిచల్లి మేదించి దానిపై నారఁగాఁ బునుఁగుతైలమురాచి ముత్యాలతిరునామము మంగతాళి మొదలగుదివ్యాభరణములను వస్త్రములను పుష్పహారము లను నలంకరించు టయ్యెడిది.

అభిషేకసమయమునఁ దాళ్లపాకవారు దగ్గఱనుండి నలుఁగుపాటలు అభిషేకపుఁబాటలు మొదలుగునవి పాడుట అభిషేకానంతరము వారి కొకయభిషేకపుఁబన్నీటిచెంబును తాంబూలచందనాదులను నొసఁగి సత్క రించుట జరగెడిది. తిరుమజ్జనోత్సవ మిట్లు శాశ్వతముగా జరగుటకుఁ దాళ్లపాకవారే స్వామి కగ్రహారముల నర్పించిరి.

శుక్రవారాభిషేక దర్శనము.

కంటి శుక్రవారము గడియ లేడింట।
అంటి అలమేల్మంగ అండనుండేస్వామిని ॥ పల్లవి ॥

సొమ్ము లన్నీ కడఁబెట్టి సొంపుతో గోణముగట్టి।
కమ్మని కదంబము కప్పు పన్నీరు।
చెమ్మతోన వేష్టువలు కొమ్ము తల మొల చుట్టి।
తుమ్మెద మైచాయతోన నెమ్మదినుండేస్వామిని ॥ కంటి ॥ 1

పచ్చకప్పురమె నూతి పసిఁడిగిన్నెల నించి।
తెచ్చి శిరసాదిగ దిగ నలఁది।
అచ్చెర పడిచూడ అందరికన్నుల కింపై।
నిచ్చమల్లెపూవువలె నిటు శా నుండేస్వామిని ॥ కంటి ॥ 2

తట్టుపునుఁగొ కూర్చి చట్టలు చేరిచి నిప్పు ।
పట్టి కరఁగించి వెండిపళ్యాల నించి ।
దట్టముగ మేనునిండ పట్టించి దిద్ది ।
చిట్టువేడుక మురియుచుండే చిత్తరిస్వామిని ॥ కంటి ॥ 3

శేషాచార్యులవారి వ్రాతప్రతి.

శ్రీరాగము.

ఒకపరి కొకపరి కొయ్యారమై
మొకమునం గళలెల్లా మొలచిన ట్లుండె ॥ పల్లవి ॥

జగదేకపతిమేనఁ జల్లినకర్పూరధూళి ।
జిగిగొని నలువంకఁ జిందగాను ।
మొగిఁ జంద్రముఖి నురమున నిలిపెఁ గనుక ।
పొగరువెన్నెల దిగఁబోసిన ట్లుండె ॥ ఒక ॥ 1

పొరి మెఱుఁగుఁజెక్కులఁ బూసినతట్టుపునుఁగు ।
కరఁగి యిరుదెనలఁ గారఁగాను ।
కరిగమన విభుఁడు గనక మోహమదము ।
తొరిగి సామజసిరి దొలఁకిన ట్లుండె ॥ ఒక ॥ 2

మెఱయ శ్రీవెంకటేశుమేన సింగారముగాను ।
తఱచయినసొమ్ములు ధరియించఁగా ।
మెఱుఁగుఁబోడి యలమేలుమంగయుఁ దాను ।
మెఱుపు మేఘముగూడి మెఱసిన ట్లుండె ॥ ఒక ॥ 3

శ్రీరాగము.

పులుగడిగినయట్టి పురుషోత్తముఁడు వాఁడే
ఎలమి నారతులు మీ రెత్తరే దేవునికి ॥ పల్లవి ॥

గొప్పయింద్రనీలాలకొండ మంచు గప్పినట్లు ।
నెప్పు మింట పాలవెల్లి నెరసినట్లు ।
విప్పు నీలమేఘముపై వెన్నెల గాసినయట్లు ।
కప్పురధూళి మేనఁ గప్పిరి దేవునికి ॥ పులు ॥ 1

నిండు నై రావతముపై నీలిజగ గప్పినట్లు ।
వెండిమేడపైఁ జీఁకటి విడిసినట్లు ।
పుండరీకపుఁగొలను పొరిఁ దేం ట్లాఁగినట్లు ।
మెండగు తట్టుపునుఁగు మె త్తిరి దేవునికి ॥ పులు ॥ 2

అదె నల్లగలువల నకరువు లుండినట్లు ।
మెదిగి కస్తూరిభూమి మేరువున్నట్లు ।
యెదుట శ్రీవెంక టేశునెద నలమేల్మంగను ।
గుదిగుచ్చి సొమ్ములెల్లా గుప్పిరి దేవునికి ॥ పులు ॥ 3

పెదతిరుమల. శృ. సం 94 జే.

శంకరాభరణ.

ఏమనిచెప్పుదుమమ్మ యీతని సౌభాగ్యము
కోమలపుజవ్వనము గుఱుతై నట్టుండె ॥ పల్లవి ॥

ఒట్టుచుఁ గప్పురకాపు ఱొడిగపువారెల్లా ।
అట్టె దేవునికి నలఁదగాను ।
దట్టముగ మంచి తెల్లఁదామెరపువ్వనకు ।
ముట్టి అవయవములు మొలచినట్టుండె ॥ ఏమని ॥ 1

తనివొంద గిన్నెలతోఁ దట్టుపునుఁగులు దెచ్చి ।
పొలుపొంద దిరుమేనఁ బుయ్యగాను ।
పనివడి గొప్పనిడుపాటినేరేడుఁబండు ।
కనుపట్టు పురుషాకార మైన ట్టుండె ॥ ఏమని ॥ 2

అలమేలుమంగ నురమందుఁ బెట్టి సొమ్ములెల్లా ।
పలువిధముల నించి భావించగాను ।
అలర శ్రీవేంకటేశుం డనెడిపుప్పొడిరాశి ।
వెలయ మరుఁడు ముద్రవేసినట్లుండె ॥ ఏమని ॥ 8

నేఁడు స్వామినామపుఁగర్పూరచూర్ణమును తిలకపుఁగస్తూరిని బునుఁగుతైలమునుగలపి శ్రీపాదరేణువని వేఱుగాను అభిషేకపుసుగంధి తీర్థమును పాదతీర్థమనివేఱుగాను భక్తులకుఁ బ్రసాదించుటజరుగుచున్నది. రేణూరి వేంకటాచార్యుఁడురచించిన శ్రీపాదరేణుమాహాత్మ్యమున స్వామి మే నెల్ల మేచెంచిన, మేదించులలో శ్రీపాదములందుఁ దొరిగిన, కర్పూరధూళితోడి పునుఁగుతైలమును, దన్మిశ్రమయిన పాదతీర్థమును శ్రీపాదరేణు నామమునఁ బ్రస్తుతిగన్నది.

తాళ్ళపాకవారి సంకీర్తనములలో నిప్పటికి నేఁజూచినంతలో పునుగుతైలముతోడి కస్తూరీకర్పూరమిశ్రితమయిన పాదతీర్థమే ప్రస్తుతమయినది గాని నేటిశ్రీపాదరేణుసంకలనరీతిగాని శ్రీపాదరేణునామముగాని కానరాలేదు. ఒకసంకీర్తనము:—

శంకరాభరణము.

శ్రీహరిపాదతీర్థంబే చెడనిమందు ।
మోహపాశాలు గోసి మోక్షమిచ్చే మందు ॥ పల్లవి ॥
కారమై కంటగించని కడుఁ జల్లనిమందు ।
నూఁతనికాచనియట్టి నున్ననిమందు ।
కోరికతో వెలవెట్టి కొనితేవల్లనిమందు ।
వేరువెల్లంకులు కూర్చనట్టి వెందుఁబోనిమందు ॥ శ్రీహరి ॥ 1
గుఱుతైనరోగములు గుణముచేసేమందు ।
దురితములు పెడఁబాపే దొడ్డమందు ।

నిరతముబ్రహ్మాదులు నేరుపుతో నేవించేమందు ।
నరకము సారనట్టినయమయినమందు ॥ శ్రీహరి ॥ 2
పొంకముతో భయములు పొందనియ్యనిమందు ।
మంకు బుద్ధులు మాన్పి మన్నించేమందు ।
పంకజాక్షు నేంకటరమణ ప్రపన్ననిమందు ।
సెంకించక తనదాసులఁ జేపట్టేమందు ॥ శ్రీహరి ॥ 3

అన్నమాచార్యునిసంకీర్తనములలో గురుస్తుతిపరములుగా రచనలు చాలఁగలవుగాని అగురువుపేరేమో సరిగాఁ దెలియరాలేదు. ముద్రాధారణానంతరము వైష్ణవులీతని బంతి నిడుకొని భుజించిరట (చూ 2 : పుట) అన్నమాచార్యునినాఁడే యీవంశమువారు వైష్ణవు లయిరి. ఈవిషయము నీతని పెద్ద మనుమఁడు చిన తిరుమలాచార్యుఁ డిట్లు చెప్పుకొన్నాఁడు.

దేసాళం.

ఎట్టిహితోపదేశకుం డెటువంటి దయాళువు ।
అట్టే తాళ్ళపాకన్నమాచార్యుఁడు ॥ పల్లవి ॥
పచ్చితామసుల మమ్ముం బరమసాత్వికులఁగా ।
నిచ్చటనే చేసినాఁడు యెంతచిత్రము ।
ఇచ్చగించి మాకులాన నెన్నఁడు లేనివైష్ణవ ।
మచ్చముగాఁ గృపనేసె నన్నమాచార్యుఁడు ॥ ఎట్టి ॥ 1
ముదిరినపాపకర్మములు నేసినట్టి మమ్ము ।
యెదుటఁ బుణ్యులఁ జేసె నెంతసోద్యము ।
కదిసి యేజన్మానం గాననినంకీర్తన ।
మదన నుపదేశించె నన్నమాచార్యుఁడు ॥ ఎట్టి ॥ 2

గడుసుందనపుమమ్మఁ గడువివేకులఁ జేసి ।
యిడుమ లెల్లాఁ బాపె నేగురుఁడు ।
నడుమనే యెన్నఁడుఁ గాననిశ్రీవెంకటనాథు ।
నడియాలముగ నిచ్చె నన్నమాచార్యుఁడు ॥ ఎట్టి ॥ 3

చినతిరు, అధ్యా. 9 శ్లోకు.

అన్నమాచార్యచరిత్రమున (చూ 28 పుట.) నిక్కఁడఁ గొంత గ్రంథపాత మున్నది. అందుఁ గొన్ని యేండ్లకాల మేమో గురుసన్నిధి నన్నమాచార్యుఁ డుండుట అతని వెదకికొనుచు నాతనితల్లి తిరుమలకు వచ్చి కొడుకును జూచి యింటికి రమ్మని పిలుచుట అతఁడు సమ్మతింప కుండుట అందుపై గురుఁడేమో దివ్యోపదేశములు చేసి యింటికిఁ బొమ్మని మీవంశమునఁ బుట్టఁబోవువారు మహనీయులు కాఁగలరని యాశీర్వదించుట ప్రధానముగా నుండఁదగినకథాంశము. తొలుతనింటికిఁబో సమ్మతింప కున్నను గురాజ్ఞ గనుక నన్నమాచార్యుఁ డెట్టకేలకందుకు సమ్మతించెను. ఈసందర్భమున సంకీర్తనములున్నవి:—

మలహరి.

సరోపాయముల జగతి నా కితండె
పురివిధరుఁడు పురుషోత్తముం డితండె ॥ పల్లవి ॥
సకలగంగాదితీర్థస్నానఫలము లివి
స్వామిపుష్కరిణిజలమె నాకు ।
సకలపుణ్యక్షేత్రవాసయాత్ర లివి
సరివేంకటాచలవిహార మిదియె ।
సకలవేదాధ్యయనశాస్త్రపాఠంబు లివి
శౌరిసంకీర్తనం బిదియె నాకు ।

సకలకర్మానుష్ఠానము లితని కిచ్చటఁ
జాతుసడికై ంకర్య మిదియె ॥ సర్వో ॥ 1

ఉపవాసతపము లివి యితనిప్రసాదంబు
లొగి భుజించుఁ నాకు దినదినంబు ।
జపరహస్యోపదేశంబు లితనిపాద
జలములు శరణనేటినేవయొకఁ ।
ఉపమింపఁ బుణ్యపురుషులదర్శనము నాకు
నొగి నిచటిబహువృక్షదర్శనంబు ।
యెపుడుఁ బుణ్యకథాశ్రవణంబు లిచ్చోటి
యెన్నఁ గలబహుపక్షికలకలంబు ॥ సర్వో ॥ 2

తలఁపుగలయోగంబులందు శ్రీవైష్ణవులఁ
దగులునంవాససహాయోగంబు ।
వెలయ నిండుమహోత్సవంబు లిన్నియు నితని
విభవంబు లెనఁగుతిరునాళ్లు నాకు ।
చెలఁగి యిటుదేవతాప్రార్థనింతయు నాకు
శ్రీవెంకటేశ్వరుని శరణాగతి ।
అలరునానాసంపదలు యితనిపట్టపురాణి
అలమేలుమంగకడగంటిచూపు ॥ సర్వో ॥ 3

అన్న. అధ్యా. 133 చేకు.

భా॥

పాడేము నేము పరమాత్మ నిన్ను
వేడుక ముప్పదిరెండువేళల రాగాలను ॥ పల్లవి ॥
తనువే వొళ్ళవు తలయే దండెకాయ ।
ఘనమైనవూర్పులు రెండు కట్టినత్రాళ్లు ।

మనసె నీ బద్దితాడు మఱి గుణాలె జీవాళి ।
మొనసినపుట్టుగె మూలమైనకరడి ॥ పాడే ॥ 1
పాపపుణ్యా లిరువంక పైఁడివెండియనుసులు ।
పైపైఁ గుత్తికె మేటి పైచనిగె ।
కోపులనాలికె లోనఁ గుచ్చికట్టినట్టిత్రాడు ।
చూపరాని సంసారమె సూత్రపుఁగణిక ॥ పాడే ॥ 2
జీవునకు నీదండె సేసిన వాఁడవు నీవు ।
వావాతిమాటలే నీపై వన్నెపదాలు ।
ఈవే మాకు నిహపరా లిచ్చితివి మెచ్చితివి ।
శ్రీవెంకటేశ నీవే చేకొన్నదాతవూ ॥ పాడే ॥ 3

అన్న. అధ్యా. 231 తేకు.

గుండక్రియ

దాఁచుకొని పాదాలకుఁ దగ నేఁ జేసినపూజ లివి ।
పూఁచి నీకీరితి రూపు పుష్పము లివి యయ్యా ॥ పల్లవి ॥
ఒక్కసంకీర్తనే చాలు వొద్దికై మమ్ము రక్షించఁగ ।
తక్కినవి భండారాన దాఁచి వుండనీ ।
వెక్కసము నీనామము వెలసులభము ఫలమధికము ।
దిక్కనన్నేలితి వింక నవి తీరనినాధనమయ్యా ॥ దాచు ॥ 1
నానాలికపై నుండి నానాసంకీర్తనలు ।
పూని నాచే నిన్నుఁ బొగడించితివి ।
వేనామాలనెన్నుండా వినుతించ నెంతవాఁడ ।
కానిమ్మని నాకీపుణ్యము గట్టితి వింతేయయ్యా ॥ దాచు ॥ 2
ఈమాట గర్వముగాదు నీమహిమే కొనియాడితిఁ గాని ।
చేముంచి నాస్వాతంత్ర్యము చెప్పినవాఁడఁ గాను ।

నేమానం బాడేవాఁడను నేరము లెంచకుమీ ।
శ్రీమాధవ నే నీదాసుఁడ శ్రీవేంకటేశుఁడవయ్యా ॥ దాచు ॥ 3

అన్న. అధ్యా. 169 తేకు.

లలిత.

బల్లిదులు నీకంటెఁ బరులున్నారా నన్నుఁ
దొల్లిటి బారి నింకం దోయకు మోయయ్య ॥ పల్లవి ॥
చిక్కులభవములఁ జేరం జిక్కి వోపలేక ।
నిక్కి నీమఱుఁగు చొచ్చి నిలిచితిని ।
అక్కజమై యల్లనాఁటి అప్పులకర్మము లెల్ల ।
ఇక్కడనే చుట్టుముట్టీ నేమిసేతునయ్య ॥ బల్లి ॥ 1
లచ్చి సంసారమునకు లగ్గ మచ్చితీరలేక ।
యిచ్చట నిన్నుఁగొలిచి మెక్కువై తిని ।
పొచ్చముల నల్లనాఁటి పూఁటగీరదని కొన్ని ।
బచ్చన బందాలు వచ్చేఁ బాపఁగదవయ్య ॥ బల్లి ॥ 2
అంచల నింద్రియముల కరినెట్టిపెట్టలేక ।
ముంచి నీపాదలకు మొఱవెట్టితి ।
పొంచిన శ్రీవేంకటేశ భువనరక్షకుఁడవు ।
పంచలనున్నాఁడ నన్నుఁ బాలించవయ్య ॥ బల్లి ॥ 3

అన్న. అధ్యా. 361 తేకు.

నారాయణి

ఏలికవునీవట యింకా నైన్యమేల
తాలిమి నీచేఁతలకుఁ దగవుగా దనరా ॥ పల్లవి ॥
ఘనకర్మానుభవమె కావలె నొండె నాకు ।

వనజాక్షు నీసేవె వలెనొండె।
కినుకఁ బూఁటయు సంకెలయు రెండునేల।
ననిచి యిందుకు నిన్ను నవ్వేరుసుమ్మి ॥ ఏలి ॥ 1
పై కొని నేఁజేసినపాపమె కావలెనొండె।
తూకొని నీనామముచేఁ దుంచుటయొండె।
సాకిరి చంకదుడ్డు శరణార్థి రెండునేల।
మేకొని యీమాట వింటె మెత్తురా నిన్నును ॥ ఏలి ॥ 2
ఇరవుగా మఱపొండె యెఱుక గావలె నొండె।
నరస రెండును నైన సంగతౌనా।
గరిమ శ్రీవెంకటేశ కరుణించితివి నన్ను।
సరిచేసి జఁటమాట జఱపకు మింకను ॥ ఏలి ॥ 3

అన్న. అధ్యా. 335 తేకు.

ఎట్టకేలకన్నమాచార్యుఁడు తిరుమలవీడి తల్లితో నింటికిఁజేరెను. నవయౌవనమునన్నున్న కుమారునికిఁ దల్లిదండ్రులు పెండ్లి ప్రయత్నములుచేసిరి. తిరుమలమ్మయని అక్కలమ్మయని భార్యల నిద్దఱనిచ్చి పెండ్లి చేసిరి. అన్నమాచార్యచరిత్రమున నిర్వురను సమకాలమునఁనే పెండ్లాడె ననదగినట్లు రచనమున్నది. (చూ. 80 పుట.)

తాళ్లపాకలో తిరుమలమ్మాదఁ అహోబలమున ఇంక ననేకపుణ్యస్థళముల వర్తించుచు గార్హస్థ్య మనుభవించుచు నన్నమాచార్యుఁడు నవయౌవనమున స్వామిమీఁదఁ జాల శృంగారకీర్తనములు విరచించెను.

అహోబల నృసింహస్వామి గురువై తానే త్రిదండమును మంత్రములను ననుగ్రహింపఁగా హయగ్రీవానుగ్రహముఁ బడసి నన్యాసియై వేదాంతదేశికుని సంప్రదాయము ననువర్తించుచున్న శఠకోపమునియొద్ద

సకల వేదాంతశాస్త్రము నన్నమయ యధ్యయనముగావించెను. ఈ శఠకోపముని అహోబలమఠ ప్రతిష్ఠాపనాచార్యులయిన యాదివణ్ శఠకోపమునీశ్వరులగుదురు. అన్నమయనాఁటి నీశఠకోపయతులే వర్తిల్లిరి. ఆముక్తమాల్యదలో శ్రీకృష్ణదేవరాయలవా రీశఠకోపయతిని సన్నుతించిరి. (చూ. ఆశ్వా 7 వచనము) అన్నమాచార్యుఁ డీయతివర్యు నిట్లు కీర్తించెను.

భైరవి

చూడుఁ డిందఱికు సులభుఁడు హరి ।
తోడునీడ యగు దొరమని యితఁడు ॥ పల్లవి ॥

కైవల్యమునకుఁ గనకపుఁదాపల ।
త్రోవై శ్రుతులకుఁ దుదిపదమై ।
పావన మొకరూపమై విరజకు ।
నావై యున్నాఁ డిదె యితఁడు ॥ చూడు ॥ 1

కాపాడఁగ లోకములకు సుజ్ఞాన ।
దీపమై జగతికిఁ దేజమై ।
పాపా లడపఁగ భవపయోధులకు ।
తేపై యున్నాఁ డిదేయితఁడు ॥ చూడు ॥ 2

కరుణానిధికి రంగపతికిఁ గాంచీ ।
వరునకు వేంకటగిరిపతికిఁ ।
నిరతి నహోబలనృకేసరికిఁ ద ।
త్పరుఁ డగుశఠకోపముని యితండు ॥ చూడు ॥ 3

అన్న. అధ్యా. I వాల్యం.

అన్నమాచార్యుఁడు మంచిప్రాయమునసే రామాయణమెల్ల కీర్తనాత్మకముగా వెలయించెను. (చూ. 30 పుట.) అన్నమాచార్యుని సంకీర్తనములలో రామాయణకథా ఘటితములుచాలఁగలవు. అన్నమయ

సంకీర్తనపద్ధతి జగన్మోహనమై ప్రఖ్యాతి కెక్కెను. అది విని సాళ్వనరసింగ రాయఁడన్న మయదర్శనమపేక్షించెను. ఈనరసింగరాయఁడుటంగుటూరి[1] పాలకుఁడని నాళీకబాంధవాన్వయుఁ డని యిం దున్నది (చూ. పుట 31) అతఁడు చంద్రవంశమువాఁడని శాసనములందును గ్రంథములందునున్నది. ఇందునాళీక 'బాంధవా' ఉండుట 'శాత్రవా' ఉండుటకు వ్రాఁతగాని చేతప్పుగాఁబోలును. నరసింహరాయఁడు విజయనగరపుఁ బ్రభమరాజ వంశ్యుఁడగు విరూపాక్షరాయలతర్వాత నావంశము నుత్సారించి రాజ్య మాక్రమించు కొన్నాఁడు. ఇంచుమించుగా నాతఁ డన్నమయవయసు వాఁడు.అతఁడు తొలుత దండనాథుఁడుగా విద్యానగరరాజులక్రిందనుండి యారాజులదౌర్బల్యముచే సనసన్నగఁ బెంపొంది తుదికి విద్యానగరా ధీశుఁడయినాఁడు. విద్యానగరం మాక్రమించుకొనక పూర్వము క్రీ. 1450 ప్రాంతముల నీతఁడు పొత్తపినాటిలోని టంగుటూర దండనాథుఁడై ప్రాభవమున వర్తిల్లుచుండఁ బోలును. అన్నమాచార్య చరిత్రమున నాతడు 'రాచమూఁకలలోబరాక్రమశాలి' యని కలదు. అతఁడన్నమా చార్యని వేఁడికొని తనయూరికిఁ బిలుచుకొనిపోయినాఁడు. అపుడు "శ్రీకృష్ణమన్ననఁ గ్రీడి భూచక్ర। మేకచక్రంబుగానేలినపగిది। నాలాగు మీసహాయము నాకుఁ గలుగ। నేలుదుధరయెల్ల నేకచక్రముగ" నని తనకోర్కి తెల్పుకొన్నాఁడు. రాయఁడు నన్నమయయుఁ బొంది పోనఁగి టంగుటూరఁ గొన్నాళ్లుండిరి. అన్నమయ యాశీస్సుచే శ్రీవెంకటేశ్వరస్వామిదయచే నరసింగరాఁడు విజయనగరరాజ్య మాక్ర మించుకొనెను. తిరుపతిశాసనములఁబట్టియు సాళ్వాభ్యుదయమునుబట్టియు నాతఁడు కొన్నాళ్లు తిరుపతిదగ్గఱచంద్రగిరిలోరాజ్య మేలినట్లు తెలియ నగును. టంగుటూ రాతనిజన్మస్థలమో దండనాయకత్వస్థానమో కాఁబోలును.

---

1 టంగుటూరు కడపజిల్లా రాజంపేట తాలూకాలోనున్నది.

విజయనగరరాజ్యపు విప్లవ (విరూపాక్ష చంద్రశేఖరరాయల) కాలమునఁ గాఁబోలును కపిలేశ్వర గజపతి యొకమాఱును, పురుషోత్తమ గజపతి యింకొకమాఱును విజయనరము మీఁదికి దండెత్తి వచ్చిరి. తొలితూరి కొంత కప్పము చెల్లించి విరూపాక్షరాయఁడు గాఁబోలును విజయనగరమును రక్షించుకొనెను. రెండవతూరి పురుషోత్తమ గజపతికి సాళ్వనరసింహరాయఁడుదయగిరిరాజ్యమున నొసంగి విజయనగరమును గాపాడఁగలిగెను.

కపిలేశ్వరజగపతి:—

ప్రసహ్యకర్ణాటమహీపతేఃపురం నిరుధ్యవిద్యానగరీంనిజైర్బలైః।
సమున్నతంమానమివోచ్ఛ్రయంకరం సమాదదేకర్కశచక్రవిక్రమః।

పురుషోత్తమగజపతి:—

యస్మైనిత్యేతరప్రతాపదహన జ్వాలాయమానధ్వజ।
స్తంభాబద్ధకుసుంభరక్తవసన ప్రేఙ్ఖావిభగ్నద్విషే।
సంధాయోభయయాచనాంజలి మహోదత్తోదయాద్రింభయా
దాత్మానంముముచే నృసింహనృపతిః కర్ణాటదేశాధిపః॥ [1]

చరిత్రకారుల సందర్భము నిట్లు గుర్తించిరి.

"విజయనగర సక్తుఁడగు విరూపాక్షరాయని నాతని పెద్దకొమారుఁడగు రాజశేఖరరాయలు చంపించెను. (౧౪౭౮) ఇతనిని ఈతని తమ్ముఁడగు రెండవవిరూపాక్షరాయలు చంపించెను. కాని యీభ్రాతృహంత పరిపాలనము ప్రజల కిష్టమైనది గాదయ్యెను. ఆతని దండనాయకుఁడగు

1 అనంతవర తామ్రశాసనము, భారతిసంవత్సరాది సంచికలోను, కళింగదేశ సంచికలోను ప్రకటితము.

సాళువనరసింహరాజు నర్వజనులు తనకు అనుకూలురుకాఁగా రాజును వెడలఁగొట్టి రాజ్యమును ఆక్రమించుకొనెను. అంత నీప్రథమవంశ మంతరించెను. (౧౪౮౭) తర్వాత సాళ్వనరసింహరాజు ౧౪౮౭ నుండి ౧౫౦౦ దాఁక రాజ్యమేలెను."[1]

సాళ్వనరసింగరాయనికి బ్రహ్మహత్యాపాపము చుట్టుముట్టఁగా దానిని మాధ్వమతాచార్యులగు శ్రీపాదరాయలవారు విడఁగొట్టిరట. ఈ బ్రహ్మహత్య కారణముగాఁ దిరపతి వేంకటేశ్వరస్వామి యర్చనము నిలిచిపోఁగా వ్యాసరాయలు పండ్రెండేండ్లు స్వామియర్చనముసలిపి నెమ్మది గా మరల వైఖానసులఁజేర్చిరట! శ్రీపాదరాయాష్టకములో నీశ్లోక మున్నది.


శ్రీమద్వీరనృసింహరాయనృపతే ర్బ్రహ్మవధాం
దూరీకృత్య తదర్పితోజ్జ్వలమహాసింహాసనే సంస్థితః
శ్రీమత్పూర్వకవాటనామకపురే సర్వేష్టసిద్ధిప్రదః
శ్రీ శ్రీపాదయతీంద్ర శేఖరమణి ర్భూయా త్సనః శ్రేయసే.

క్రీ. 1440 నాఁటికిఁ బదునాలుండ్లవాఁడయిన యన్నమాచార్యుఁ డీరాజోపప్లవముల లెల్ల నెఱుఁగునున్నాఁడు. నరసింహరాయలప్రార్థనమునఁ గాబోలును దఱుచుగా విద్యానగరమున కరుగుచు నక్కడ వెలసి యున్న వేల్పులపై పెక్కుసంకీర్తనముల రచించినాఁడు. ఆయాకాలము లలో నాతని కక్కడిరాజుల దౌర్జన్యములు ప్రత్యక్షము లగుచుండెడివి. రాజ్యలబ్ధికై నాఁటిరాజులుచేసిన పితృభ్రాతృ పుత్రహత్యాదుల నాతఁడు సంకీర్తనములలో వివరించి విలపించినాఁడు.


---

1 మహమ్మదీయమహాయుగము -

2 దీనిని దొలుత కర్ణాటచరిత్రకారులు గుర్తించిరి.



అవ్వచరికోన



మోకాళ్లముడువు

శ్రీరాగం

వెఱతు వెఱతు నిందు వేడుకపడ నిట్టి
కుఱుచబుద్ధుల నెట్లు గూడుదునయ్యా ॥ పల్లవి ॥

దేహమిచ్చినవానిఁ దివిరిచంపెడువాఁడు।
ద్రోహిగాక నేఁడు దొరయటా।
ఆహికముగ నిట్టిఅధమవృత్తికిఁ కే।
సాహసమున నెట్లు చాలుదునయ్యా ॥ కుఱు ॥ 1

తోడఁబుట్టినవానిఁ దొడరి చంపెడువాఁడు।
చూడ దుష్టుఁడుగాక సుకృతియట।
పాడై నయిటువంటి పాపబుద్ధులు నేనీ।
నీడ నిలువ నెట్లు నేరుతునయ్యా ॥ కుఱు ॥ 2

కొడుకు నున్నతమతిం గోరి చంపెడువాఁడు।
కడుఁ బాతకుఁడుగాక ఘనుఁడటా।
కడలేని యిటువంటి కలుషవృత్తికి నాత్మ।
వొడఁబఱుపఁగ నేనెట్లోపుదునయ్యా ॥ కుఱు ॥ 3

తల్లిఁ జంపెడువాఁడు తలఁప దుష్టుఁడు గాక।
యెల్ల వారల కన్న నెక్కుడటా।
కల్లరి యనుచు లోకము రోయువని యిది।
చెల్లఁబో నే నేమిసేయుదు నయ్యా ॥ కుఱు ॥ 4

యింటివేలుపు వెంకటేశ్వరుఁ దనవెంట।
వెంటఁ దిప్పెడువాఁడు విభుఁడటా।
దంటనై యాతని దాసానుదాసినై।
వొంటి నుండెద నేమి నొల్ల నోయయ్యా ॥ కుఱు ॥ 5

విజయనగర రాజ్యమువిూదికి (కపిలేశ్వర, పురుషో త్తమ) గజ పతులు దండె త్తి వచ్చునపుడో యింకెపుడో అన్నమయ విజయనగరము లోనో స్వగ్రామముననో ఉండఁగా నాతని దేవతార్చన విగ్రహములను శత్రువు లెత్తుకొనిపోవుటో, స్థలముమార్పు గజిబిజిపాటులో నేమో అయి పోవుటో జరగి కానరాకపోఁగా సంకీ ర్తనరూపమున నిట్లు విలపించినాఁడు.

బాళి

ఇందిరారమణుఁ దెచ్చి యియ్యరో మా కిటువలె ।
పొంది యీతనిఁ బూజించఁ బొద్దాయ నిపుడు ॥ ఏల్లవి ॥

ధారుణి మైరావణు దండించి రాముఁ దెచ్చి ।
నేరుపు మించిన యంజనీతనయా ।
ఘోరనాగపాశములఁ గొట్టి వేసి యీతని ।
కారుణ్య మందినట్టి ఖగరాజ గరుడా ॥ ఇంది ॥ 1

నానాదేవతలకు నరసింహుఁ గంభములో ।
పానిపట్టి చూపినట్టి ప్రహ్లాదుఁడా ।
మానవుఁడో కృష్ణుమహిమల విశ్వరూపు ।
పూని బండి నుంచుకొన్న పోటుబంట యర్జునా ॥ ఇంది ॥ 2


శ్రీవల్ల భునకు నశేషకైంకర్యములా ।
శ్రీవెంకటాద్రివై న శేషమూరితి ।
కైవసమైన యట్టి కార్తవీర్యార్జునుఁడా యీ ।
దేవుని నీవేళ నిట్టి మాకుఁ దెచ్చి యీయరే ॥ ఇంది ॥ 3

అన్న. అధ్యా. 373 వేకు.

క్రీ 1440 ప్రాంతములనో తర్వాతనో తురుష్కులు గాఁబోలును జరపిన దౌర్జన్యము నన్నమాచార్యు డిట్లు చెప్పిచెప్పి చింతిల్లినాడు.



అన్నమాచార్య లర్చించిన శ్రీవెంకటేశ్వరస్వామి



శ్రీకోదండరామస్వామివారి ఆలయమునందుండు
కల్యాణ వేంకటేశ్వరస్వామివారు

రామక్రియ.

తతిగాని యీపాటు దైవమా విచారించవే।
కతలాయఁ జెప్ప నేఁడు కలికాల మహిమా ॥ పల్లవి ॥

తుటుములై భూసురుల తుండెములు మొండెములు।
యిటువలె భూతములు యెట్టు మోఁచెనో।
అటుబొలుల రొదలు ఆకాశ మెట్టోరిచెనో।
కటకటా యిట్లాయఁ గలికాలమహిమా ॥ తతి ॥ 1

అంగలార్చే కామినుల యంగభంగపు దోఁపు।
లింగితాన మింటసూర్యుఁ డెట్టు చూచెనో।
పొంగు నానాజాతిచేత భువన మెట్లానినో।
కంగి లోక మిట్లాయఁ గలికాలమహిమా ॥ తతి ॥ 2

అరుదు గోహత్యలు సేయఁగ దూఁక లంగలార్వ।
సరిధర్మదేవ తెట్టు సమ్మతించెనో।
పరధనచూఱ కెట్టు పట్టాయనో లక్ష్మి।
కరుణ యెం దణఁగెనో కలికాలమహిమా ॥ తతి ॥ 3

దేవాలయాలు నానాదేశము లెల్లాఁ జొచ్చి।
దేవఁగా నెట్లుండిరో దేవతలు।
తావు లేలే రాజులకు దయ గొంత పుట్టదాయ।
కావరమే ఘనమాయఁ గలికాలమహిమా ॥ తతి ॥ 4

నిరపరాధులఁ జంపి నెత్తురు వారించఁగాను।
తెరల కెట్టుండిరో దిక్పాలులు।
విరసవర్తను లుండే విపరీతకాలమున।
గరువాలుం గపటాలె కలికాలమహిమా ॥ తతి ॥ 5

వుపమించి దంపతులు వొకరొకరినిం జూడ ।
చపలదుఃఖములతో సమయఁగాను ।
తపములు జపములు ధర్మము లెం దణఁగెనో ।
కపురుంబొపాలు నిండెఁ గలికాలమహిమా ॥ తతి ॥ 6

తెలలు వట్టీడువఁగాను తల్లులు బిడ్డలవేయ ।
తలఁపెట్టుండెనో యంతర్యామికి ।
మలసి ముక్కులు గోయ మరుఁ డెట్టు వోరిచెనో ।
కలఁకలే ఘనమాయఁ గలికాలమహిమా ॥ తతి ॥ 7

దీనతలోఁబడి గుండెదిగు లసురుసురులు ।
వాని నెట్లు లోఁగొనెనో వాయుదేవుఁడు ।
గూనువంచి తల్లిచూడఁ గొడుకుఁ గుత్తిక గోయఁ ।
గానఁబడె నింతేసి కలికాలమహిమా ॥ తతి ॥ 8

పలుమాఱు నమ్మించి ప్రాణములు గొనఁగాను ।
యిలఁ దమలోఁ బ్రాణా లెట్లుండెనో ।
నెలవై శ్రీవెంకటేశ నీవే యెఱుంగుదువు ।
కలుషమే ఘనమాయఁ గలికాలమహిమా ॥ తతి ॥ 9

అన్న. అధ్యా. 373 తేకు.

గజపతులు విద్యానగరము నాక్రమించినప్పు డాతఁ డొడ్డిబొన నేర్చుకోవలసినవాఁ డయినాఁడు గాఁబోలును. దీనిని సంకీర్తనమునఁ జెప్పుకొన్నాఁడు:—

మాళవి.

అన్నియు నాయండె కంటి నన్నిటివాఁడా నేను ।
మున్నె నా భావముతో ముడిచివేసినది ॥ పల్లవి ॥
చెలఁగి సంసారమే చింతించి సంసారినైతి ।
ములిఁగి ముక్తి దలంచి ముక్తుండనైతి ।

పలుమతాలు దలఁచి పాషండబుద్ధినై తి ।
చెలఁగి శ్రీపతిఁ దలఁచి శ్రీనివ్వుఁడనై తి ॥ అన్ని ॥ 1
పొసఁగఁ బుణ్యముసేసి పుణ్యాత్ముఁడనై తి ।
పసలఁ బాపముసేసి పాపకర్ముఁడనై తి ।
వెసబ్రహ్మచారినై తి వేఁతే యాచారమున ।
ముసిఁగి మఱొకాచారమున సన్యాసినై తి ॥ అన్ని ॥ 2
వొగి నొడ్డి భాషలాడి వొడ్డివాఁడనై తిని ।
తెగి తెలుంగాడ నేర్చి తెలుఁగు వాఁడనై తి ।
అగడై శ్రీవెంకటేశ అన్నియు విడిచి నేను ।
తగు నీదాసుండ నై దాసరి నై తి ॥ అన్ని ॥ 3

అన్న. అధ్యా. 266 శ్లోకు.

విజయనగరరాజ్యప్రధానరాజధాని విజయనగరమే అయినను నరసింహరాయఁ డందు స్థిరవాసముచేయ లేదేమో ! రాజ్యసర్వస్వాక్రమణానంతరమో తత్పూర్వమో కొన్నా ళ్లాతఁడు గొప్పదుర్గమగు పెనుగొండలోఁగూడ నుండెను గాఁబోలును. అన్నమాచార్యునిఁ బెనుగొండకు రావించుకొని సంకీర్తనములు వినిపింపవేఁడెను.

అన్నమయపాడుట.

తేనెలపై తేట తిన్ననిచెఱుకు
పానకముల నేరుపఱిచిన మేలు
చక్కెరలో తీపు చల్లఁదెమ్మెరలు
చిక్కని కపురంబు జీవరత్నములు
కలయమృతంబు మ్రోఁగమ్రోఁదిచవులు
చిలుకుచుఁగవు లెల్లఁజేయెత్రిమొక్క (చూ. 33 పుట.)

నన్నమయ పాడెను. తిరుమలాచార్యుఁడుగాఁబోలును అన్నమాచార్య సంకీర్తనముల నిట్లుసన్నుతించెను.

సురలకు నరులకు సొరిది వినవిన ।
అరుదుతాళ్లపాక అన్నమయ్య పదములు ॥ పల్లవి ॥
చక్కనై చవిచూపీ జాలై తావి చల్లీ ।
నక్కజపుమాతువజ్రాలై మెఱసీని ।
నిక్కుటద్దములై మానిలువు నీడలుచూపీ ।
నక్కరతాళ్లపాక అన్నమయ్య పదములు ॥ సుర ॥ 1
పన్నినై పెంబూసీ గప్రంబై చలువ రేచీ ।
మిన్నగల ముత్యము లై మెయినిండీని ।
వెన్నబలములై మావెంటవెంటఁ దిరిగీని ।
అన్నిట తాళ్లపాకాన్నమయ్య పదములు ॥ సుర ॥ 2
నెట్టన వేదాంతములై నిత్యములై పొడచూపీ ।
పుట్టుతోనె గురువులై బోధించీని ।
గట్టి వరాలిచ్చే శ్రీవేంకటనాథుని మెప్పించీ ।
నట్టె తాళ్లపాకఅన్నమయ్య పదములు ॥ సుర ॥ 3

శేషా. వ్రాతప్రతి.

వానిని విని యానందపరవశుఁడై నరసింహరాయుఁ డాచార్యునిఁ జాల సత్కరించెను. పచ్చలకడియాలు మొదలుగా నాభరణాంబరాదులొసఁగెను. అన్నమాచార్యుల కాలముననే తాళ్లపాకవారికి అగ్రహారములు లెనో్న ఉన్నట్టున్నవి. ఏలనఁగాఁ దత్పుత్రుఁడు పెదతిరుమలయ్య చాలా అగ్రహారములను స్వామికి సమర్పించెను. అందుఁ గొన్నియేని యన్నమాచార్యుఁడు నరసింగరాయాదులవల్ల నార్జించి యుండును. అన్నమాచార్యచరిత్రలో 43 పుటలో నిట్లున్నది. "వెంకటాద్రిచెంగటను తనయగ్రహారమైతనరుచునున్న [1] మరులుంకు(?)నొకజీడిమామిడిదాన"

1 ఇది "మరువాకర" కావచ్చును. ఈ పేరియగ్రహారమును అన్నమాచార్యుల కొమారుఁడు పెదతిరుమలాచార్యుఁడు స్వామికి సమర్పించెను.

అన్నమాచార్యుఁడు రాజసముతోఁ జాల వైభవముతోఁ గొన్నాళ్లు వెలుఁగొందెను. (చూ 35 పుట).

అన్నమయశృంగారకీర్తనలు.

ఈ రాయఁడు మరల నన్నమాచార్యుని నొకనాఁడు పిలిపించి స్వామివారిపై రచించిన శృంగార సంకీర్తనములు గొన్ని పాడ వేఁడెను. అన్నమయపాడెను. (చూ పుట 56) అందుఁ:—

చెలులార వెంకటశిఖరినాయకుని
"కలికికిఁ గడగంటఁ గనుపట్టునెఱుపు
చెలువ మేగతి నుండెఁ జెప్పరే" యనిన
"నలువునఁ బ్రాణేశునాటిన చూపు
నిలువునఁ బెఱుక నూనినశోణితంబు
తలపోయఁ గాదుగాదా యన్నపదము
పలుమఱుఁ బొడించి పాడించి చొక్కినాఁ" డట.

ఆ శృంగార సంకీర్తనమిది.

నాదనామక్రియ.

యేమెుకో చిగురుటధరమున యెడనెడఁ గస్తురినిండెను।
భామిని విభునకు బ్రవాసినపత్రిక కాదుగదా ॥ పల్లవి ॥
కలికి చకోరాక్షికిఁ గడకన్నులు గెంపై తోచిన।
చెలువం బిప్పు డిదేమో చింతింపరె చెలులు।
నలువునఁ బ్రాణేశ్వరుపై నాటిన యాకొనచూపులు।
నిలువునఁ బెరుకఁగ నంటిన నెత్తురు కాదుగదా ॥ ఏమె ॥ 1
పడతికి చనుఁగవమెఱుఁగులు పైపైఁబయ్యద వెలుపల।
కడుమించిన విధమేమో కనుఁగొనరే చెలులు।

ఉడుగని వేడుకతోఁ బ్రియుఁడొ త్తిన నఖశశిరేఖలు ।
వెడలఁగ వేసవికాలపు వెన్నెల కాదుగదా ॥ ఏమొ ॥ 2
ముద్దియచెక్కుల కెలఁకుల ముత్యపుజల్లుల చేర్పుల ।
వొద్దికలాగు లివేమొ పూహింపరె చెలులు ।
గద్దరి తిరువేంకటపతి కౌఁగిటియధరామృతముల ।,
అద్దిన సురతపువేళల అందము కాదుగదా ॥ ఏమొ ॥ 3

అన్న. శృంగా. 14 తేకు.

రాజధిక్కారము.

రాయఁడు గర్వించి మైమఱచి వెంకటపతిమీఁది పదములవంటి పదములు నామీఁదఁ జెప్పు మని కోరఁగా అన్నమాచార్యుఁడు "హరి ముకుందునిఁ గొనియాడునాజిహ్వ నినుఁ గొనియాడఁగ నేర" దని చెప్పి తిరస్కరించినాఁడు. (చూ. 31 పుట.) ఇట్టికథయే తిరుమళిశై ఆళ్వార్ల చరిత్రమునను గలదు. (చూ. పరమ. ఆళ్వా 2. పుట 92.)

లలిత

తలఁగరో లోకులు తడవకురో మమ్ము ।
కలిగిన దిదెమాకాపురమూ ॥ పల్లవి ॥
నరహరిఁ గొన నానినజిహ్వ
ఒరుల నుతింపఁగ నోపదు జిహ్వ ।
మురహరుపదముల మ్రొక్కినశిరము ।
పరులవందనకుఁ బరగదుశిరము ॥ తల ॥ 1
శ్రీపతినే పూజించిన కరములు ।
చోఁపి యాచనకుఁ జొరవు కరములు ।
యేపున హరికడ కేఁగినకాళ్లు ।
పాపులయిండ్లకుఁ బాఱవుకాళ్లు ॥ తల ॥ 2

శ్రీవెంకటపతిఁ జింతించుమనసు ।
దావతి నితరముఁ దలఁచదు మనసు ।
దేవుం డతని యాధీనపు తనువు ।
తేనల నితరాధీనముగాదు ॥ తల ॥ 3

అన్న. అధ్యా. 185 జోకు.

పాడి.

పుట్టుభోగులము నేము భువి హరిదాసులము ।
నట్టనడిమిదొరలు నా కియ్యవలెనా ॥ పల్లవి ॥
పల్లకీలు నందలాలు పడివాగె తేజీలు ।
వెల్లివిరి మహాలక్ష్మి విలాసములు ।
తల్లి యాకె మగనినే ప్రియమని కొలిచేము ।
వొల్లనే మా కీసిరులు వొరులియ్యవలెనా ॥ పుట్టు ॥ 1
గ్రామములు రత్నములు గజముఖ్య వస్తువులు ।
ఆమని భూకాంతకు నంగభేదాలు ।
భామినియాకె మగని ప్రాణధారిలెంకలము ।
వోమి మాకాతఁడె యిచ్చీ వొరులయ్యవలెనా ॥ పుట్టు ॥ 2
పసగలబ్రహ్మపదవులు బ్రహ్మనిర్మితములు ।
వెస బ్రహ్మతండ్రి శ్రీవేంకటేశుండు ।
యెసఁగి యాతఁడే మమ్మునేలి యిన్నియు నిచ్చె
వొసఁగిన మా సొమ్ములు వొరులియ్య వలెనా ॥ పుట్టు ॥ 3

అన్న. అధ్యా. 316 జోకు.

శుద్ధవసంతం.

చీచీ వివేకమా చిత్తపువికారమా
యేచి హరిఁగొలునక హీనుఁడాయ జీవుఁడు ॥ పల్లవి ॥

బతికే నంటాఁ బోయి పయిఁడి వచ్చుకతన ।
పతియవసరమునఁ బ్రాణ మిచ్చీని ।
బతు కందులోన నేది పసిఁడి యొక్కఁడనుండు ।
గతి హారిఁ గొలువక కట్టువడె జీవుండు ॥ చీచీ ॥ 1

దొడ్డవాఁడ నయ్యేనని దొరలఁ గొలచి వారి ।
కడ్డము నిడుపు మొక్కఁ నతిదీనుఁడై ।
దొడ్డతన మేది యందు దొర యాడనున్నవాఁడు ।
వొడ్డి హారిఁ గొలువక వోడుపడె జీవుండు ॥ చీచీ ॥ 2

చావనేల నోవనేల సారెఁ గిందుపడనేల ।
యీవల శ్రీవెంకటేశుఁ డింట నున్నాఁడు ।
దేవుఁ డాతఁడె నేఁడు తెలిసి కొలిచెఁగాని ।
భావించ కిన్నాళ్లఁ దాఁకా భ్రమపడె జీవుండు ॥ చీచీ ॥ 3

అన్న. అధ్యా. 103 తేకు.

వరాళి.

ఎవ్వరివాఁడాఁ గాను యేమందు నిందుకు ।
నవ్వుచు నాలోని హరి ననున్నఁ గావవే ॥ పల్లవి ॥

కోపుల రాజుల నెల్ల కొలచి కొన్నాళ్లు మేను ।
చూపుడుఁ బూఁటవెట్టితి సొగిసి నేను ।
యేపున సంసారమున యిదిగాక కమ్మటాన ।
దాపుగ తొర్లుంబూఁట తగిలించుకొంటిని ॥ ఎవ్వ ॥ 1

మొదలఁ గర్మములకు మోసపోయి యీ ప్రబుకు ।
కుదువవెట్టితి నే గుతిగానకా ।
వెదకి కామునికి విషయములకు నే ।
నదివో నావయ నెల్ల నాహీవెట్టితిని ॥ ఎవ్వ ॥ 2

ఇప్పుడే శ్రీవెంకటేశ యీడేర్చి నామనసు।
కప్పిన గురుఁడు నీకు క్రయమిచ్చెను।
వొప్పించి రిందఱు బలువుఁడు చేవట్టె ననుచు।
అప్పు లెల్లఁబాసి నీసొమ్మైతి నే నయ్యా ॥ ఎవ్వ ॥ 3

అన్న. అధ్యా. 325 చూడుము.

ఆచార్యునికి సంకెల.

రాయఁడన్నమాచార్యునికి మూరురాయరగండ మని పేరుగల సంకెలవేయించి చెరసాలలోఁబెట్టించెను. "సంకెల లిడువేళఁ జంపెడు వేళ నంకిలి ఋణదాత లాఁగెడువేళ" ఇత్యాదిగా నాతఁడు సంకీర్తనము చెప్పి సంకెల విదలించుకొన్నాఁడు. (చూ. 58 పుట.)

ముఖారి.

ఆఁకటివేళల నలపైనవేళలను
తేఁకువ హరినామమే దిక్కు మఱిలేదు ॥ పల్లవి ॥
కొఱమాలి వున్నవేళ కులము చెడినవేళ।
చెఱవడి యొరులచేఁ జిక్కినవేళ।
వొఱపైన హరినామ మొక్కటే గతిగాక।
మఱచి తప్పిన నైన మఱిలేదు తెఱఁగు ॥ ఆఁక ॥
ఆపద వచ్చినవేళ నాఱడిఁ బడినవేళ।
పాపపువేళల భయపడినవేళ।
వోపినంత హరినామ మొక్కటే గతిగాక।
మాపుదాఁకాఁ బొరలిన మఱిలేదు తెఱఁగు ॥ ఆఁక ॥ 3
సంకెలఁబెట్టినవేళ చంపఁ బిలిచినవేళ।
అంకిలిగా నప్పులవా రాఁగినవేళ।

వెంకటేశు నామమే విడిపించ గతిగాక ।
మంకుబుద్ధిఁ బొరలిన మఱిలేదు తెఱఁగు ॥ ఆఁక ॥ 3

అన్న అధ్యా. 26 తేకు.

దేసాక్షి.

నీదాసులభంగములు నీవు చూతువా ।
యేదని చూచేవు నీకు నెచ్చరించవలెనా ॥ పల్లవి ॥

పాలసముద్రముమీఁదఁ బవళించి నట్టి నీకు ।
బేలలై సురలు మొఱవెట్టినయట్టు ।
వేళతో మామనవులు విన్నవించితిమి నీకు ।
యేల నిద్దిరించేవు మమ్మిట్టే రక్షించరాదా ॥ నీదాసు ॥ 1

ద్వారకానగరములో తగ నెత్త మాడే నీకు ।
బీరాన ద్రౌపది మొఱ వెట్టినయట్టు ।
ఘోరపు రాజసభలఁ గుంది విన్నవించితిమి ।
యేరీతి పరాకు నీకు నింక రక్షించరాదా ॥ నీదాసు ॥ 2

ఎనసి వైకుంఠములో నిందిరఁ గూడున్న నీకు ।
పెనఁగి గజము మొఱవెట్టినయట్టు ।
చనవుతో మాకోరిక సారె విన్నవించితిమి ।
విని శ్రీవెంకటేశుండ వేగ రక్షించరాదా ॥ నీదాసు ॥ 3

అన్న. అధ్యా. 247 తేకు.

సామంతం.

దాసవర్గముల కెల్లా దరిదాపు మీరే కాన ।
వాసికి నెక్కించరాదా వసుధలో మమ్మును ॥ పల్లవి ॥

సేనాధిపతి నీవు చేరి విన్నవించరాదా ।
శ్రీనాథునికి నేము నేసేవిన్నపము ।

అనుక భాష్యకారులు అట్టే మీరుం జేయరాదా ।
మానక విన్నపముల మామనవిచనవులు ॥ దాస ॥ 1

వేయినోళ్లభోగి నీవు విన్నపముసేయరాదా ।
వేయేసి మావిన్న పాలు విష్ణునికిని ।
అయిత మై గరుడండ అట్టే మీరుం జేయరాదా
యేయెడ విన్నపము మా కేమి వలసినాను ॥ దాస ॥ 2

దేవులమ్మ యిందిర మాదిక్కె విన్నవించరాదా ।
శ్రీవెంకటపతికి చిత్త మందను ।
ఆవేళ శేషాచలమ అట్టే మీరుం జేయరాదా ।
యీవేళ మావిన్నపము లీడేరే నింకను ॥ దాస ॥ 3

అన్న. అధ్యా 247 చేకు.

ఆచార్యుని మాహాత్మ్యమున కచ్చెరువడి నరసింగరాయఁడు శరణువేఁడి యాతనిచే ననుగృహీతుఁ డయ్యెను (చూ 39 పుట.)

రాయలకైంకర్యములు.

విజయనగరరాజ్యమున సురక్షితుఁడై నరసింగరాయఁడు 1495 దాఁక రాజ్యమేలెను. సంస్కృతమునఁ దచ్చరిత్రము సాళ్వాభ్యుదయమని రచితమయ్యెను. రాయఁడే రామాభ్యుదయమని కావ్యము రచించెను. వీరన యీతనిని శ్రీవెంకటాద్రినాథ దయావర్ధితరాజ్యుఁడని రత్నాంశుమ త్కాంచీవెంకట కాళహ స్తి నగరీకళ్యాణసౌధాంచల ప్రాంచచ్ఛాశనుఁడనీ తాను గృతిచేసిన జైమిని భారతమున వర్ణించినాఁడు.

శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి కీతఁడనేకోత్సవ విశేషములు నై వేద్యవిశేషములు, ఆభరణవిశేషములు, ప్రాకారమండప సోపానాది నిర్మాణవిశేషములు ధనవ్యయముతో వెలయించినాఁడు. వానిని గూర్చి

శాసనములు పదునాలు గున్నవి. స్వామి కైంకర్యపరాయణులై కొండ మీఁదఁ ప్రఖ్యాతి గాంచియున్న కందాళ రామానుజ జియ్యంగారి కేతడు శిష్యుఁ డయ్యెను. పై కైంకర్యములు స్వామికిఁ గావించుటలో నన్నమాచార్యులయు నా జియ్యంగార్లయు నుపదేశముల నాతఁడు పాటించు చుండవచ్చును.

నాఁటియన్నమయ.


ఆనాళ్ళలో నన్నమాచార్యుఁడు తనయగ్రహారములలోను దాళ్ళపాకలోను గొంతకాలము వసించుచువచ్చినను దిగువ తిరుపతిలోను గొండమీఁద స్వామిసన్నిధిని నెక్కువకాలము గడపుచువచ్చెను. ఆ చోట్ల గృహాదివసతు లాతనికాలమునసే యేర్పడెను. ఆతని కుమారుని నాళ్లలోఁ గొండమీఁదను దిగువతిరుపతిలోను దమగృహములముందు మండపముల గట్టించి యక్కడి స్వామిని వేంచేపు చేయించి యుత్సవాదులు జరపించుట సాగెను.

గుండక్రియ.


కోటికిం బడగదొత్తి కొంకనేల ।
యీటులేని పదమెక్కి ఇంకనేల చింత ॥ పల్లవి ॥

పెట్టినది నొసలను పెద్ద పెద్ద తిరుమణి ।
కట్టినది మొలఁ జిన్న కౌపీనము ।
పట్టినది శ్రీహరిపాదపద్మమూలము ।
యెట్టయినా మాకుమేలె యింకనేలచింత ॥ కోటి ॥

చిక్కినాలో నైనది శ్రీవైష్ణవధర్మము ।
తొక్కినది భవముల తుది పదము ।
యెక్కినది హరిభక్తి యిది పట్టపేనుఁగు ।
యెక్కువ కెక్కువేకాక యింకనేల చింత ॥ కోటి ॥



కొండపై తాళ్లపాకవారి యిల్లు



చింత చెట్టు

చిత్తములో నిండినది శ్రీపతిరూపము।
హత్తినది వైరాగ్య మాత్మధనము।
యెత్తలం జూచిన మాకు నిదివో శ్రీవేంకటేశుం।
డొత్తి మముఁ గావఁగాను యింకనేల చింత ॥ కోటి ॥ 8

అన్న. అధ్యా. 307 చేకు.

కొండకుఁబయనము.

అన్నమాచార్యుఁడు పెనుగొండ (రాయలయాస్థాని) నో తాళ్ల పాకనో వీడి స్వామిని దర్శింప రాఁగోరి చెప్పిననంకీర్తనము:—

లలిత.

రామ కృష్ణ నీవు నందె రాజ్యమేలుచుండుదువు।
యేమి సేసే వికుడ నీయిరవుకే పదవే ॥ పల్లవి ॥

లంక విభీషణునుంచ లక్ష్మణుని నంపినట్లు।
అంకె సుగ్రీవుఁ గిష్కింధ కంపినయట్లు।
వంకకు సంజీవి దేను వాయుజుని నంపినట్లు।
వెంకటాద్రి పొంతనుండ వేగ మమ్ము నంపవే ॥ రామ ॥ 1

ఘనకిరీటము దేను గరుడని నంపినట్లు।
అనుఁగుఁ గపులనిండ్ల కంపినట్లు।
వొనర గోపికలొద్ద కుద్ధవుని నంపినట్లు।
ననుపు శేషాద్రి నుండ ననున్ను నంపవే ॥ రామ ॥ 2

పెండిలికిఁ బరుషలఁ బిలువఁగ నంపినట్లు।
అండనె ముందరఁ గంత కంపినయట్లు।
వెండియు శ్రీవెంకటేశ వెంటవచ్చి మరలితి।
వుండుచోటనుండి ననున్ను వూడిగాన కంపవే ॥ రామ ॥ 3

అన్న. అధ్యా. 275 చేకు.

అన్నలజోల.

అన్నమాచార్యుఁడు శృంగారమంజరి[1] యనుమంజరీచ్ఛందోమయరచనను భాషచే భావముచే శృంగారసుందరమైనదానిని శ్రీవెంకటేశ్వరస్వామివారిపై రచింపఁగాఁజిత్తగించి స్వామి యన్నమాచార్యు నిట్లను గ్రహించెను. (చూ. పుట. 41.)

శృంగారమంజరిఁ జేసి శేషాద్రి
శృంగవాసునకు నర్పించి యిచ్చుటయు
నాడుచుఁ బతకమాకన్నల జోల
పాడఁగ నాఁడెల్లఁ బసిబిడ్డనైతి
నాకృష్ణమాచార్యు నధ్యాత్మవినుతి
రాకఁ గొన్నాళ్లు విరక్తుండనైతి
జగతి నీశృంగార సంకీర్తనముల
కగపడి మంచిప్రాయపువాఁడ నయితి
ననివెంకటేశ్వరుఁ డన్నమాచార్యుఁ
గనుఁగొని వాక్రుచ్చి గారవించుటయు

పైగ్రంథభాగమునఁ దొలుత పతకమాకన్నలజోల తర్వాత కృష్ణమాచార్యునధ్యాత్మవినుతి కలవు. కృష్ణమాచార్యుఁడు కాకతీయ ప్రతాపరుద్రుని నాఁటివాఁడు. కాన యాతని వినుతికి ముందు గల పతకమా కన్నలజోల యంత కింకను ప్రాచీనము కాఁబోలును. అది యెట్టిదో యెక్కఁడేని కలదేమో తెలియఁ జాలకున్నాను. వాక్యము సరిగానున్నదో లేదో కూడఁ దెలియదు. పతకమాక ఊరిపేరేమో! అది పతకమాకో లేక పతకమూరో పొతకమూరో ఇంకేదో ఆయూరివాఁడయిన అన్నలు అనుగేయకవి జోలపాట రచించి యాడుచు నొండె

1 ముద్రితము. తాళ్లపాకరచనలు 1 వాల్యుం.

స్వామి బాలుఁడై యాడఁగానొండెఁబాడెవాఁడని యర్థముకాఁబోలును. పయిపతకమాకయన్నలజోల సుప్రఖ్యాతమయితాళ్ళపాకవారు మెచ్చిన దయి యుండును.

రాగిజెకులలో అన్నమాచార్యుఁడు రచించినవే యనేకములు జోలలున్నవి. వేలకొలఁదిగా నున్నయాశృంగారసంకీర్తన లెల్ల నిఁక సుపరిశోధితములు ముద్రితములును గావలసియున్నవి.

అన్నమయజోల.

ఇటీవల నొక జోలపాటను లోకమున వ్యాపించిన దానిని నన్నమాచార్యుని పేరనుండుట గుర్తించితిని.[1]

రాగం. అటతాళం.

జో వచ్యుతానంద జోజో ముకుంద।
రావె పరమానంద రామగోవింద ॥ జో ॥

❖ ❖ ❖

అంగజునిగన్నమాయన్న యిటు రారా।
బంగారుగిన్నెలోఁ బాలు పోసేరా।
దొంగ నీవనిసతులు పొంగుచున్నారా।
ముంగిట నాడరా మోహనాకారా ॥ జో ॥ 1

❖ ❖ ❖

గోవర్ధనం బెల్ల గొడుగుగాఁ బట్టి।
కావరమ్మున నున్నకంసుఁ బడగొట్టి।
నీవు మధురాపురము నేలఁ జేపట్టి।
తీవితో నేలిన దేవకిపట్టి ॥ జో ॥ 2

---

1 శ్రీవిస్సా అప్పారావుగారి యింట వారి పూర్వులువ్రాసి యుంచుకొన్న మంచి సంకీర్తనములసంచయములోనిది. చిరంజీవి తి. కోదండరామయ్య ఆంధ్ర 8-9-48 వార పత్రికలోఁ బ్రకటించెను.

అంగుగాఁ దాళ్లపాకాన్నయ్య చాల ।
శృంగారరచనగాఁ జెప్పె నీజోల ।
సంగతిగ సకలసంపదల నీవేళ ।
మంగళము తిరుపట్ల మదనగోపాల ॥ జో ॥ 3

ఈ జోలలో అన్నమాచార్యుని పేరున్నది గాని యది తిరుపట్ల బాలగోపాలదేవునిముద్రతో మాత్రమే యున్నది. నేను ముప్పదేండ్లకుఁ బూర్వము తంజావూరిలై బ్రిరినుండి ఈజోల కొన్నిచరణములు వ్రాసి యుంచుకొనుట నిటీవలఁ జూచితిని. అది వేఱుతీరుగానున్నట్టున్నది. అందీ చరణమున్నది:—

అలిగి తృణావర్తు నవనిఁ గూల్చితివి ।
బలిమిమ్రోఁ బూతనఁ బట్టి పీల్చితివి ।
చెలఁగి శకటాసురునిఁ జేరి డొల్చితివి ।
తలఁచి మద్దులు రెండు ధరణి వ్రాల్చితివి ॥

అన్నమయ శ్రీవెంకటేశ్వరస్వామి మీఁదనే కాక యింక ననేకపుణ్యక్షేత్రములలోని దేవతలమీఁదఁగూడ సంకీర్తనములు రచించినాఁడు. ఆసంకీర్తనములలోఁ బెక్కింట నాయాక్షేత్రములదేవతలపేర్లతో నభేదము గల్పించి తుదిచరణమున శ్రీతిరుపతివెంకటేశ్వరస్వామి నామముద్రికను నెట్టుకొల్పుచుండును. ఈజోలలో స్వామినామముద్ర లేదు. ఇది యిక్కడి రాగిరేకులలో నున్నదో లేదో.

అన్నమయలాలి.

తంజావూరిపుస్తకశాలనుండి యిటీవలఁ గొన్ని తాళ్లపాకసంకీర్తనములు వ్రాయించి తెప్పించితిమి. అందు మీఁదిజోలవంటి దొకలాలికలదు. దానఁగూడ గండవరపు బాలగోపాలుని నామాంక మున్నదిగాని శ్రీవెంకటేశ్వరస్వామినామాంకము గానరాదు. అన్నమయపేరందు లేకపోయినను గండవరము తాళ్లపాకవారికిఁ జెల్లుఁబువచ్చినగ్రామమని తెలియుటచేఁ దమయూరిస్వామి మీఁద నన్నమాచార్యుఁడో తత్పుత్రి పెత్తుర్తిలో దానిని రచించి యుందురను కొంటిని. అదియిది:—

శ్రీరాగం, జంపెతాళం

లా లనుచు నూచేరు లలన లిరుగడల ।
బాల గండవరగోపాల నినుఁ జాల ॥ పల్లవి ॥

ఉదుటుగుబ్బలసరము లుయ్యాల లూఁగ ।
పదరి కంకణరవము బహుగతుల మ్రోఁగ ।
వొదిఁగి చెంపలకొప్పు లొక్కింత వీఁగ ।
ముదురుచెమటల నళికములు తొప్పఁదోఁగ ॥ లాలి ॥

సొలపు తేలిగన్నుఁగవచూపు లిరువంక ।
మలయురవళులకుఁ బలునూఁగును బెళంక ।
కొలఁదికోవిలగములు క్రోలుమదనాంక ।
ములఁ గ్రేణిసేయు రవములు వడిఁ దలంక ॥ లాలి ॥ 2

సరసపదములు జంగచాపుచేఁ బాయ ।
గురులీల మీఁగాళ్లఁ గుచ్చెళ్లు రాయ ।
కరమూలములకాంతి కడుఁజాయఁ జేయ ।
సరస నురుకుసుమవాసన లెదురు డాయ ॥ లాలి ॥ 3

కొలఁది నునుమేను లతకూన లసియాడ ।
మెలఁకువతో నొకరొకరి మెచ్చి సరిగూడ ।
తల లూఁచి చొక్కి చిత్తరుబొమ్మ లాడ ।
అలరి యెల్లరు మోహనాకృతులు చూడ ॥ లాలి ॥ 4

లలితతాంబూలరసకలితంబు లైన ।
తళుకుదంతములు కెంపులగుంపులీన ।
మొలక వెన్నెలడాలు ముసురుకొనితోన ।
చెలఁగి సెలవుల ముద్దుచిఱునవ్వులాన ॥ లాలి ॥ 5

మలయమారుతగతులు మాటికిఁ జెలంగ।
పలుకుఁగపురపుతావి పైపై మెలంగ।
బలుగానలహరి యింపుల రాల్గరంగ।
బలసి వినునారిచెవి బడలిక దొలంగ ॥ లాలి॥ 6

లలనాజనాపాంగలలితసుమచాప।
జలజలోచనదేవ సద్గుణకలాప।
తలఁపులోపలమెలఁగు తత్త్వప్రదీప।
భళిర గండవరేణ్య పరమాత్మరూప ॥ లాలి ॥ 7

అన్నమయమహిమలు.

మండెమురాజనామక నరసింహదండనేత్రు (శ్రీ?) నకిష్టధనబల స్ఫూర్తినిత్యాదివాక్యములకు (చూ 43 పుట.) స్పష్టముగా నర్థమెఱుఁగరాదు. మండెమురాయఁడన్నపేరు మండెమ్రాఁ మమున వెలసిన నరసింహస్వామికిఁ గలదు. చండనేత్రుఁడనియో? దండనేత్రుఁడనియో? దండనేతృఁడని దిట్టి దండనాథుఁడని యుముగుదుర్చు కొనఁగా నాతఁడు సాళువనరసింహరాయని విద్యానగర సామ్రాజ్యలాభమునకుఁ జాలఁ దోడుపడినవాఁడును, నరసింగరాయని తర్వాత నిమ్మడినరసింహరాయఁడను తత్పుత్త్రుఁడు పేరి కల్పకాలము రాజుగా నున్నను విద్యానగర సామ్రాజ్యము నాక్రమించుకొన్నవాఁడును నగు నరసింహదండనాథుఁడు కాఁగలఁడు. అన్నమాచార్యు నగ్రహారము మరులుంకు (మరువాకరై?) ఆదండను థున కిష్టమగు ధనబలస్ఫూర్తి కలది గాఁబోలును. (చూ 43 పుట.) అగ్రహారమునఁగల జీడికంపు పుల్లమామిడి పండ్లను స్వామికి నివేదనచేసి తా నారగింపఁగా నన్నమాచార్యునకుఁ బండ్లు పులిసెను. అపచారము జేసినంప స్వామినివేడి దానిని దియ్యమామిడిని జేయ నర్థింపఁగా స్వామియనుగ్రహమున నది తియ్యమామిడియయ్యెను. ఈవిషయము నీ యన్నమాచార్యచరిత్రమేకాక పెదతిరుమలాచార్యునిఁ గూర్చియున్న సంకీర్తనము కూడ నిరూపించు చున్నది.

(రాగము పేరు లేదు)

కరము జోడిపులును గలిగిన మామిడి కరముసోకిన యంతనే।
నరవిఁ జక్కఁరవలెఁజవిగలిగించువాని చననరిసుతుఁడితఁడే ॥పల్లవి॥

వేఁకరి మండెముకోట వెళ్లతా విచ్చనవిడిరాఁగా వొక।
వీఁకతో నేసిన కత్తి తునుకలాయ వెన్ను సోకినయంతనే।
ఆకాలమునాఁడు రాతినాతిఁ జేసె అతడేపో యీతఁడు।
వాకుచ్చి పొగడరో ఘనపుణ్యము తాళపాకతిరుమలయ్యను ॥ కర ॥ 1

గుములుగూడి యలుఁగులుతిరుగఁ బాతిచుట్టుకొన్నకురువదోవనతఁడు।
కమలనయనునిఁదలఁచినమాత్రాన కకపికలై పాఱెను।
అమరఁబొంచాలికి వలువ లొసఁగి నతిఁడై వోయీతఁడు।
ప్రమదముతోడుత పేరుకొనరే తాళపాకతిరుమలయ్యను ॥ కర ॥ 2

దేవుఁ డొక కన్నుదయచేసి తనవద్దికి నంపిన నతఁడు।
పావనుఁ డితఁడు తానొక్కకన్నిచ్చె పరుషలు చూడఁగా।
శ్రీవెంకటప్పని సేవచేయఁగోరి చేకొన్నతను వితఁడు।
భావించి పొగడరో భాగ్యముగల తాళపాకతిరుమలయ్యను ॥ కర ॥ 3

శేషాచార్యులవారి వ్రాతప్రతి.

ఈ సంకీర్తనమున, శ్రీ. శ్రీ. చరణముల విషయములు పెదతిరుమలాచార్యునికి సంబంధించినవి. ప్రజ లన్నమయ మాహాత్మ్యమును వశ్యాక్షరాను డెలిసికొని యేవేవో యర్థించి వెంటాడసాగిరి.

ఆవార్తవిని జను లరు దంది కొనుచు
వావిరి నొడి వళావళికి గాఁ బెగడి
చెలువొందు నా గురుశ్రీపాదరక్ష
తలనిడి తమయాపదల వీడుకొనిరి
అమాయికప్రజల య్యా యలజడికి జడిసి చేసినసంకీర్తనము:—

ముఖారి.

పరమాత్మ నిన్నుఁ గొల్చి బ్రదికేము।
నిరసపు జాలిఁ జిక్కి వెతఁబడ నోపము ॥ పల్లవి ॥

మగఁడు విడిచినా మామ విడువని యట్లు।
నగినా మనసు రోసినా లోకులు మానరు।
తగిలేరు పొగిలేరు దైన్యమే చూపేరు।
మొగ మోటలను నేను మోసపోవ నోపను ॥ పర ॥ 1

పొసఁగ దేవుఁ డిచ్చినా పూజరి వరమీఁడు।
విసిగి నేవిడిచినా విడువఁడువరు లోకులు।
కొనరేరు ముసరేరు కోరిక దీర్చుమనేరు।
పసలేని పనులకు బడలనే నోపను ॥ పర ॥ 2

నుడుగుట దప్పినా నోముఫల మిచ్చినట్లు।
కడఁగి వేఁడుకొన్నాఁ గానిమ్మనరు లోకులు।
తడవేరు తగిలేరు తామె శ్రీవెంకటేశ।
బుడిబుడి సంగాతాలఁ బొరల నే నోపను ॥ పర ॥ 3

అన్న. అధ్యా. 232 తేకు.

అన్నమాచార్య పురందరదాసులు.

కర్ణాట భాషలో వేలకొలఁది సంకీర్తనముల రచించి మహానుభావుఁడని ప్రఖ్యాతి గాంచిన శ్రీపురందరదాసుఁ డన్నమాచార్యుని హర్షింప వచ్చి యతని సంకీర్తనములు విని తనిసి నీవు శ్రీవెంకటేశ్వరుని యవతారమవేయని సన్నుతింపఁగా నన్నమాచార్యుఁడు పురందరదాసుని సంకీర్తనములు విని తనిసి నీవు శ్రీపాండురంగవిట్ఠలుని యవతారమవే యని సన్నుతించెనట. (చూ. 44, పుట.) పురందరదాసులవారు

శ్రీవ్యాస తీర్థులవారి శిష్యులని ప్రతీతి. వ్యాసతీర్థులవారు సాళ్వనర సింగరాయనికాలమునఁ గూడఁ గలరు. శ్రీకృష్ణరాయలకు వారు గురువులు. వయసున చిన్నవారయినను వ్యాసతీర్థులను సన్యాసాశ్రమ స్వీకారముచే గురువర్యులనుగాఁ బురందరదాసులవారు పూజించియుం దురు. అన్నమాచార్యుని వార్ధకమునఁ బురందరదాసులవారు చాలఁ జిన్నవారై దర్శించి యుందురు. పురందరదాసుల వారన్నమార్యుల సంకీర్తనముల ననుకరించి సంకీర్తనముల రచించిరి. మచ్చునకొక్కటి:—

మాళవిరాగం.

శరణుశరణు సురేంద్ర నన్నుత శరణు శ్రీసతివల్లభా ।
శరణురాక్షసగర్వ సంహర శరణు వెంకటనాయకా ॥ పల్లవి ॥
కమల ధరుఁడును కమలమిత్రుఁడు కమలశత్రుఁడు పుత్రుఁడు ।
క్రమముతో మీకొలువు కిప్పుడు కాచినా రెచ్చరికయా ॥ శర ॥
అనిమిషేంద్రులు మునులు దిక్పతు లమర కిన్నర సిద్ధులు ।
ఘనతతో రంభాదికాంతలు కాచినా రెచ్చరికయా ॥ శర ॥
ఎన్నఁగల ప్రహ్లాదముఖ్యులు నిన్నుఁ గొలువఁగ వచ్చిరీ ।
విన్నపము వినవయ్య తిరుపతి వెంకటాచలనాయకా ॥ ॥ శర ॥

భజనపద్ధతిలో అన్నమార్యునిదిగా నాఁటనుండి నేఁటిదాఁక సాగుచున్నయీ పై సంకీర్తమును జదివి పురందరదాసుగారి యీక్రింది సంకీర్తనమును గూడఁ జదువుఁడు.

మాళవి రాగం

శరణు శరణు సురేంద్ర వందిత శరణు శ్రీపతిసేవిత ।
శరణు పార్వతితనయ మారుతి శరణు సిద్ధివినాయక ॥ పల్లవి ॥
నిటలనేత్రన దేవిసుతనె నాగభూషణప్రియనె ।
తటిల్లతాంకిత కోమలాంగనె కర్ణకుండల ధారనె ।। ॥ శర ॥

బటువుము త్తిన పదకహారనె బొహు హ స్తచతుష్కనె।
ఇట్టితొడగియు హేమకంకణ పాశఅంకుశ ధారనె ॥ శర ॥
కుక్షియొళు మహాలంబోదరనె ఇక్షుచాప గెలిదనె।
పక్షివాహన నాద పురందరవిట్ఠలన నిజదాసనె ॥ శర ॥

అన్నమాచార్యులవారి సంకీర్తనచ్ఛాయనే పురందరదాసులవారి కీర్తన మున్నది.

సంకీర్తన సంఖ్య.

అన్నమాచార్యుఁడు యోగవై రాగ్య శృంగార మార్గములలో ముప్పదిరెండువేల సంకీర్తనములఁ జెప్పెనని కలదు. (చూ. 45 పుట.) ఆతఁడు తన పదునాఱేండ్లవయసున నుపక్రమించి దివ్యధామ మందుదాఁక దినమున కొక సంకీర్తనము చొప్పున సంకీర్తనములు రచించినట్లున్నది.[1] అట్లు లెక్కింపగా నించుమించుగా నిర్వదిమూఁడువేల సంకీర్తనలు లెక్కకు వచ్చును. ఇందు ముప్పదిరెండువేల సంకీర్తనములు రచించినట్లున్నది. "పరమతంత్రమ్ములిర్వదిరెండువేలు" అనియుండవలెనో. కానిచో ఆరాగిరేకు మీఁదివాక్యమునకుఁ బ్రతిదినము నొక్కదానికిఁ దక్కువ కానీక సంకీర్తనములు రచించుచుండెనని యర్థము చెప్పికొనవలెనో. రెండవతీరను కొందుమేని ముప్పదిరెండువేల సంకీర్తనములు రచించెననుట సంగతమే. రచించిన యీ సంకీర్తనము లెల్ల రాగిరేకుల కెక్కనే లేదో? ఎక్కినను నిప్పుడు మనకు దొరకలేదో? తిరుపతిదేవస్థానమునఁ గాక అహోబలమునకుఁ గొన్ని రేకులు చేరి యున్నట్లు తెలియుచున్నదిగదా. ఇంక నెన్ని యెప్పు డెక్కడికిఁ జేరినవో? క్రీ 1560 ప్రాంతములదాఁక సంకీర్తనములను రాగిరేకుల

1 (చూ) అన్నమాచార్యుల శృంగార సంకీర్తనముల మొదటి రేకు. అధ్యాత్మ సంకీర్తనముల మొదటి రేకు.

మీఁదఁ జెక్కించుట జరగినట్లున్నది. విద్యానగర విప్లవముమూలమున దక్కినవానిఁ జెక్కించుట సాగక తాళపత్రములమీఁదనే యుంపఁగా కాలవశమున నవియుఁ జెడియుండును. 1560 క్రీ పూర్వమే కొన్ని సంకీర్తనములు తంజావూరికిఁ జేరియుండును. అక్కడఁ గలసంకీర్తనములన్నియుఁ దిరుపతిరాగిచేకులమీఁద నున్నవో లేవో? శేషాచార్యులవారి తాళపత్రప్రతిలోనిసంకీర్తనములు గూడ నన్నియు రాగిచేకులమీఁది కెక్కినవో లేవో? పెదతిరుమలాచార్యుఁడుగూడ దినమున కొకసంకీర్తనముచొప్పునఁ దండ్రియూనతిని రచించెను. అవికొన్ని వేలుండవలెనుగదా! కానరావు.

ద్విపదరామాయణము.

అన్నమాచారుఁడు ద్విపదముగా నవముగా రామాయణమును గూడ రచించెనట. ద్విపదరచనమంతకు ముందింకొకటి కలదని సూచించుటకు నవముగా ననుట. ఈతని రామాయణరచనము నేఁడు గానరాదు కాని రామాయణకథాప్రసక్తములు సంకీర్తనము లనేకము

---

1 తిరుపతి దేవస్థానమునగల రాగిచేకులలో నన్నమాచార్యుల రచనములనుకొనఁదగినవి యించుమించుగా రెండువేలుండును. అన్నమాచార్యునిసంకీర్తనముల తొలిచేకున నామాంకముగలిగి ఒకటి, రెండు, మూఁడు, నాలుగు, ఇత్యాది క్రమసంఖ్యాంకములతో చేకుల యడ్డము నిడుపుల సమపరిమాణముతో నున్న చేకుల సంఖ్యను, ఇంచుమించుగా చేకున కాఱు పాటుల చొప్పుననున్న పాటులసంఖ్యను, బరిగణించి యీమొత్తము గుర్తింపఁగల్గితిమి. అట్లే తొలిచేకుపై పెదతిరుమలాచార్యుల నామాంకముతో 1, 2, 3, సంఖ్యాక్రమముగలచేకులను వానియడ్డము నిడువుల్లో ల్ల పృథక్త్వమును గమనించి పెదతిరుమలాచార్యుల సంకీర్తనములసంఖ్యను, చిన్నతిరుమలాచార్యుల సంకీర్తనములసంఖ్యను గుర్తింపఁగల్గితిమి.

కాని, యన్నమాచార్యులచేకులని కొల్లలపరిమాణము, సంఖ్యానుపూర్వ్యముగల చేకులలోఁగూడఁ గొన్ని యన్నమాచార్యప్రసక్తములు తత్పుత్రుఁడో పౌత్రుఁడో రచించినవికూడఁ గలసెఁగాఁ బోలునని కొన్నిసంకీర్తనములలోని విషయములఁబట్టి సందేహింప నవకాశముకలిగినది.

లున్నవి. రాగిజేకులమీఁద నన్నమాచార్యుల సంకీర్తనములను శృంగార మంజరిని మాత్రమే తత్పుత్రుఁడు పెదతిరుమలాచార్యుఁడు చెక్కించెను గాఁబోలును.

వెంకటాచలమాహాత్మ్యము.

సంస్కృతభాషలో శ్రీవెంకటాచలమహాత్మ్యము నన్నమాచార్యుఁడు రచించెను. (చూ. 46 పుట) వరాహపురాణాదులలో నిదిగా సంఘటితమయి పదునేడు పదునెనిమిది శతాబ్దముల పిదప తెల్లు పరివర్తనము పడసి ప్రాచీనతాళపత్రిప్రతులు గలిగి యిప్పుడు నాగ రాంధ్రాక్షరములలో ముద్రితమై వ్యాప్తిగాంచియున్న వేంకటాచల మాహాత్మ్యము నాఁడు తాళ్లపాకయన్నమాచార్యుఁడు రచించినది యయినను గావచ్చును. అష్టాదశపురాణములలోఁ జేరినవిగాఁ గాన వచ్చుస్థలమాహాత్మ్యముల నన్నింటిని సమకూర్చి గ్రంథసంఖ్యను గణించినచో నష్టాదశపురాణములకుఁ బ్రాచీనులే పరిగణించిన గ్రంథసంఖ్య కంటె నీ స్థలమాహాత్మ్యముల గ్రంథసంఖ్య చాల మించిపోఁగలదు. వ్రాత ప్రతులుగలిగి పురాణక్రమ నిర్వచనమునఁ జెప్పఁబడిన యీను ప్రూర్వికలిగి యనేకస్థలములం దుపలభ్యమానము లగుటచే ముద్రితములయిన యష్టా దశపురాణములలో నాయాస్థలపురాణములు నాటికిఁ దొంబదితొమ్మిది వఁతులు గానవచ్చుటలేదు. పురాణపు ముద్రాపకులు కొన్నిస్థల పురాణములను నేఁటిపురాణముద్రణములందుఁ జేర్చుటయు జరగకపో లేదు. అది యొక మహా త్తరచర్చ. అధ్యాయసంఖ్యలు, పురాణముల పేళ్లు ఉన్నను నేటిస్థలపురాణము లెల్ల నాయాపురాణములలో దొలుత రచితములు గావనుట ప్రఖ్యాతసత్యార్థము. ఇంచుమించుగా నిట్టిస్థల మహాత్మ్యములు పదుమూఁడు పదునాల్లు శతాబ్దములనుండి నిన్నటినేఁటి దాఁకఁగూడ నుప్పతిల్లుచునేయున్నవి. కాన అన్నమాచార్యుఁడురచించి నాఁడన్న వేంకటాచలమహాత్మ్యమిప్పుడు ప్రఖ్యాతముగానున్న వేంకటా

చలమాహాత్మ్యము కావచ్చుననుట విడ్డూరపడవలసిన విషయముకాదు. అతఁ డేదో సంస్కృతము ననువరించి తెల్గున స్థలమాహాత్మ్యము రచించె ననఁ గాదు. "దివ్యభాష। నావేంకటాద్రిమాహాత్మ్య మంతయును। రచించె" ననికదు. జియ్యర్ రామానుజయ్యంగా రనువారు క్రీ. 1491 నాఁడు (అప్పటికన్నమాచార్యుఁడఱువదియేడేండ్లవయసువాఁడు) తాను విన్నపముచేసిన తిరువేంకటాచలమాహాత్మ్యమునకు శ్రీ స్వామివారి స్వీకారముచిత్తగించి ఆలకింప ననుగ్రహించునట్లు చేయుటకును, గొన్ని యుత్సవములు జరుపుటకును ఉభయముగాఁ గొంత ద్రవ్య మొసఁగి స్థానాధిపతులచే శిలాశాసనము చెక్కించుకొన్నారు.[1] ఆ రామానుజ జియంగారు కవీశ్వరుఁడయిన యన్నమాచార్యునిచే వేంకటాద్రిమాహాత్మ్యమును రచింపించి తననమర్పణముగా స్వామిసన్నిధిని విన్నపంబొరి యుండవచ్చును. పెదతిరుమలాచార్యుఁడు స్వామిసన్నిధిని వేంకటాచల మాహాత్మ్యమును బఠించుటకుఁగాను అనఁతాచార్య లనువారికిఁ గొంత జీవిక యేర్పఱిచెనట. అది పితృదేవరచితమన్న యభిమానముచేఁ జేసిన దయినఁ గావచ్చును. అంతకుఁబూర్వమే యీస్థలమాహాత్మ్యనముచ్చ యము కలదని నిరూపింపఁగల సాధనములు గానరా నంతవఱకు నిది యన్నమాచార్య రచితమని తలఁచుట యసంగతముగాదు. ఇప్పుడున్న పురాణములలోని వేంకటాచలమాహాత్మ్య భాగములు వేర్వేఱు రచనము లను కొన్నచో నందుఁగొన్ని యయినను సీతని రచనములు గావచ్చును.

వరాహబ్రహ్మాండములలో వేంకటేశ్వర విషయ మున్న ట్లీక్రింది నంకీ ర్తనమున నన్నమాచార్యుఁడో పెదతిరుమలాచార్యుఁడో చెప్పినాఁడు.

---

1 మాతిరుపతి శిలాశాసనముల వాల్యూం II సెం 85 శాసనము.

బొ॥


శ్రీవే కటేశు డు శ్రీసా యు నితఁడె।
పావనపు వైకుంఠపతియును నితఁడె॥ పల్లవి॥
భాగవతములోఁ జెప్పె బలరాము తీర్థయాత్ర।
నాగమో క్తమైన దైవత మాతం డితఁడె।
బాగుగా బ్రహ్మాండ పురాణసంస్తుతుఁడితఁడె।
యోగమై వామనపు రూపాయ కుడైన మితఁడె॥ శ్రీవేంక॥ 1
వెలయ సప్తఋషులు వెనకి ప్రదక్షణము।
లలరఁ జేసినదేవుఁ డాతఁ డితఁడె।
నెలవై కోనేటిపొంత నిత్యము గుమారస్వామి।
కలిమిఁ దపమునేసి కన్నదేవుఁ డితండె॥ శ్రీవేంక॥ 2
యెక్కువై బ్రహ్మాదులు నెప్పుడు నింద్రాదులు।
తక్కక కొలిచియున్న తత్వ మితఁడె।
చక్క నారదాదుల సంకీర్తనకుఁ జొక్కి।
నిక్కిన శ్రీవేంకటాద్రి నిలయుఁడు నితఁడె॥ శ్రీవేంక॥ 3

అన్న. అధ్యా. 87 చేకు.


నేటి వేంకటాచలమాహాత్మ్య కథలు సంకీర్తనములలో నంతగాఁ గానరాకున్నవి. కొన్ని స్థానికదేశీగాథ లున్నవి. (చూ. 25 వీథికపుట.)

ఇతర గ్రంథములు.

అన్నమాచార్యుఁడు పండ్రెండు శతకములు రచించెనట. సకల భాషలందు ప్రతిలేని నానాప్రబంధములు రచించెనట. అన్నమాచార్యుని వేంకటేశ్వర శతక మొకటి నేను ప్రకటించిన ప్రబంధరత్నావళిలో నుదాహృతమయ్యది, దేవస్థానపు రాగిచేఁతలలోఁ గానరాదు.



ಪುಷ್ಪಗಿರಿಯ ಸ್ತೂಪ.



సంకీర్తనభండారము

అలమేల్మంగాంబమీఁద నీతఁడురచించిన శతక మిదే (చూ. పీఠిక 16 పు.) మతిమిగిలిన పదిశతకములు నేయే వేల్పులమీఁద రచితము లయ్యునో వాని పేళ్లేమో తెలియరాదు. ఇవిగాక యన్నమాచార్యుని పౌత్రుఁడు చిన తిరుమలాచార్యుఁడు సంకీర్తనలక్షణమునఁ దనతాత యన్నమాచార్యుఁడు సంస్కృతమున సంకీర్తనలక్షణము రచించినట్టును దానికిఁ దనతండ్రి పెదతిరుమలాచార్యుఁడు వ్యాఖ్య చెప్పినట్లును వాని ననుసరించి తాను తెలుఁగు రచనచేసినట్టును జెప్పుకొన్నాఁడు. ఆసంస్కృత సంకీర్తన లక్షణమును గానరాదు.

అన్నమాచార్యవిగ్రహము.

సంకీర్తనభండారమనీ తాళ్లపాకవారి యర అనీ, పేరొక్కనఁబడు చుండుకొట్టు సరిగా భావ్యకారులసన్నిధికిఁ బ్రక్కగా నున్నది. స్వామి దర్శనము చేయువారు బంగారువాకిటికడ నిలిచి ముందుచూచిన స్వామి దివ్యవిగ్రహమును గుఁచేతి ప్రక్కకేసి చూచిన భావ్యకారుల విగ్రహ మును గానఁగల్లుదురు. భావ్యకారులతోపాటు దర్శనీయులుగా నన్నమా చార్యులవిగ్రహము సంకీర్తనభండారము ద్వారమునెడమప్రక్క నున్నది. ఆద్వారమునకుఁ గుడిప్రక్కను పెదతిరుమలాచార్యుల విగ్రహమును గాననగును. బంగారువాకిలిదగ్గఱనుండి ఒకఁకంట స్వామిని ఇంకొకకంట భావ్యకారులను (చిదంబరమున కనకసభాపతిని, వగదరాజులను దర్శించు నట్లే) అన్నమాచార్యుని తత్పుత్రునిగూడ దర్శింపనగును. సరిగా నీయ ర్థమును నిరూపించునది గాఁ జినతిరుమలాచార్యుఁడుగాఁబోలును రచించిన సంకీర్తనము లున్నవి.

దేవగాంధారి.

అతిమతిఁ జూడఁబోతే నజ్ఞాని నేను ।
మతుఁగు సాచ్చితి మీకు మనిలో నారాయణా ॥ పల్లవి ॥

నిన్ను ధ్యానముచేసీ నిచ్చఁ దాళ్ళపాక ।
అన్నమయ్యఁగా రెదుట నదిగో వయ్యా ।
పన్ని యాతనినే చూచి పాతకుల మైనమమ్ము ।
మన్నించవయ్య ఎో మధుసూదనా ॥ అతి ॥ 1

సంకీర్తనలు చేసీ సారెఁ దాళ్ళపాక అన్నమయ్య ।
అంకెల నీసన్నిధినే అదిగోవయ్యా ।
అంకించి నేవారివాఁడ నని దుష్టుండ నై నా నా ।
నంకె దీఱఁ గావవయ్య సర్వేశ్వరా ! ॥ అతి ॥ 2

పాదాలం దున్నాఁడు తాళ్ళపాక అన్నమయ్య మీకు ।
ఆదరాన ముక్తుండై అదిగో వయ్యా ।
ఈదెస శ్రీవెంకటేశ యీసంబంధాననే నన్ను ।
నీదయ వెట్టి రక్షించు నెమ్మది భూరమణా ! ॥ అతి ॥ 3

అన్న. ఆధ్యా. 228 తేకు.

దేసాళం.

ఈతఁడే ముక్తిదోవ యీతండే మాయాచార్యుఁ ।
ఈతఁడు గలుగఁబట్టి యిందరు బదికిరి ॥ పల్లవి ॥

అదివో తాళ్ళపాక అన్నమాచార్యులు ।
యిదె వీఁడె శ్రీవెంకటేశునెదుట ।
వెదవెట్టి లోకములో వేదము లన్నియు మించి ।
పదములుసేసి పాడి పావనముసేసెను ॥ ఈతఁడే ॥ 1

అలరుచుఁ దాళ్ళపాక అన్నమాచార్యులు ।
నిలిచి శ్రీవెంకటనిధియె తానై ।
కలిదోషములు వాప ఘనపురాణము లెల్ల ।
పలుకుల నించి నించి పాడినాఁడు హరిని ॥ ఈతఁడే ॥ 2

అన్నమాచార్యుని నట్లు పూజించుటకు స్థానపతుల సమ్మతి దొరకవలెను. ఆయరగొడవిూద వారివిగ్రహము చెక్కించుటకే దొరకెనేమో. అన్నమాచార్యునివలె గొప్పవిద్వాంసుఁడు సంకీర్తనాదికర్త మహాభక్తుఁడు స్వామి కగ్రహారములనేకములు సమర్పించినవాఁడు నగు పెదతిరుమలాచార్యునిమూర్తికూడ నుండవలసినదయ్యెను. పినతిరుమలాచార్యుఁడీ కొఱత తీరుటకు మంగాపురమున గుడి కట్టించి మఱొక వెంకటేశ్వర స్వామినే వెలయించి ప్రతిష్ఠించి యక్కడ నాళ్వార్ల తో భాష్యకార్ల తో దేశికులతోసహా అన్నమాచార్యుని విగ్రహమునుగూడఁ బ్రతిష్ఠించి పూజాపురస్కారములు కల్పించెను. తాళ్లపాక యర ద్వారమున కీరు ప్రక్కలనున్న విగ్రహములలో నొకటి ముదివయసుది ఇంకొకటి లేవయసుది గానున్నది. అన్నమాచార్యచరిత్ర (చూ. 85 పుట) లో నున్న వర్ణనమున కనుగుణముగానే యిక్కడ రూపకల్పనమున్నది.

సంగీతరచన.

ద్రవిడకర్ణాటాంధ్ర భాషలలో కెల్లఁ బ్రాచీనములయిన సంకీర్తనము లన్నమాచార్యునివే. సంకీర్తన శాస్త్రమును గల్పించినవాఁడు నన్నమాచార్యుఁడే. కనుకనే యాతనికిఁ బదకవితాపితామహుఁడని, సంకీర్తనాచార్యుఁడని హరికీర్తనాచార్యుఁడని బిరుదులుగలిగెను. కన్నడమునఁ బురందరదాసుల వారును ప్రాకృతమున వెంకటమఖియు నీయనకుఁ దర్వాతనే సంకీర్తనములను గీతములను రచించిరి. ప్రాఁతవగు కృష్ణాచార్యుని సంకీర్తనములు తాళగంధివచనములేకాని పల్లవి చరణములు గల పదకవితా రచనలుకావు. అట్టి తాళగంధివచనరచనలను పెదతిరుమలాచార్యుఁడుగూడ వైరాగ్యవచనరచనమాలికాగీతములని పేర్వొట్టి రచించినాఁడు.అవి వెంకటేశ్వరవచనములని వెంకటేశ్వరవిన్నపములని మద్రాసు తంజావూరి లైబ్రరీలలో నుండిగా నేను గుర్తించి ప్రకటించితిని.

జాజులు, చందమామలు, కోవెల, చిలుక, తుమ్మెదపదములు, లాలి సువ్వి గొబ్బి ఉయ్యాల లాల జోల జోజో జేజే జయజయ విజయాభవ శోభన మంగళ వైభోగములు, మేలుకొలుపులు, నలుగులు, దంపుళ్లు, కొట్నాలు, కూగూగులు, గుజ్జెనగూళ్లు, చందమామ గుటకలు, నివాళులు, ఆరతులు, మంగళారతులు, జయమంగళాలు, అల్లోనేరేళ్లు, చాంగుబళాలు, బళాబళాలు, సానముఖాలు, అవధానములు, తందానలు, వెన్నెలలు, చిత్తమా, మనసా, బుద్ధి(సంబోధనలు) మొదలగుమధురకవితారచనావిశేషము లీసంకీర్తనములలోఁ జాలఁ గలవు. అన్నమాచార్యుఁడు సంకీర్తనలక్షణమున వీనిలోఁ గొన్నింటిని బేరొక్కనుటచే నంతకుఁ బూర్వమునందియు నివి వాడుకలో వచ్చుచున్నవే యనవలెను. తుమ్మెదపదములు, ప్రభాతపదములు, పర్వతపదములు, ఆనందపదములు, శంకరపదములు, నివాళిపదములు, వాలేశుపదములు, గొబ్బిపదములు, వెన్నెలపదములు, సెజ్జవర్ణన గణవర్ణనపదములు, పాల్కురికిసోమనాథుఁడు తనగ్రంథములలోఁ బేరొక్కొన్నాఁడుగాని యవి యిప్పుడు గానరావు. అవి యేవో పొడిపొడిగా వెలసినలఘురచనలయి యుండఁనుగాని ప్రఖ్యాతకవులానుపుర్వితోరచించినవి గావేమో! త్యాగరాయలకృతులకుఁ బూర్వమాంధ్రగాయకు లాలాపించుచుండిన గేయము లేవిఁ యని పరిశీలింపఁగాఁ జాలినంత సమాధానము దొరకకున్నది. నేఁటిగాయకు లందఱును త్యాగరాయాదులను నూఱేండ్లక్రిందటి వారినే యెఱుఁగుదురు. సింగభూపాలుఁడు పెదకోమటివేమారెడ్డి ప్రౌఢదేవరాయఁడు (సంగీతరత్నాకరః అనఁబడినాఁడు) సంగీతగ్రంథకర్తలు అన్నమాచార్యునికించుకపూర్వులు. బయకారరామామాత్యుఁడు, కృష్ణరాయఁడు, అచ్యుతరాయఁడు, తిరుమలరాయఁడు, సంగీతగ్రంథములకుఁ గర్తలు, కారయితలును. వెంకటగిరి కాళహస్తి కాళ్వేటినగరము నూజివీడు చల్లపల్లి ముక్కాల పిఠాపురము పెద్దాపురము విజయనగరము

గద్వాల వనపర్తి ఆత్మకూరు మొదలగు రాజస్థానములు సంగీతవినోదము లేనివి గావు. దక్షిణాంధ్రరచనలలో తంజావూర్యాదులలో వెలసిన గేయ రచనలు సురక్షితములుగా నున్నవిగాని తెలుఁగుదేశపురచనలు నసిగా దొరకుట లేదేల? కృష్ణరాయలమొఁదిగేయరచన లైనఁ గానరావే. అనుపూర్వితో క్షేత్రయపదములు ఏగంటిచిలుకపాటిపదములు రామదాసుకీర్తనలు ముత్తేవివారికీర్తనలు తాడంకివారికీర్తనలు నల్లఁబాటి వారికీర్తనలు సారంగపాణిపదములు గుత్తెనదీవిరాయణకీర్తనలు అధ్యాత్మరామాయణకీర్తనలు శోభనాద్రీశ్వరసంకీర్తనలు నని కొన్నిగలవుగాని యవియెల్ల నంతప్రాచీనములు గావు. మద్రాసుప్రాచ్యలిఖితపుస్తకశాలలోఁ గొన్ని పొడి పొడి గేయరచన లున్నవిగాని యందుఁ గొన్ని ప్రాచీనతరము లయినను గావచ్చునుగాని యవి యానుపూర్వితో కర్తృనామాంకముతో లేవు. యక్షగానములు గొన్ని వానిలోనిగేయ రచనలుగొన్ని కలవుగాని మొదటి కాయక్షగానములే యంతప్రాచీనములు గావు. తెలుఁగునఁ దొలుత శ్రీనాథుఁడే యక్షగానములఁ బేర్కొన్న వాఁడు. దాక్షారామమున సంగీత నాట్య విద్యా వినోదములు జరుగుట నాతఁడు వర్ణించినాఁడుగాని యానాఁటిగేయము లేవో నరిగాఁ దెలియరావు. చాళుక్యకృష్ణరాజులగ్రంథములలో (అభిలషితార్థచింతామణి, సంగీతచూడామణి) సంగీతవిషయములు చాలఁ గలవుగాని వానిలో వర్ణితము లయిన సంగీతప్రబంధము లంతముఖ్యమయినవి గావు. ఏలలు ధవళములు చర్చరులు ఏకతాళులు శరభలీలలు చిందులు మొదలయిన వేవో కొన్నిమాత్రమే చిన్నిచిన్నిరచన లందుఁ జెప్పఁబడినవి. అందు గొన్ని నేఁడును వాడుకలో నున్నవి. వానినిగూర్చియభిలషితార్థచింతామణి సంగీతచూడామణులలోని ముక్కలు కొన్ని:—

"కథాసు మట్పదీ యోజ్యా వివాహే ధవళ స్తథా
ఉత్సవే మంగళో గేయ శ్చర్యా యోగిజనై స్తథా"

"పదేపదే భవే ద్రాగ్గః తాళశ్చాన్యః పదేపదే
పదాన్తే స్వరతాళాభ్యాం గేయశ్శరభలీలకః"
"ఘోడశమాత్రాః పాదేపాదే యత్రభవన్తి నిరన్తవివాదే।
పద్దళికా జగణేనవియుక్తా చరమగురుస్యా సద్బిరిహోక్తా"
"రాగో హిందోళక స్తాళః చర్చరీ బహవోంత్రయః
యస్యాం ఘోడశమాత్రాస్స్యుర్ద్వౌ ద్వౌచప్రాసనయుతౌ
సావసంతోత్సవే గేయా చర్చరీ ప్రాకృతైఃపద్యైః"
"పదమన్యంస మాదాయ యమకస్థితిభూషితః
ఆవృత్యాగీయతే యస్తు చక్రవాళస్స ఉచ్యతే
గదేవాపద్యబంధేవా పుణ్యనామాంతశోభితః
నామాంతే స్వరసంయుక్తో గీయతే చక్రవాళకః"

లక్ష్యమ్.

శశాంకశకలం కలంకికుముదం ముదంనవహతేహతేహిమకరే
కరేతదసమం సమంవివసితం సితంవిజయతేయతే తవయశః.
"నిరంతరమనుప్రాసో యతిర్యత్ర పదేపదే
క్రియతే గీతత త్త్వజ్ఞైః సాస్మృతా త్వేకతాళికా"
"ధవళాది పద్యైః పాద్యై రాశీర్వాదసమన్వితైః
నందసా యేనకేనాపి కర్తవ్యో ధవళాభిధః"

పై గ్రంథములలో లక్ష్యములు గొన్ని కర్ణాటభాషలో నున్నవి. చాళుక్యులు కర్ణాటకు లగుటచేతను రాజులగుటచేతను తొలుత సంగీత సంప్రదాయ మధికముగా గన్నడమున బెంపొందించియుందురు. మొదటి కీర్తనమునకే కర్ణాటగానమని పేరయ్యెను. సంగీతశాస్త్రమున స్వరపద్ధతికి ధాతువని సాహిత్యపద్ధతికి మాతువనిపేరు. శరీరమున నష్టధాతువు లుండుటఁబట్టి తత్సాదృశ్యమున నష్టస్వరములకు ధాతుసంజ్ఞ కుదిరెను. 'మాతు' కర్ణాట భాషాపద మనుకొందును. మాతు=మాట

ఈశాస్త్రము తొలుత కర్ణాటమున వెలయుటచే సాహిత్యమునకు 'మాతు' అన్నకర్ణాటపదము గొనుటయ్యెను గాఁబోలును.

పై లక్షణ శ్లోకములలో నున్న చర్చరియే జాజఱి యయినది. అన్నమాచార్యసంకీర్తనములలోని జాజఱిపాట లన్నియు గోవాళ్ళ వనం తోత్సవములోఁ బాడునవిగా నున్నవి.

ఒకటి:—

ముఖారి.

చాలుఁ జాలు నీజాజఱి, నన్ను
జాలిఁ బఱిచె నీజాజఱి ॥ పల్లవి ॥

వలపువేదనల వాడేను యీ।
తలనొప్పులచే తలఁకేను ।
పులకలమేనితో పొరలేను కడు ।
జలిగొని చల్లకు జాజఱి ॥ చాలు ॥ 1

వొల్లని నినుఁ గని వుడికేను నీ
చిల్లరచేఁతలఁ జిమిడేను ।
కల్లగందవొడిఁ గాఁగేను పైఁ ।
జల్లకు చల్లకు జాజఱి ॥ చాలు ॥ 2

తిరివి వెంకటాధిప నేను నీ ।
కవ్వఁగిటి కబ్బితి గదనేఁడు ।
రవరవ చెఱుటఁ గరఁగినేఁడూయిదె ।
చవులాయెను నీజాజఱి ॥ చాలు ॥ 3

అన్న. శృంగా. 87 తేకు.

నాచనసోమనగూడ వసంతవిలాసమున జాజఱినిట్లువర్ణించినాఁడు:-

"వీణాగానము వెన్నెలతేట । రాణమ్మొఱఁగారమణులపాట ।
ప్రాణమైనపినబ్రాహ్మణువీట । జాణలు మెత్తురుజాజఱిపాట ॥

ఇంతకుఁ జెప్పవచ్చిన దేమనఁగా విద్యానగరవినాశముపిదప ఆంధ్ర దేశమున సంగీత మన్నఁ గొంత యుచ్ఛృంఖలమై పెరిగినదనుట. అనికారణముగాఁ బ్రాచీనగేయరచన లెన్నో అంతరించి పోయినవి. దాగియున్నను రాగి రేలకు మీఁదికెక్కి యుండుటచే నేఁటికియైనను దాళ్ళపాక సంకీర్తనములు పైకి రాఁగల్గినవి.

అన్నమయ సంతానము.

నరసింహకవి

అన్నమాచార్యుని ప్రథమభార్యయగు తిరుమలమ్మకు నరసింగన్న, నరసయ్య, నరసింహాచార్యుఁడు అనిపేర్కొనఁబడువాఁడు చాలా గొప్పకవీశ్వరుఁడు కొడు కుండెను. నిరుపమాన సుకవితా నిర్వాహకుఁడయిన తెనాలి రామకృష్ణకవి తనసమీపకాలమువా రగు తాళ్ళపాక కవుల నిట్లు సన్నుతించెను.

క॥ చిన్నన్న ద్విపద కెఱఁగును
పన్నుగఁ బెదతిరుమలయ్య పదమున కెఱఁగున్
మిన్నంది మొరసె నరసిం
గన్న కవిత్వంబు పద్య గద్య శ్రేణిన్।[1]

ఈపద్యమునఁ దనతో క్రీ 1550 దాఁక వర్తిల్లినవాఁడగు చిన్నన్నను, అతనితండ్రియు క్రీ 1453 దాఁక వర్తిల్లినవాఁడగు పెద తిరుమలాచార్యుని, ఆతని యన్నయగు నరసింగన్నను మెచ్చినాఁడు.

ద్విపదమునకుఁ జిన్నన్న వ్రాలును. పదములకుఁ బెదతిరుమలయ్య వ్రాలును. పద్య గద్య (ని) శ్రేణిని నరసింగన్న మిన్నందిమ్రోఁగును! అని దీనియర్థమునుకొందును. నరసింగన్న యిం దదికముగాఁ బ్రస్తుతుఁ

1 రామకృష్ణునికిఁ జిన్నన్నకు, నూఁబండ్లతర్వాత నప్పకవీయమున నీపద్యము దాహృతమయినది.

డయ్యెను. కాని యాతడు రచించినగ్రంథము లేవో తెలియరావు. 'పాడఁజెప్పఁగ వర్ణపద్ధతినీడు। జోడు లేఁడన సభఁజొచ్చి వాదించి। పరగి నధీశాలి ప్రతివాది దైత్య నరసింహుఁడనఁగల్గె నరసింహగురుఁడు,' అని చిన్నన్న యష్టమహిషీకళ్యాణమున నాతని స్తుతించెను. ఆతని కుటుంబ వృద్ధినికూడ వివరించెను. చిన్నన్న వేరొక్కనుటకాని దేవస్థానశాసన ములోఁగాని, తాళ్లపాకవారియిండ్లలోఁగాని, లోకమునఁగాని యాతని విషయ మేదియు గానరాకున్నది. చిన్నన్న యే క్రీ 1546 కొండవీటిసీమ లోని చెందలూరు మల్లవర గ్రామములను స్వామికైంకర్యములకై సమ ర్పించుచు నందు మాఘశుద్ధ చతుర్థితిథిని తన పెదతండ్రిగారయిన నరస య్యంగారి ప్రథమాబ్దిక దినమున నర్చనావిశేషముల నిర్వహణముకూడఁ జేర్చినాఁడు[1]. ఇది క్రీ 1546 నాఁటికి నరసింగన్న దివ్యధామముఁబడ యుటను జిన్నన్నకాతనిపై గౌరవమును దెలుపుచున్నది.

శ్రీ వీరేశలింగము పంతులుగారు కవిచరిత్రమున కవికర్ణరసా యన కర్త కృష్ణదేవరాయలనాఁటి వాఁడని కృష్ణరాయని "ఆంధ్రోళికల యందునంతరచరులలోట సవిక్రీతాకృతుల పిశాచజనులు..... ప్రభుదు రాత్ములనెవ్వాఁడు ప్రస్తుతించు" ననిగర్హించెనని, వ్రాసినారు. వృద్ధానుశ్రుతినిబట్టి వ్రాసిన యీవ్రాఁత విశ్వాస్యమే యనుకొందును. కవికర్ణ రసాయనకర్త నరసింగన్న తాళ్లపాకనరసింగన్న కాఁగూడు ననుకొందును. లక్షణగ్రంథములందు సుంకసాలనరసింగన్న అనికలదు. సంకు సాల అనిలోకిమువాడుక. "సుంకేసుల" అని గ్రామములురాయల సీమలో నున్నవి.

క॥ ఇంకా నవ్వే వచ్చే
సుంకేసుల వ్రాసినిక్రింది సుద్దులు దలఁపక

---

1 తిరుపతి శాసనములు 5 వాల్యుం. 184 పుట, చూ.

లంకించుకొన్న రాజవు
వెంకటగిరివాస ! విబుధవినుత విలాసా !

క॥ వెంకాయ చిప్పలోపల
వంకాయా పెసరపప్పు పరివంటకముల్
ఇంకాఁ బెట్టేఁ దినరా
వెంకటగిరివాస ! విబుధవినుత విలాసా !

ఇత్యాదిగా నెవరు రచించినవో రుచిగల కందపద్యములు గొన్ని శ్రీవెంకటేశ్వరస్వామి పేరనున్నవి. 'సుంకసాల, నంకుసాల సుంకేసుల లు ఒకయూరిపేరి వికారములేమో ! కృష్ణరాయఁడు తాళ్ళపాక గ్రామమును వ్యాసతీర్థులవారి కగ్రహారీకరించుటచే నరసింగన్న తాళ్ళపాక విడిచి పైగ్రామము చేరి సుంకసాల యింటిపేరివాఁడయ్యెనేమో ! కవికర్ణరసాయనమున నాతఁడు తనకులగోత్రములను దలిదండ్రులను బేర్కొనఁడయ్యెను. గ్రంథాదిని 'గురువరభట్టపరాశర చరణసరోరుహాసముల్ల సన్మానసుఁడన్' అని గురుస్తుతి చేసినాఁడు. తుదిని 'ఆదిమశఠకోపాది' అని యాశ్వాసాంత పద్యమునఁ జెప్పినాఁడు. వీనినిబట్టి యాతఁడు, భట్ట పరాశరాహ్వయుని శిష్యుఁడనీ, రెండవ శఠకోపయతియైన - యహోబల మఠ ప్రతిష్ఠాపకవర శఠకోపయతి నెఱిఁగిన వాఁడనీ గుర్తింపనగును. వేదాంత దేశికుల శిష్యులు, గీతావాఖ్యాతభట్టపరాశరు లొకరు గలరు గాని, అయిననుఁ రామానుజులనాఁటి పరాశరభట్టారకుల వంశజులందఱకు పరాశరభట్టనామము సాధారణ మనికూడ వాడుకగలదు. క్రీ. పదునైదవ శతాబ్దియుత్తరార్ధమున వర శఠకోపయతులు గలరుగాన యీతఁడు వారినాఁటివాఁడో వారితర్వాతివాఁడో అగుటచే నన్నమయ పుత్రుఁడగుట నిర్బాధమగును.

కవికర్ణరసాయనమున వైష్ణవమతాభిమానము, అద్వైతమత ద్వేషము, అన్నమాచార్య సంకీర్తనచ్ఛాయలు నిండార్లుగానున్నవి. నన్ని

చోడ కుమారసంభవమును, ఎఱ్ఱన నృసింహపురాణమును, ఉత్తర హరి వంశమును, శ్రీనాథరచనలను, ననుకరించునవిగా పలుకుబళ్లు, కూర్పు తీర్పులు, పద్యచ్ఛాయలు, నిందుఁజాలఁగలవు. కవికర్ణ రసాయనము తాళ్ల పాక నరసింగన్న రచనమే యగుచో నందు రాజాశ్రేయగర్భ సహేతుకమే యగును. కారణము సుస్పష్టముకాదు కాని బహువారములు తిరుపతికి విచ్చేయుచు వచ్చినవాఁడు కవి విద్వాంసుఁడు కవిపోషకుఁడు నగు శ్రీకృష్ణరాయఁడు సంస్కృతాంధ్ర విద్వాంసులు మహనీయులు కవులుగాయకులునగు నరసింహ పెదతిరుమల పినతిరుమలాచార్యాదుల నేలాగో యాదరింపఁడయ్యెను. పైఁగా వారి నివాస గ్రామమగు తాళ్ల పాకను వ్యాసతీర్థుల కగ్రహారీకరించెను. అచ్యుత రాయలవారుమాత్రము తాళ్ల పాకవారి నాదరించి యాదృతుఁడయ్యెను.

పెదతిరుమలయ్య.

అన్నమాచార్యుని రెండవభార్యయగు అక్కలాంబయం దీతఁడు జన్మించెను. ఈ తనికి నరసమ్మ, తిరుమలమ్మయని యిర్వురు చెలియలుం డ్రును గలరు. ఈ తిరుమలాచార్యుఁడు క్రీ 1463 దాఁక జీవించినాఁడు. క్రీ 1503 దాఁక జీవించిన యన్నమార్యుఁ డీపెదతిరుమలయ్య పెదకుమారుఁడగు చినతిరుమలయ్యగారికి బ్రహ్మోపదేశముఁ జేసినాఁడు. 1500 ప్రాంతముల చినతిరుమలయ్య యుపనయనము జరగిన దనుకొన్నచో 1498 ప్రాంతముల జన్మించిన చినతిరుమలయ్య తండ్రి యప్పటి కిర్వదేండ్ల వాఁడేయను కొన్నను 1473 ప్రాంతముల జన్మించిన వాఁడగును. ఈతని నిండుయౌవనము శ్రీకృష్ణరాయలవారి కాలమున గడచినది. కృష్ణరాయల పరిపాలన కాలమున నీతఁడు శ్రీవెంకటేశ్వరస్వామికిఁ గొన్ని శ్రేయస్కర్యములు జరపినను నందు సాళ్వతిమ్మరుసును నాతని తమ్ముఁడగు గోవిందయ్యయు నిర్వాహకులుగా నుండిరి. ఆశాసనములలో శ్రీకృష్ణ

రాయలపేరు లేదు. పెదతిరుమలయ్యకును నాతని యన్నయగు నరసింహకవికిని శ్రీకృష్ణరాయనితో వైరస్యము గల దనుకొనుట కింకొక సాధనము:—

"మండెమురాయనామక నరసింహ దండనేత్రు (తృ?) నకిష్టధన బలస్ఫూర్తి" నని యన్నమాచార్యచరిత్రమునన్న వాక్యమునకు మండెమురాయఁడను నామాంతరముగల నరసింహ దండనాథుఁడని యర్థముగావచ్చునని ఆతఁడు శ్రీకృష్ణరాయని తండ్రి యగుతుళువనరసింహ దండనాథుఁడు గావచ్చునని యను కొంటిమి. (చూ. పీఠిక 64 పుట.)

పయిమండెము కడపమండలమున చినమండెముఅనీ, చిత్తూరు మండలమున గాజులమండెము చిఱుమండెము అనీకలగ్రామములలో నొకటయి యుండఁబోలును. ఆయూర పెదతిరుమలయ్య నెవరో కత్తితో నఱికిరట. ఆకత్తివేటాతనికిఁ గలువ దండ యైననదట!

మండెము కోటలో మండలం బెఱుఁగ
మండలాగ్రాహతి మహనీయ పుష్ప
దామమై ధర్మాంగదస్థితిఁ బొలిచె
నేమహామయుని యహీన గాత్రమున

ని చిన్నన్న చెప్పినాఁడు. దేవకీపురవాస్తవ్యుఁడగు నరసింహ దండనాథుఁడిందు ప్రయోజకుఁడేమో! ఈ విషయము పెదతిరుమలాచార్యుఁడే యిట్లు సంకీర్తనమునఁ జెప్పుకొన్నాఁడు.

శంకరాభరణ.

నాటికి నాఁడు గ్రొత్త నేటికి నేఁడు గ్రొత్త।
నాటకపుదై వమవు నమో నమో ॥ పల్లవి ॥

సిరుల రుక్మాంగదుచేతికత్తిధార దొల్లి।
వరునధర్మాంగదుపై వనమాలాయ।

హరి నీకృపకలిమి నట్లనే యరులచే ।
కరఖడ్గధార నాకుఁ గలువదండాయ ॥ నాఁటి ॥ 1

మునుపు హరిశ్చంద్రుమొనక త్తిధార దొల్లి ।
పొనిఁగి చంద్రమతికిఁ బూవుదండాయ ।
వనజాక్ష నీకృపను వరశత్రులె త్తి నట్టి ।
ఘనఖడ్గధార నాకుఁ గస్తూరివాటాయ ॥ నాఁటి ॥ 2

చలపట్టి కరిరాజు శరణంకె విచ్చేసి ।
కలుషముఁ బెడఁ బాపి కాచినట్టు ।
అలర శ్రీవెంకటేశ ఆపద లిన్నియుఁ బాపి ।
ఇల నన్ను ఁగాచినది యెన్నఁ గతలాయ ॥ నాఁటి ॥ 3

ఈ కీర్తనమునఁ జెప్పఁ బడినదేకాక (చూ. పీఠిక 65 పుట) సంకీర్తనములఁ వర్ణితమయిన విషయములు గూడఁ బెదతిరుమలాచార్యుని మాహాత్మ్యమును వెల్లడించు చున్నవి. ఆసంకీర్తనమును జినతిరుమలాచార్యుఁడు రచించియుండఁ బోలును.

అచ్యుతరాయలవారు పూండి, సంగమకోటగ్రామములఁ దామ్రశాసన పూర్వకముగా దానము చేయఁగాఁ బెదతిరుమలాచార్యుఁడు వానిని స్వామికే సమర్పించెను. ఆతఁ డచ్యుతరాయల జన్మనక్షత్రమునాఁడు తనద్రవ్యముతో స్వామికిఁ గైంకర్యములఁ గల్పించెను. అచ్యుతరాయలనాఁ డాతఁడు విజయనగరములో విట్ఠలేశ్వరస్వామి కైంకర్యములకై గొప్పభూసమర్పణము చేసెను. పెదతిరుమలయ్య స్వామికి అర్పించినగ్రామములు:— కావనూరు, మరువాకరై, కుప్పము, కీళంగుత్రము, మన్నసముద్రము, పూండి, సంగమకోట, (ఈ రెండూళ్ల సంవత్సరపు దాబడి 1000 రేఖ పొన్నులు) రాయలపాడు, సోమయాజులపల్లి, కత్తమువారిపల్లి, ఎట్లగుంటపల్లి, పల్లపురము, (133 వరాహుల

సంవత్సరాదాయముకలది.) గండతిమ్మాపురము (100 రేఖ పొన్నులు సంవత్సరాదాయముగలది.) ఈగ్రామములుగాక— భిన్న భిన్న సమయములలో 4600 పణాలు 5203 పణాలు 2000 వరహాలు 450 పణాలు 1900 పణాలు 1020 నర్వణాలు 2300 నర్వణాలు సమర్పించినారు.

శ్రీస్వామివారికిని ఎగువ దిగువ తిరుపతులను కడమ చోట్లను వెలసిన వేల్పులకు బహువిధభక్ష్యభోజ్యాది నివేదనలను నిత్యోత్సవ పక్షోత్సవ మాసోత్సవ వర్షోత్సవాదులలో నింకననేకవిధముల కైంకర్యములను వనభోజన వినోదములను తమ వంశపారంపర్యముగా తమ పేర జరపించుటకు బయిగ్రామములను ధనమును శ్రీభండారమున నర్పింపగా గోవెల స్థానపతు లందుకు సమ్మతిగా శాసనములు చెక్కించిరి.

ఇవిగాక వీరు కట్టించిన కట్టడములు వగైరాలు:— స్వామిపుష్కరిణి జీర్ణోద్ధారము, మెట్లు, మండపములు, నీరాడుమండపము కొండమీద తాళ్లపాకవారి యింటి ముందు మండపము, సంకీర్తన (సంకీర్తనములు చెక్కినరాగిరేకులు దాచి ఉంచినది) భండారము, ఆకడ దీపారాధనలు, అకడ సంకీర్తనలు పాడే వైష్ణవులకు జీతాలు, గుడిగ్రామాలలో చెరువులు కాలువలు బాగు చేయించుటకు ధనదానము, ఆళ్వారుతీర్థము దగ్గఱ శ్రీలక్ష్మీనారాయణస్వామి ప్రతిష్ఠ ఇత్యాదులు.

కొన్ని ఉత్సవములలోని ముఖ్యాంశములు:— శ్రీనివాసమూర్తికి ప్రతి శుక్రవారము తిరుమంజనము పిదప పునఃగుత్తెలము పూయునప్పుడు పన్నీరుచెంబు సత్కారముపడయుట (తాళ్లపాకవారు సంకీర్తనములు అప్పుడు పాడేవారు) అచ్యుతరాయల జన్మనక్షత్రమగు మృగశిరనాడు ఉత్సవముజరుపుట స్వామిపుష్కరిణి గట్టున తాళ్లపాకవారు నిర్మించినరాతి స్తంభముమీద సంవత్సరముపొడుగునా ప్రతిగురువారము దీపారాధన, ముక్కోటి ఏకాదశినాడు స్వామిపుష్కరిణి గట్టున ముప్పది దీపాలు,

సంకీర్తన భాండారము దగ్గర నాల్గు తిరుబోనములు దీపాలనూనె అభాం డారములో నేవచేసే శ్రీవైష్ణవుల జీతాలు వగైరాలు.

తిరుమయ్యగారికి శ్రీపతితొన్నడయ్యలనీ తిరుపతి చేరువనున్న కులశేఖర పురవాస్తవ్యుడు పల్లిపట్టరయ్య అనీ ఇద్దరు సాతాని వైష్ణ వులు శిష్యులుండిరి. వారుకూడస్వామికిఁ గైంకర్యములు జరపిరి. పెద తిరుమలయ్యగారు చేయించిన యుత్సవ విశేషములు సమగ్రముగా వ్రాసిన నదియే పుస్తకమగును.

ఈతఁడు రచించిన గ్రంథములు:—

1 శృంగార సంకీర్తనములు.
2 అధ్యాత్మ సంకీర్తనములు.
3 వైరాగ్యవచన గీతాలు.
4 శృంగార దండకము.
5 చక్రవాళ మంజరి.
6 శృంగారవృత్త శతకము.
7 వెంకటేశ్వరోదాహరణము.
8 నీతిసీస శతకము.
9 సుదర్శనరగడ.
10 రేఫఱుకారములు.
11 భగవద్గీత శ్లోకవచనము.
12 ద్విపదహరివంశము.

పైవానిలోకడపటి రెండుముద్రితములుగా లేదు. తొలిరెండింటిలోఁ గొంతభాగమును, గడమవి సమగ్రముగాను ముద్రితములయినవి. హరి వంశము దొరకనే లేదు.

ఇవిగాక చిన్నన్న పేరొక్కన్న యంధ్రవేదాంతము తొలుత కృష్ణ మాచార్యుఁడును తర్వాత తనతాత యన్నమాచార్యుఁడును పిదప తనతండ్రి తిరుమలాచార్యుఁడును ననుక్రమముగా రచించినది సంకీర్త నాత్మకము. ఇట్లనుటకు సాధకముగా అష్టమహిషీ కల్యాణములోని నిట్లు న్నది. "ఓమ్నమోనుత్రాదివిడాగమసార్వభౌములై నమావారినాథువారలను! వేదంబులెల్లద్రావిడముగాఁజేసి! వేదాంతవిదులుగోవిదులునై నట్టిగురుతరు

లగు పరాంకుశేముఖ్యయోగి। వరుల" ననిద్రవిడవేదాంతకర్తలనున్నతిపై
" వనజాతజాతసర్వసురేంద్రముఖులు। గనలేని వెంకటగ్రావాధినాథు। పద
ములశోభనాస్పదములౌతనదు। పదములబహుదేశపదములజనులఁ। గనఁ
జేసిపంచమాగమసార్వభౌముఁ। డనఁబ్రసిద్ధికినెక్కి-యఖిలవిద్యలను। నన్న
యాచార్యుండెయనఁదాళ్ళపాక యన్నయాచార్యుఁ డాయతకీర్తిజెలఁగి।"
" వేదంబు తెనుఁగుగావించి నంసారి। ఖేదంబు మాన్పిన కృష్ణమాచార్యు।
ఘనతరపంచమాగమసార్వభౌము। ననఘుశ్రీతాళ్ళపాకాన్నమాచార్యుఁ।
దలఁచి"అనియు "ఉరుయోగసామ్రాజ్యవిభవ। జనకుండుతిరుమలాచార్య
వర్యుండు। వేదాంతవిద్యాప్రవీణుఁడై యుఁద్ర। వేదాంతమొనరించి, ద్విపద
రూపమున। హరివంశకావ్యమాయతరసస్ఫూర్తి। హరివంశమిగురొత్తనను
వొందజేసి" అనియు నాంధ్రవేదాంతకర్తలసన్నుతిగిలదు.

ద్రవిడమున వేదవేదాంతములను పరాంకుశేయోగిమొదలగు నాళ్వార్లు
ద్రావిడీకరించి ద్రావిడాగమసార్వభౌములనిపించుకొనఁగా తెనుఁగున
కృష్ణమాచార్యుఁడు:—కృష్ణమాచార్యసంకీర్తనకర్త. [పితామహుఁడు.
అన్నమాచార్యుఁడు:—సంకీర్తనాచార్యుఁడు, సంకీర్తనకర్త, పదకవితా
పితామహుఁడు తిరుమలాచార్యుఁడు:— సంకీర్తనాదికర్త.

ఇట్లేమువ్వురను వేదమును తెనుఁగుగావించి అంధ్రవేదాంతకర్తలని
పంచమాగమసార్వభౌములనిపంచమాగమచక్రవర్తులని యనిపించుకొనిరి.

తిరుమలయ్యకు శ్రీమద్వైదమార్గప్రతిష్ఠాపనాచార్య శ్రీరామా
నుజసిద్ధాంతస్థాపనాచార్య వేదాంతాచార్య కవితార్కికకేసరి శరణాగ
వజ్రపంజర బిరుదములు గలవు.

ఈతనికి వేంకటేశ్వరస్వామిప్రతిపురుషపర్యంతముగా ప్రత్యక్షంబును
సప్తపురుషపర్యంతముగా మోక్షంబు నొసంగెదనని వరమిచ్చె నట![1]

---

1 చూ. శకుంతలాపరిణయము. పీఠిక.

సంకీర్తన భండారము.

ఈపెదతిరుమలయ్యగారే సంకీర్తన భండారమునకుఁ బెంపువెల యించిరి. మొలుత అన్నమాచార్యుఁడే సంకీర్తన భండారమును నెల కొల్పినట్టున్నాఁడు. అందుకుఁదారాణగా సంకీర్తనము. (చూ. పీఠిక. పుట. 88)

అన్నమాచార్యుని నాఁట సంకీర్తనములు తాటియాకులమీఁద వ్రాసియుంచఁబడెనేమో! ఆతని తర్వాత పెదతిరుమలాచార్యుఁడు వానిని రాగిరేకులమీఁదఁ జెక్కించెను. రాగివిలువయు, చెక్కించుకూలియు నిప్పటిలెక్క ప్రకారము లక్షలగును. ఒకరో యిద్దఱో అక్షరములఁ జెక్కు వారగుచో నదియొక పురుషాయుష్యమునంతకాలము జరపినఁ దేల వలసిన పని యగును. రాగిజేకులను జెక్కినవాఁడు.- అన్నమరాజు తిమ్మయ్య అని కొన్ని జేకులమీఁద నున్నది.

పెదతిరుమలార్యుని తర్వాత చినతిరుమలాచార్యుని సంకీర్తన ములుకూడ రాగిజేకులకెక్కినవి. 1540 లో సంకీర్తనభండారము దగ్గఱ సేవచేయు వైష్ణవు లిర్వురుండుట, సంకీర్తనములు పాడేవారు కొందఱుం డుట, ఆభాండారముముందు స్వామిని వేంచేపుచేయించి ప్రసాదవినియో గాదులు కైంకర్యములు దీపారాధనలు జరుగుచుండుటయు తాళ్ళపాక వారి శిలాశాసనములకెక్కి యున్నవి.[1]

ఈసంకీర్తనభండారము(తాళ్ళపాకవారిఅర)ద్వారమున కిరుప్రక్క లనే విగ్రహములున్నవి. అవి యన్నమాచార్య తిరుమలాచార్యులవి.

---

1 చూ తిరుపతి దేవస్థానం శాసనము నెం 144 నెం 4 వాల్యూం.

చినతిరుమలయ్య.

ఈతఁడు పెదతిరుమలయ్య పెద్దకుమారుఁడు. అన్నమాచార్యుఁ డీతనికి బ్రహ్మోపదేశము (ఉపనయనము) చేసెను. ఇందుకుసంకీర్తనము:-

లలిత

తాళ్ళపాకాన్నమాచార్య దైవమవు నీవు మాకు।
వేళమె శ్రీహరిఁ గన వెర వానతిచ్చితివి ॥ పల్లవి ॥

గురుఁడవు నీవె సుమ్మీ కుమతి నైననాకు।
నరవి బ్రహ్మోపదేశము నేసితి।
పరమబంధుఁడ వైనా పరికింప నీవే సుమ్మీ।
వరుస నేఁ జెడకుండ వహించుకొంటివి ॥ తా ॥ 1

తల్లి వైన నీవే సుమ్మీ తగినవిషయాలలో।
ప్రల్లదానం బడకుండా బ్రదికించితి।
అల్లుకొని తోడునీడ వైనా నీవే సుమ్మీ।
చిల్లర మాయలలోనఁ జెడకుండాఁ జేసితి ॥ తా ॥ 2

ధాతవు నీవే సుమ్మీ తగుశ్రీవేంకటనాథు।
నాతలఁపులో నిలిపి నమ్మించితి।
యేతలఁ జూచినా నాకు నేడుగడయు నీవే।
ఆతల నీతల ననున్ను నాదుకొనికాచితివి ॥ తా ॥ 3

చినతిరు. అధ్యా. 7 శ్లోకు.

కాన యీతఁడు క్రీ 1495 ప్రాంతముల జన్మించినవాఁడుకొన వచ్చును. క్రీ. 1593 దాఁక నీతనిశాసనము లున్నవి. ఈతఁడు సంస్కృ తాంధ్రములందు మహాకవి, మహావిద్వాంసుఁడు, అష్టభాషాకవిచక్రవర్తి యని బిరుదుగలవాఁడు తండ్రితాతలవలెనే అధ్యాత్మ శృంగారసంకీ

ర్తనలను రచించినాఁడు. తెల్లనంకీర్తన లక్షణము, అష్టభాషాదండకము రచించినాఁడు. (ఇవిముద్రితములు చూ. తాళ్లపాక I వాల్యూం)

శ్రీవెంకటేశ్వరస్వామికి దిగువతిరుపతిలోని వేల్పులకుఁ గూడఁ జాలా కైంకర్యములు కావించినాఁడు. అందు ముఖ్యములు గొన్ని:

గోవిందరాజస్వామికి, పెండ్లి తిరునాళ్లు (వైవాహికోత్సవము) జరుపుటకు నేడియం అనుగ్రామము రాబడిలో సగమిచ్చినాఁడు.

గోవిందరాజ విట్ఠలేశ్వరాచ్యుతపెరుమాళ్ రఘునాథ వరదరాజ లక్ష్మీనారాయణులకును హనుమదాలయములోఁ దాను ప్రతిష్ఠించిన నరసింహస్వామికిని కైంకర్యములకై చిత్రచిత్రానక్షత్రమునఁ దన తిరునాళ్లలో వైశాఖమృగశిరను దినతండ్రితిరునాళ్ళలో గోవిందరాజస్వామి గుడిదగ్గఱి సుదర్శన చక్రమునకుఁ గైకర్యములకై 210 రేఖే పొన్నుల రాబడిగల వెదుమప్పాకం గ్రామము నర్పించినాఁడు.

మంగాపురమున కళ్యాణవేంకటేశ్వర దేవాలయ జీర్ణోద్ధారణము గావించినాఁడు. స్వామి దివ్యసుందరమంగళ విగ్రహమునుగూడ నీతఁడే క్రొత్త వెలయింపించినట్లున్నాఁడు. ఆళ్వార్లతో భాష్యకార్లతో దేశికులతో సహా తనతాతగారగు అన్నమాచార్యవిగ్రహము నక్కడ ప్రతిష్ఠించినాఁడు. కాని యావిగ్రహము నేఁడు గానరాకున్నది.

పెదతిరువెంగళనాథుఁడు.

ఈతఁడు సాత్త్వికశుభమూర్తి సంగీతసత్కవితార్ణవకుఁడు నని చిన్నన్నచే స్తుతింపఁబడెను. స్వామిసన్నిధి నీతఁడు సంకీర్తనములు పాడుచుండఁగా స్వామి యూడుచుండెడువాఁడట! వెంకటాచార్యుఁడు "విశేషించియు నతిరువెంగళనాథుండు సంకీర్తనంబుఁబాడిన నాడందొడంగె,"[1] నని చెప్పినాఁడు. ఈతఁడు చిన్నన్న జీవించియుండఁగా క్రీ.శ. 1546 పూర్వమే దివ్యధామ మందినాఁడు.

---

1 శకుంతలా పరిణయకృత్యవతరణిక,

చిన్నన్న.

ఈతఁడే అన్నమాచార్య చరిత్రక ర్త. చినతిరుమలాచార్యున కీతఁడుమూఁడవతమ్ముఁడు. ఈయిర్వురనడుమఅన్నమయ్యని పెదతిరువెం గళనాథుఁ డనీ యిద్దరు సోదరులు. చిన్నన్నతర్వాత తమ్ముఁడు కోనేరు నాథుఁడు. వీరందఱును సుప్రసిద్ధులు. కోనేరునాథుఁడు 1560 తర్వాతఁ గూడనున్నాఁడు. తాళికోటయుద్ధమును విద్యానగరవినాశనమును జూచు దౌర్భాగ్యమునకుఁ బాల్పడిక 1565 పూర్వమే వీరందఱు దివ్యధామ మందియుందురు.

ధర్మకైంకర్యములు.

స్వామి కీతఁడును జాల ధర్మకైంకర్యము లొనర్చిరి. అందొకటి:- క్రీ. 1546 లో కొండవీటిసీమలోని చెందు వారుమల్లవర గ్రామములను స్వామిశ్రీభండారమున కర్పించెను. రెండుగ్రామములనుండి సంవత్స రపురాబడి 620 గట్టివరహాలు. ఈసొమ్ములతోజరపవలసిన ధర్మకైంకర్య ములలో మన కీక్కడ ముఖ్య మయినవి:-

1 వైశాఖమాస విశాఖానక్షత్రమున తాత అన్నమయ్యగారి జన్మ నక్షత్రోత్సవకైంకర్యము.

2 చైత్రమాసము మృగశిరానక్షత్రమున పెదతిరుమలయ్యగారి జన్మనక్షత్రోత్సవకైంకర్యము.

3 మాఘశుద్ధచతుర్థి తమ పెదతండ్రినరసయ్యగారి శ్రాద్ధదినకైం కర్యము.

4 జ్యేష్ఠమాసపూర్వపక్షచతుర్థి తనయన్నగా రగుతిరువెంగళప్ప శ్రాద్ధదినకైంకర్యము.

5 ఆశ్వయుజమాజమాసబహుళత్రయోదశి తమతల్లిగారైన తిరు మలమ్మగారి శ్రాద్ధదినకైంకర్యము.

వీనివల్ల నన్నమాచార్యాదుల జన్మమాసనక్షత్రములు నిర్యాణ మాసతిథులు తెలియ నయినవి గాని వానినవతర్సరనామములు తెలియ రాకుండట కొఱతగొల్పుచున్న ది. ఒక్క-యన్నమాచార్యునివేజనననిర్యా ణసంవత్సరములు తెలియవచ్చినవిగాని తక్కినవారివి తెలియరాలేదు. సూర్యచంద్రాదు లున్నందాకఁబై వారిజన్మనక్షత్ర నిర్యాణతిథికై ంకర్య ములు సాగుచుండుటకే యాయగ్రహారసమర్పణములు జరగినవి గాని యాధర్మకై ంకర్యములకు "శ్రీవైష్ణవులరక్ష" అనిమాట కలదు గాని అన్నీ అన్యథా అయిపోయినవి. పరమాచార్యుఁడయిన యన్నమాచా ర్యునిజన్మనక్షత్ర నిర్యాణతిథి కై ంకర్యములను స్వామి కనేకాగ్రహారముల నొసఁగి యనేక కై ంకర్యములు జరపినమహావిద్వాసఁడు మహాకవి యగు తిరుమలాచార్యుని నిర్యాణదినకై ంకర్యములు నయిననిఁకమీఁద సాగుట యర్థింపఁదగినది.

అష్టమహిషీకళ్యాణము పరమయోగివిలాసము ఉషాపరిణయము అన్నమాచార్యచరిత్రము చిన్నన్న రచించిన గ్రంథములు. ఈతఁడు జలజాతవాసిని చనుబాలపుట్టిచే కవితారచన నేర్చినాఁడట. ఈతని యన్న పెదతిరువెంగళనాథుఁడు 'సంగీతసత్కవిత్వాధికుఁడు' సంకీర్తన ములు పాడుచుఁడు నప్పుడు స్వామి యాడుచుండెడువాఁడట. ఈమహా మహులకు (అయిదుగురుకు) స్వామి పాండవులకుఁ గృష్ణునట్లు సహాయమై యుండెడివాఁడట! వీరికి విచిత్రముక్తాతపత్రరత్నకిరీట ముద్రికా ప్రచండ మణిమండిత మకరకుండలోత్కరాహఁకరదీప్తికాపాదుకాది బహూకర ణంబులను స్వామి కరుణించెనట! చిన్నన్న పరమయోగివిలాసాష్ట మహిషీకళ్యాణములలో రత్నశుంభ దనుపమ శ్రీవేంకటాద్రీశ ద మకరకుండలరత్నమండితకర్ణుఁడ నని, కావ్యంబు చెప్పి శ్రీవేంకటేశ మెప్పించి సకలంబు నెఱుఁగ నసాధారణాంక మకరకుండలములు గొన్న వాఁడ నని దినములోనన వేయిద్విపదలింపొంద వినుతవర్ణలతో విరచించి

వాఁడ నని చెప్పుకొన్నాఁడు. ద్విపదలక్షణము నీతఁడే నిష్కృష్టముగా నిర్వచించినాఁడు. లక్షణగ్రంథకారు లెవ్వరుగాని యితనివలె నిర్వచింపఁ జాల రయిరి. ఈతఁడు కస్తురివీణఁ గోసినకరణి తెలిగవ్వరపుఁగ్రోవి దెఱచినసరణి విరవాదిపొట్లంబు విడిచినమాడ్కి- పరిమళించుచుఁ గవుల్ బళిబళీ యనఁగ కవిత సెప్పినసులక్షణకవి.

అర్వాచీనులు కొందఱు 'తాళ్ళ పాక చిన్నన్న దండెమీఁటులుగావు' అనీ 'అల తాళ్ళ పాకచిన్నన్న రోమము లై తే తంబురాదండెకుఁ దంత్రు లౌనె' అనీ యీతని గొప్పగాయకునిఁగా స్మరించిరి. చిన్నన్న గాయకుఁడ నుట కిక్కఁడి రాగిరేకులలోఁగాని గ్రంథములలోఁగాని యాధారములు గాన రావు. చిన్నన్నకు అన్న తండ్రి తాత గొప్పగాయకులు గాన యిటీవలి వారు గ్రంథములఁబట్టి చిన్నన్నే యెఱిఁగినవారుగాన వారియోగ్యత నీతనికిఁ జేర్చి చెప్పియుండవచ్చును. కాక యీతఁడును గాయకుఁడేమో! గణవరపు వెంకటకవి ప్రబంధరాజమున చిన్నన్న నిట్లు నన్నుతించెను :-

క. ఎన్నఁ డెనుఁగునకు రాజను
గ్రన్నన యతిరాజునకును రమణయకును నేఁ
జిన్నను ద్విపద నొనర్పను
జిన్నన్నను బిరుదుగద్య చెప్పినఘనుఁడన్.

నూలినేతచే వస్త్రములు గల్పించి లోకమును నాగరకపఱిచి యుద్ధరించువా రయిన సాలెవారి కీతఁ డాచార్యపురుషుఁడు. వారి వంశ మర్యాదల కీతఁడు సంరక్షకుఁడుగా నుండెను. సాలెవారు వీరికి పదివేల పరహాలు పాదకానిక సమర్పించిరి. చిన్నన్న వంశపారంపర్యముగా దమ వంశపారంపర్యముగా గురుశిష్యతాసంబంధము వర్ధిల్లఁగోరిరి. ఇందుకు తామ్రశాసనము వెలయించిరి.[1]

1 చూ. తామ్రశాసనము. శ్రీ. వెం. ఓ. జర్నల్. 1 వాల్యుం. 1 పార్టు.

వీనివల్ల నన్నమాచార్యాదుల జన్మమాసనక్షత్రములు నిర్యాణ మాసతిథులు తెలియ నయినవి గాని వానిసంవత్సరనామములు తెలియ రాకుండుట కొఱతగొల్పుచున్నది. ఒక్కయన్నమాచార్యునిజననినిర్యా ణసంవత్సరములు తెలియవచ్చినవిగాని తక్కినవారివి తెలియరాలేదు. సూర్యచంద్రాదు లున్నందాకఁబై వారిజన్మనక్షత్ర నిర్యాణతిథికై ంకర్య ములు సాగుచుండుటకే యాయగ్రహారసమర్పణములు జరగినవి గాని యాధర్మకై ంకర్యములకు "శ్రీవైష్ణవులరక్ష" అనిమాట కలదు గాని అన్నీ అన్యథా అయిపోయినవి. పరమాచార్యుఁడయిన యన్నమాచా ర్యునిజన్మనక్షత్ర నిర్యాణతిథి కై ంకర్యములను స్వామి కనేకాగ్రహారముల నొసఁగి యనేకకై ంకర్యములు జరపినమహావిద్వాంసుఁడు మహాకవి యగు తిరుమలాచార్యుని నిర్యాణదినకై ంకర్యములు నయిననిఁకమీఁద సాగుట యర్థింపఁబడినది.

అష్టమహిషీకళ్యాణము పరమయోగివిలాసము ఉషాపరిణయము అన్నమాచార్యచరిత్రము చిన్నన్న రచించిన గ్రంథములు. ఈతఁడు జలజాతవాసిని చనుబాలవుట్టించే కవితారచన నేర్చినాఁడట. ఈతని యన్న పెదతిరువెంగళనాథుఁడు 'సంగీతసత్కవిత్వాధికుఁడు' సంకీర్త నములు పాడుచుఁడు నప్పుడు స్వామి యూడుచుండెడువాఁడట. ఈమహా మహులకు (అయిదుగురుకు) స్వామి పాండవులకుఁ గృష్ణునట్లు సహాయమై యుండెడివాఁడట! వీరికి విచిత్రముక్తాతపత్రరత్నకిరీట ముద్రికా ప్రచండ మణిమండిత మకరకుండలోత్కరాహార్యకరదీధితికాపాదుకాది బహూకర ణంబులను స్వామి కరుణించెనట! చిన్నన్న పరమయోగివిలాసాష్ట మహిషీకళ్యాణములలో రత్నశుంభ దనుపమ శ్రీవేంకటాద్రీశ దత్త మకరకుండలరత్నమండితకర్ణుడ నని, కావ్యంబు చెప్పి శ్రీవేంకటేశు మెప్పించి సకలంబు నెఱుఁగ నసాధారణాంక మకరకుండలములు గొన్న వాఁడ నని దినములోనన వేయిద్విపదలింపొంద వినుతవర్ణలతో విరచించు

వాఁడ నని చెప్పుకొన్నాఁడు. ద్విపదలక్షణము నీతఁడే నిష్కృష్టముగా నిర్వచించినాఁడు. లక్షణగ్రంథకారు లెవ్వరుగాని యితనివలె నిర్వచింపఁ జాల రయిరి. ఈతఁడు కస్తురివీణఁ గోసినకరణి తెలిగప్పురపుఁగ్రోవి దెఱచినసరణి విరవాదిపొట్లంబు విడిచినమాడ్కి పరిమళించుచుఁ గవుల్ బళిబళీ యనఁగ కవితసెప్పిననులక్షణకవి.

అర్వాచీనులు కొందఱు 'తాళ్ల పాక చిన్నన్న దండెమిూటులుగావు' అనీ 'అలతాళ్ల పాకచిన్నన్న రోమము లై తే తంబురాదండెకుఁ దంత్రు లౌనె' అనీ యీతని గొప్పగాయకునిఁగా స్మరించిరి. చిన్నన్న గాయకుఁడ నుట కిక్కడి రాగిరేకులలోఁగాని గ్రంథములలోఁగాని యాధారములు గాన రావు. చిన్నన్నకు అన్న తండ్రి తాత గొప్పగాయకులు గాన యిటీవలి వారు గ్రంథములఁబట్టి చిన్నన్ననే యెఱిఁగినవారుగాన వారియోగ్యత నీతనికిఁ జేర్చి చెప్పియుండవచ్చును. కాక యీతఁడును గాయకుఁడేమో!

గణవరపు వెంకటకవి ప్రబంధరాజనున చిన్నన్న నిట్లు ననుస్తుతించెను :-

క. ఎన్నఁ దెనుఁగునకు రాజను
గ్రన్నన యతిరాజునకును రమణయకును నేఁ
జిన్నను ద్విపద నొనర్పను
జిన్నన్నను బిరుదుగద్య చెప్పినఘనుఁడన్

నూలినేతచే వస్త్రములు గల్పించి లోకమును నాగరకపటిచి యుద్ధరించువా రయిన సాలెవారి కీతఁ డాచార్యపురుషుఁడు. వారి వంశ మర్యాదల కీతఁడు సంరక్షకుఁడుగా నుండెను. సాలెవారు వీరికి పదివేల పరహాలు పాదకానిక నమర్పించిరి. చిన్నన్న వంశపారంపర్యముగా దమ వంశపారంపర్యముగా గురుశిష్యతాసంబంధము వర్ధిల్లఁగోరిరి. ఇందుకు తామ్రశాసనము వెలయించిరి.[1]

1 చూ. తామ్రశాసనము. శ్రీ. వెం. ఓ. జర్నల్. 1 వాల్యూం. 1 పార్టు.

కోనేటి తిరువెంగళనాథుఁడు.

ఈతఁడు సదాశివరాయలచే క్రీ 1544, 1545 అద్దంకిదగ్గజి బొల్లాపల్లి ఓలపల్లి అని రెండగ్రహారములఁ బడసినాఁడు. క్రీ 1559 లో కడపజిల్లా పుష్పగిరి చెన్నరాయనికిఁ గొంతభూమి సమర్పించినాఁడు. ఈతఁడు గొప్పవైభవ మనుభవించినాఁడనుట కీ క్రిందిపద్యముసాక్షి.

సీ॥ మొకరివా తెర కీర్తిముఖము బంగరుదండె
పాలకి యేగురుం డోలి నెక్కి
శ్రీజగన్నాథునూర్జితపదాంభోజముల్
సేవించి యేబుధాశ్రితుఁడు వెలసె
కాయసిద్ధిని లంబికాయోగమార్గంబు
తెలిసి యేఘనుఁడు సాధించి నెగడె
భక్తితోఁ బట్టాభిషిక్తులు ధరసాగి
మ్రొక్క నేవిభుఁడు పెంపెక్కి చెలఁగె
నతఁడు పొగడొందు హారనీహారగంధ
సారకర్పూరగోక్షీర సదృశయశుఁడు
ఘనుఁడు పెదతిమ్మదేశికగర్భజలధి
కువలయాప్తుండు కోనేటిగురువరుండు [1] ॥

తిరువెంగళప్ప.

ఈతఁడు గొప్పనిద్వాంసుఁడు ఆమరుకావ్యమును దెలిఁగించినాఁడు. నామలింగానుశాసనమునకుఁ దెలుఁగువ్యాఖ్య రచించినాఁడు. కావ్యప్రకాశికకు వ్యాఖ్య రచించినాఁడు. క్రీ 1554 లో అంబత్తూరు తూప్పిల్ అగ్రహారములలో కొంతభాగము తిరుపతి గోవిందరాజస్వామి

1 ఈ పద్యము శ్రీతాళ్లపాక సూర్యనారాయణయ్యగారి వ్రాతకాగితములనుండి గైకొంటిని.

పెండ్లితిరునాళ్లు జరపించుటకుగా సమర్పించినాఁడు. క్రీ 1553 లో చిన కంచిలో అరులాళప్పెరుమాళ్లకు వల్లూత్తంజేరి పేరిచ్చంబాకము అను గ్రామము లిచ్చినాఁడు.[1]

తిరుపతి శాసనములు.

తిరుపతి దేవస్థానశాసనము లెల్ల నరవముననే కలవు. సర్వస్వతంత్రుఁడు దక్షిణాపథమునకెల్ల సార్వభౌముడును గాన యొక్క శ్రీకృష్ణదేవరాయఁడుమాత్రము గుడిలో సంస్కృత కర్ణాటాంధ్ర ద్రవిడములలోఁ దనశాసనములఁ జెక్కించుకోఁ గలిగెను. తిరుమల తిరుపతి దేవస్థానముల గుడిగోపురములలోఁ దాళ్లపాకవారిశాసనములు నరవమునను యున్నవి. తిరుమల కొండక్రిందనే తాళ్ళపాకవారి యగ్రహారముగానున్న మంగాపురమునఁ దాళ్లపాక చినతిరుమలాచార్యుఁడు తాను గట్టించిన కళ్యాణ వెంకటేశ్వర దేవాలయమున శాసనము లన్నింటిని తెలుఁగుభాషలోఁ దెలుఁగులిపిలోనే చెక్కించుకొనెను. శుద్ధాంధ్రు లయిన మహనీయులు సాళువ తిమ్మన, గోవిందన, బయకారరామయ మొదలగువారు శ్రీస్వామి వారి కర్పించిన యగ్రహారాదుల శాసనములుగూడ ద్రవిడమునను ద్రావిడీకరణముఁ బడసినవేర్ల తోనే యున్నవి. శాసనము లెల్ల ద్రావిడమునను యుండుటకుఁ గారణము దేవస్థాన స్థాగపతులు ద్రవిడు లగుటయే. గుడిలో శాసనములఁ జెక్కించుట కధికారులు వారే. తిరుమలాచార్యాదులు పదులకొలఁది గ్రామములను స్వామికి సమర్పించుకొన్నా రేకాని గుడిలో శాసనములఁ జెక్కించుకో లేదు. ఆయా దాతలిచ్చిన యీవులను బ్రతిగృహీత యగుదేవునికిఁ జెల్లింతు మని దేవస్థానస్థానపతులు బాధ్యత వహించి యుభయులకు నమ్మికగా శాసనములఁ జెక్కించిరి. దానికి

---

1 ఈ చరిత్రవిషయములు పెక్కులు శ్రీసాధునుబ్రహ్మణ్యశాస్త్రులుగారు రచించిన శాసనముల రిపోర్టులోని విషయములు శాసనములు చదివి సమకూర్చినవి.

'శ్రీవైష్ణవరత్న' వెట్టిరి. తిరుమలాచార్యులనాఁడు శాసనములఁ జెక్కిం చినయుద్యోగి తిరునిన్రార్వుడయఁక. స్వామిపుష్కరిణికడ మాత్రము పెదతిరుమలాచార్యుఁ డొక తెలుఁగుశాసనము వేయించుకొనెను. పద్య రూపముగాఁగూడ నది తాళ్లపాక సూర్యనారాయణయ్యగారి ప్రాఁత కాగితములలో నున్నది. అది యిది:-

సీ॥ శ్రీశాలివాహనాంచితశకాబ్దము లెన్న
నిల వేయుననూన్నూఁట యేఁబదియును
నాలవయేఁడగు నందనవత్సర
వై శాఖపూర్ణిమావాసరమున
శ్రీవేంకటాధీశ శృంగారసంకీర్త
నాచార్యతాళ్ళపాకాన్నమార్య
పుత్త్రితిమ్మార్యుండు పూర్వపుఁగోనేఱు
కట్టించె నవశిలాకలితముగను
తత్తటాంకణగోపురద్వారములను
భువననన్నుతుఁ డైనట్టి భూవరాహ
ఘనుని తిరుచుట్టుమాలె ప్రాకారవరము
తానె కట్టించె నాచంద్ర తారకముగ.

నేఁటితాళ్లపాకవారు.

తిరుపతిలో స్వామికి సంకీర్తనకై ంకర్యము జరుపుచుఁ దాళ్లపాక శేషాచార్యులగారు కుటుంబవృద్ధితో నున్నారు. మడితాడుగ్రామవాసి, సూర్యనారాయణయ్యగారు చిన్నన్న తోవలోనివారట. నేఁడు తిరుపతి లోనె వైద్యాదివృత్తులతో సకుటుంబముగా నున్నారు. వీరే తాళ్లపాక వారి పూర్వగాథలకై చాల శ్రమించుచున్నవారు. అన్నమాచార్యుల దేవతార్చన విగ్రహాదులను మంగాపురమునకుఁ చేర్చినవారు వీరే.

ఱంకను కడపజిల్లాలో ముడుంపాడు, ఊటుకూరు, మాచనూరు, రాజు పాలెం, ఎఱ్ఱవారిపాలెం అనుగ్రామములోఁ గూడఁ దాళ్ళపాకవారు పెద తిరుమలాచార్యుల యయిదుగురు కుమార్ల వంశపరంపరలవారు ఉన్నారట. శ్రీసూర్యనారాయణయ్యగారు రాయగ్రామముల కరిగి యక్కడి విశేషములఁ దెలిసికొనివచ్చిరి. మఱి కొన్ని విగ్రహాదులు ముడుంపాడు గ్రామమునఁ గలవని తెలుపఁగా వానిసేకరింపఁ గోరి వారి నాగ్రామమున కంపితిని. కాని వారు విగ్రహముల నీయరయిరట. గ్రంథములు శిథిలమయిపోయినవట. తాళ్ళపాకవారి యిండ్లనుండి (కడపజిల్లా) కొన్ని తాళపత్రగ్రంథము లాంధ్రసాహిత్య పరిషత్తువారు సేకరించినట్లున్నారు.

(చూ. 6 వాల్యుం. పరిషత్పత్రిక.)

నందవరీకులు - వైష్ణవత.

అన్నమయ యాదివ్ శఠకోపయతిశిష్యుఁడై వైష్ణవుఁడై నట్లే యాకాలమున నందవరీకబ్రాహ్మణులు మఱికొందఱు వైష్ణవము స్వీకరించి శఠకోపయతిశిష్యు లయిరి. అల్లసానిపెద్దనకూడ నందవరీకబ్రాహ్మణుఁడే స్మార్తుఁడే. శఠకోపయతిశిష్యుఁడై వైష్ణవము పుచ్చుకొన్నాఁడు. ప్రబంధరాజవిజయ వేంకటేశ్వర విలాసము రచించిన గణపువరపు వెంకటకవి గూడ నందవరీకుఁడే. వారివుర్వులు వైష్ణవము పుచ్చుకొన్నవారే. కాని యాతఁడు తాళ్ళపాకవారికిఁ జాలఁ దర్వాతివాఁడు. శ్రీవెంకటేశ్వరస్వామిపై నాతఁడు రచించినకృతి వెంకటేశ్వరవిలాస మాతఁడన్నట్లు ప్రబంధరాజమే. నందవరీకులు గొందఱు వైష్ణవులగుటకుఁ బ్రధానముగా నన్నమాచార్యుఁడే కారణ మనుకొందును. ఆరాధ్యశైవుఁడగు తెనాలి రామకృష్ణుఁడు వైష్ణవుఁ డగుటకుఁగూడ నీతాళ్ళపాకవారిపలుకుబడి కలదేమో. ఆతని కృతిపతి విరూరివేదాద్రిమంత్రి నందవరబ్రాహ్మణుఁడేమో. 'విరూరి' యింటిపేరివారు నందవరీకులు నేఁడున్నారట. రామ

కృష్ణునిగురుసగు కందాడ అప్పలాచార్యుఁడు తాళ్ళపాక పెదతిరుమలా చార్యునకును గురువు. కాన పెదతిరుమలయ్య రామకృష్ణుఁడు సతీర్థ్యులు.

అన్నమాచార్యాదులు తిరిగినదేశములు.

అన్నమాచార్యుఁడు కడప, కర్నూలు, బళ్లారి, యనంతపురము, చిత్తూరు, చెంగల్పట్టు, ఆర్కాడు, నెల్లూరు, గుంటూరు, తంజావూరు, తిరుచినాపల్లి, మండలములలో సంచారముచేసిన ట్లున్నాఁడు. కృష్ణ గోదావరి మండలముల నెఱుఁగఁడేమో! అన్నమాచార్యుని మనుమఁడు చిన్నన్న గుంటూరు, కృష్ణామండలములఁగూడఁ దిరిగినవాఁడు. ఆతనికి శిష్యులు సాలెవారు సర్వాంధ్రదేశమున నుండిరి.

కీర్తించినవేల్పులు.

అన్నమాచార్యుఁడును ఆయనకొడుకు పెదతిరుమలాచార్యుఁడును మనుమఁడు చినతిరుమలాచార్యులును నీక్రిందిపుణ్యస్థలములలోని దేవతలఁ బేర్కొని సంకీర్తనములు చాల రచించిరి. మూడుపూరి కేశవుఁడు కృష్ణుఁడు దానరిపల్లె రాముఁడు మండెమునృసింహుఁడు కదిరి నృసింహుఁడు కదిరివసంతుఁడు చెంజినవనీతకృష్ణుఁడు కళసాహనుమం తుఁడు అహోబలనృసింహుఁడు విజయనగర వేంకటేశ్వర విట్ఠల నరసిం హానుమంతులు కడపవెంకటేశ్వరుఁడు తిరుపతిచ్చివిష్ణుఁడు తిరువళ్లూరి వీరరాఘవుఁడు కంచివరదరాజు గండవరముగోపాలుఁడు కఱునూతుల చెన్నుఁడు చేగలమట్టిచెన్నుఁడు వావిలిపాడురాముఁడు ఉద్దగిరికృష్ణుఁడు గుత్తిరాముఁడు వెలుగోటికేశవుఁడు మంగాంబుధిహనుమంతుఁడు నల్ల బల్లిచెన్నుఁడు ఊటుకూరిచెన్న కేశవుఁడు కోవెలగుంట్లగోపాలకృష్ణుఁడు ఓగునూతులనృసింహుఁడు కోనచెన్న రాయఁడు శ్రీరంగమురంగనాథ స్వామి ఒంటిమెట్టవీరరఘురాముఁడు చుక్కపల్లిచెన్నుఁడు కోసువానిపల్లె

చెల్లపిల్ల, నెల్లూరు. అధ్యాత్మసంకీర్తనములలో చదివిచూచి నంతలోఁ గానవచ్చిన వివి. కడమట్టఁబరిశీలించినపై నింక నెన్నియగునో !

సంకీర్తనముద్రాసామ్యములు.

తాళ్ళపాకఅన్నయ తిరుమలాచార్యులకు నిన్నూఅవర్ల ములకుఁ దర్వాతికాలమున క్రీ 1650 ప్రాంతముల వర్తిల్లినక్షేత్రయ్యయును క్షేత్రయ్య కించుమించుగా నిన్నూఱేండ్లతర్వాత వర్తిల్లినత్యాగరాయల వారును నిట్లే యనేకదివ్యస్థలముల దేవతలపై సంకీర్తనముల రచించిరి. తాళ్ళపాకవా రాయాదేవలకుఁ దిరుపతి వేంకటేశ్వరునితో నభేదము గల్పించి వేంకటేశ్వరనామముద్ర యుంచినట్లు క్షేత్రయయు నాయాక్షేత్ర ములదేవతలకు మువ్వగోపాలునితో నభేదము గల్పించి మువ్వగోపాల ముద్రను సంకీర్తనములకుఁ గూర్చెను. త్యాగరాయలవా రాయాక్షేత్ర ములదేవతలఁ బేరొక్కనుచుఁ గడపటిచరణమునఁ దనపేరే ముద్రగా వెల యించిరి.

రాజస్తుతిపరాఙ్ముఖత్వము దేవతార్చనవిగ్రహములను గోల్పో వుట మొదలగువిషయములు కొన్ని యన్నమాచార్యునకును, త్యాగ రాజునకును సమానముగాఁ దటస్థించినవి. అన్నమాచార్యుని శృంగారసం కీర్తనరచనాంశము క్షేత్రయ్యగాను అధ్యాత్మసంకీర్తనరచనాంశము త్యాగ య్యగాను నవతారముదాల్చె ననఁజెల్లును. అన్నమాచార్యునట్లు సంకెల్లు వేసి చెరలోనుంచుట స్వామికృపవలన నాక్లేశము తొలఁగిపోవుట రామ దాసుగారికిని గలిగెను.

అన్నమాచార్యుని పలుకుబళ్లు.

అన్నమాచార్యుని సంకీర్తనములభాష పశ్చిమాంధ్రదేశమున వాడుకగన్నది. ఆతనిపలుకుబళ్లు చాలా కృష్ణరాయలయుఁ దదాస్థానక

వులయు రచనలలోని కెక్కినవి. రాయలతోఁ దఱచుగాఁ దిరుపతికి వచ్చి స్వామిసన్నిధిని తాళ్లపాకవారిసంకీర్తనముల వినుచుండుటచే నాయా కవులకు వీరిపలుకుబళ్లు సుపరిచితము లయి యుండివచ్చును. మచ్చుకుఁ గొన్ని:—

చిగురుఁగొమ్మనఁ జేవ, మీసాలపై తేనియల్, సందుసుడిమాయలు, తంగేటిజున్ను, నూతులుత్రవ్వితే బేతాళాలుబయల్పడును, కోలగర్గెర, పొరిపిడంగాయములు, గోవాళ్లు, చిందువందు, తలపూవాడక,

తాళ్లపాకవారి సంకీర్తనముల ఛాయలు వేమన పద్యములలోని కెక్కినవి.

ఛాయాపహారులు.

తనసంకీర్తనచ్ఛాయాపహారులను —వా రెవరో పేరు తెలియదు— అన్నమయ కటువుగా గర్హించెను.

రామక్రియ.

వెఱ్ఱులాల మీకు వేడుక కలితేను।
అఱ్ఱువంచి తడు కల్లంగరాదా ॥ పల్లవి ॥

ముడిచి వేసినపువ్వు ముడువ యోగ్యముగాదు।
కుడిచివేసినపుల్లె కుడువఁగాఁ గాదు।
బడి నొకరుచెప్పినఁ బ్రతిచెప్పఁ బోతేను।
అడరి శ్రీహరికి నది అరుహము గాదు ॥ వెఱ్ఱు ॥ 1

గంపెడుముక దినఁ గా నొక్కవరిగింజ।
తెంపునఁ గలసితే తెలియునెట్టువచ్చు।
జంపులం బలవరించఁగ నొకమంచిమాట।
ఇంపై తే హరి యందు కిచ్చునా వరము ॥ వెఱ్ఱు ॥ 2

ఉమిసినతమ్మలో నొకకొంత కప్రము ।
సమకూర్చి చవిగొని చప్పరించనేల ।
అమరంగ ఛాయాపహారము చేసుక ।
తమమాట గూర్చితే దైవము నగఁడా ॥ వెఱ్ఱు ॥ 3

చిబికివేసినగిండ చేతఁ బట్టఁగనేల ।
గబుక కెంగిలిబూరె గడుగంగ మఱియేల ।
తొంబుకకవిత్వాల దోషాలఁ బొరలితే ।
దిబుకార నవ్వఁడా దేవుఁ డైనాను ॥ వెఱ్ఱు ॥ 4

మించుచద్దికూటిమీఁద నుమిసినట్లు ।
మంచి దొకటి చెప్పి మఱి చెప్పకేరక ।
కంచుఁ బెంచు నొక్కగతి నదికితే మట్టి ।
పెంచువలెనే చూచుఁ బెరుమాళ్లు వాని ॥ వెఱ్ఱు ॥ 5

పుచ్చినట్టిపండు బూఁజిలోనన వుండు ।
బచ్చనకవితలు బొతిగావు యెందు ।
ముచ్చుఁ గన్నతల్లి మూల కొదిఁగినట్లు ।
మ్రుచ్చిమి నుతు లేల మ్రొక్కరో హరికి ॥ వెఱ్ఱు ॥ 6

ఉల్లిదిన్నకోమ టూరక ఉన్నట్లు ।
జల్లెడ నావాలు జాఱిపోయినట్లు ।
కల్లలు చెప్పి యాకత కుత్తరములీక ।
మెల్లనే ఉండితే మెచ్చునా దైవము ॥ వెఱ్ఱు ॥ 7

నేతిబీఱకాయ నేయి అందు లేదు ।
రాతివీరునికి బీరము ఇంచుకా లేదు ।
ఘాత బూరుగుఁబండు కడుపులోన దూది ।
వీతులనుడుగులు యెక్కనా హరికి ॥ వెఱ్ఱు ॥ 8

ఇరుగువా రెఱుఁగరు పొరుగువా రెఱుఁగరు।
గొరబై నమాటలు గొణఁగుచునుందురు।
పరులఁ గాదందురు బొతిగారు తాము।
విరసు లట్టివారి విడుచు దేవుండు ॥ వెట్టు ॥ 9
ఎన్నఁగ శ్రీవేంకటేశుఁ డాళ్ళపాక।
అన్నమాచార్యులు అఖిలదిక్కులు మెచ్చ।
ఉన్నతితోఁ బాడి రొకఁ డెవ్వఁడో తాను।
సన్న నొరసునట సమ్మతా హరికి ॥ వెట్టు ॥ 10

అన్న. అధ్యా. 196 తేకు.

పాడి.

నరసింహా రామకృష్ణ నమో శ్రీవెంకటేశ।
నరుగ నాశత్రుల సంహరించవే ॥ పల్లవి ॥
బావతిట్లకు శిశుపాలునిఁ జంపిన।
యేవకోపకాఁడవు. నేఁ డెందు వోయితివి।
నీవాఁడ నని నన్ను నిందించీ శత్రువును।
చావఁగొట్టి వాని నిట్లె సంహరించవే ॥ నర ॥ 1
దానుని భంగించేటితఱిఁ గసిపుఁ జంపిన।
యీసుకోపకాఁడ విపు డెందు వోతిని।
మేసుల నీలాంఛనాల మించి నన్ను దూషించీ।
సాసించి శత్రువును సంహరించవే ॥ నర ॥ 2
కల్లలాడి గూబయిల్లు గై కొన్న గర్వఁ జంపిన।
యెల్లఁగాఁగఁ గోపకాఁడ వెందువోతివి।
యిల్లిదె శ్రీవెంకటేశ యీనీమ్నాదిపాటలు।
జల్లన దూషించుశత్రువు సంహరించవే ॥ నర ॥ 3

అన్న. అధ్యా. 878 తేకు.

చాలా కోపగాఁ డయి యీసంకీర్తనలు రచించి నాఁడు. కవితా శత్రు వెవ్వఁడో యీతనిఁ గాసిపఱిచిన ట్లున్నాఁడు.

భాషావిశేషములు.

చక్కఁగా గ్రాంథికభాషను నేర్చినవాఁ డయినను నీతఁడు సంకీర్తనములలోఁ జాలాచోట్ల వాడుకభాషనే యుపయోగించినాఁడు. సంకీర్తనలక్షణమున నాతఁడు చెప్పినదానికి మనుమఁడు చినతిరుమలయ్య యిట్లు తెలుఁగుచేసినాఁడు.

క॥ పల్లవనారీస్తుచ్ఛా
ద్యుల్లాసమనోజ్ఞబంధురోక్తులు చవులై
చెల్లును గ్రామ్యము లైనను
వల్లీసక ముఖ్యనాటకాదిక ఘణితిఁ ॥

క॥ జగతిఁ గడుఁ జెల్లుబల్లిఁ
నగి నగి భాషించునట్టి నానుడి పలుకుల్
తగ దన రహిఁ జెడుఁ బువ్వుల
సొగ సుడుగఁ బసికి కంపుసూపినభంగిఁ ॥

వచ్చీని పోయీని చేసీని ఆడులా చేయరంటా చిముడుతా ఏమి చెప్పేదమ్మా అమ్మలాలా అయ్యలాలా ఏవూరికేవూరు యేనాటి ఋణము (సంధికూర్పవలసిన-చోట్లు కూర్పక వ య ఆగమములుచేర్చుట) పోయె ఆయె ననుటకు పోయ ఆయ అనుట, లోకవాడుక దినదినకొత్తలు (వైరినమాసములు) ఇత్యాదివిధముల వాడుకభాష నీకవులు ప్రయత్నముతోఁ గోరి ప్రయోగించినారు. అరవములోవలె నీకవులు ఉదంతతద్ధర్మార్థకక్రియాజన్య విశేషణములకు సమాసములో ద్రుతముచేర్చిరి. పోవుం ద్రోవ చెప్పుంబలుకులు ఇత్యాదులు. దీమసపుఁజారివార (వారలార అను

టకు) కట్టివార (వారలారఅనుటకు) ఇట్టిప్రయోగము నాచనసోమనయు 'వెట్టివార పిడుగు ప్రేసినఁ దలటొప్పి యూగునే' అని చేసెను. నాచన సోమనరచనల యనుకృతు లీసంకీర్తనములలోఁ జాలఁ గలవు. 'ఎదిరి కిన్మడఁచువాఁడు తనకుఁ దగరంబు సఱచు నెంతటిభర మ్ము' నాచనసోమన నానుడి యిది 'ఎనలేక యెదిరికి యినుమడిచేవానికి తనకు తగర మడువఁ డడ వయ్యానా' అని సంకీర్తనమున కెక్కినది.

నిఘంటువుల కెక్కని దేసితెలుఁగుపలుకు లీసంకీర్తనములలో నెన్నో కలవు. అట్టివాని నెల్ల నేకరించి వేఱుగా నిఘంటువులకుఁ బరిశిష్టములు వెలయింపఁ దగును.

కవితారీతులు.

అన్నమాచారుఁడు నరసన్న (కవికర్ణరసాయనకర్త?) పెద తిరుమలయ్య చిన్న—శబ్దార్థశుద్ధి గలిగిన వరకవులు. అన్నమయ మతీసరిగాఁ బోతనవలె సహజకవితావిశారదుఁడే. స్వామి పలికింపఁగా దాను పలికితి ననిచెప్పు కొన్నాఁడు. ఆతఁ డాడినది యమృతకావ్యము పాడినది పరమ సంకీర్తనము నయినది. అన్నమయ తెలుఁగు నొడికారమునఁ గడుదిట్ట. సంస్కృతమునఁగూడ సత్కవితారచన నేర్పినవాఁడు. పెద తిరుమలా చార్యాదులు సంస్కృతాంధ్రాది భాషలలో నన్నమయవలె విద్వాంసులు. పెదతిరుమలాదులరచనలలో పాండిత్యప్రకర్షము పదబంధపుజిగిబిగి యధికముగా నుండును, అన్నమాచార్యసంకీర్తనములును శృంగార మంజరియు తేటతేటగా తేలికతేలికగా తియతియ్యగా హాయిహాయిగా గోస్తనీద్రాక్షాగుళుచ్ఛములవలె నాస్వాద్యములయినవి. వానియర్థవిశేషములు శ్రోతలహృదయములలో సులువుగాఁ జొరఁబాఱి వానిని చూఱగొని కొనిపోయి యేడుకొండల నెక్కించి భగవంతునిపాదార విందముల పజ్జ నడంకువతో నత్తియుండునట్లు చేయఁగలవి! అన్నమాచార్యుఁడు

తిరుపతి కొండమీఁద జగదేకనాథుఁడు ప్రత్యక్షమై వెలసియున్నాఁడని ఓహోప్రజలారా నామాటవినుఁడు దర్శించి కృతార్థులు కండు రండు రండని రెండుచేతు లెత్తి యాహ్వానించినతీ రాలకింపఁదగినది.

రామక్రియ.

చాలెద నిదియే సత్యము సుండో।
చేటులే దతని సేవించినను॥ పల్లవి॥

హరి నొల్లనివా రసురలు సుండో।
సుర లీతని దాసులు సుండో।
పరమాత్ముఁ డితఁడె ప్రాణము సుండో।
మరుగక మఱచిన మతిలే దింకను॥ చాలెద॥ 1

వేదరక్షకుఁడు విష్ణుఁడు సుండో।
సోదించె శుకుఁ డచ్చుగ సుండో।
ఆది బ్రహ్మ గన్నాతఁడు సుండో।
యేదెస వెదకిన నితఁడే ఘనుఁడు॥ చాలెద॥ 2

యిహపర మొసఁగను యీతఁడె సుండో।
వహి నుతించె బార్వతి సుండో।
రహస్య మిదివో రహి శ్రీవేంకట।
మహీధరంబున మనికై నిలిచె॥ చాలెద॥ 3

అన్న. అధ్యా. 138 తేకు.

వైష్ణవు లనఁగా నిట్టివారట:—

ఆహిరి.

మదమత్సరము లేక మనసు వే డైపోవ।
పదరిన యాసలవాఁడుఁవో వైష్ణవుఁడు॥ మద॥

ఇట్టు నట్టుఁ దిరుగాడి యేమైనాఁ జెడనాడి ।
పెట్టరంటాఁ బోయరంటాఁ బెక్కు లాడి ।
ఎట్టివారి నైనా దూఱి యెవ్వరినైనాఁ జేరి ।
వట్టి యాసలఁ బడని వాఁడువో వైష్ణవుఁడు ॥ పల్లవి ॥ 1
గడనకొఱకుం జిక్కి కాముకవిద్యలఁ జొక్కి ।
నిడివి నేమైనాఁ గని నిక్కినిక్కి ।
ఒడలి గుణముతోడ వుదుటువిద్యలఁ జూల ।
వడదాఁకి బడలనివాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥ 2
ఆవల వొరులఁ జెడనాడఁగ వినివిని ।
చేవమీఱి యెవ్వరినిఁ జెడనాడక ।
కోవిదు శ్రీవెంకటేశుఁ గొలిచి పెద్దలకృప ।
వావివర్తన గలవాఁడువో వైష్ణవుఁడు ॥ మద ॥ 3

అన్న. అధ్యా. 9 తేకు.

ధన్నాసి.

వైష్ణవులు గానివార లెవ్వరు లేరు ।
విష్ణుప్రభావ మీవిశ్వ మంతయుఁ గాన ॥ పల్లవి ॥
అంతయు విష్ణుమయం బట మఱి దేవ ।
తాంతరములు గల వననేలా ।
భ్రాంతిఁ బొంది యేభావము భావించి ।
నంతటనే పుణ్యా లౌట దప్పదుగాన ॥ వైష్ణ ॥ 1
ఎవ్వరిఁ గొలిచిన నేమిగొఱంత మఱి ।
యెవ్వరిఁ దలఁచిన నేమీ ।
అవ్వలివ్వల శ్రీహరిరూపు గాని వా ।
రెవ్వరు లే రని యెఱుక దోచినఁ జాలు ॥ వైష్ణ ॥ 2

అతిచంచలంబైన యాతుమ గలిగించు ।
కతమున బవాుచిత్తగతులై ।
యితరులఁ గొలిచిన యెడయక యనాథ ।
పతి తిరువేంటపతి చేకొనుఁగాక ॥ వెష్ణ ॥ 3

అన్న. అధ్యా. 6 తేకు.

భూపాళం.

ఏకులజుఁ డేమి యెవ్వఁడైననేమి ।
ఆకడ నాతఁడే హరి నెఱిఁగినవాఁడు ॥ పల్లవి ॥

పరగిన సత్యసంపన్నుఁడైన వాఁడే ।
పరనిందనేయఁ దత్పరుఁడు గానివాఁడు ।
అరుదైన భూతదయానిధి యగువాఁడే ।
పరులుఁ దానే యని భావించువాఁడు ॥ ఏకుల ॥ 1

నిర్మలుండై యాత్మనియతిఁ గలుగువాఁడే ।
ధర్మతత్పరబుద్ధిఁ దగిలినవాఁడు ।
కర్మమార్గములు గడవనివాఁడే ।
మర్మమై హరిభక్తి మఱవనివాఁడు ॥ ఏకుల ॥ 2

జగతిపై హితముగాఁ జరియించువాఁడే ।
పగలేక మతిలోన బ్రఖికినవాఁడు ।
తెగి సకలము నాత్మఁ దెలిసినవాఁడే ।
తగిలి వేంకటేశు దాసుఁడయినవాఁడు ॥ ఏకుల ॥ 3

అన్న. అధ్యా 47 తేకు.

లలిత.

విజాతు లన్నియు వృథావృథా ।
అజామిళాదుల కది యేజాతి ॥ పల్లవి ॥

జాతిభేదములు శరీరగుణములు ।
జాతిశరీరము నడిఁ దోడనె చెడు ।
అతుమ పరిశుద్ధం బెప్పుడును అది నిర్దోషం బనాది ।
యీతల హరివిజ్ఞానపు దాస్యం బిదియొక్కటె పో సుజాతి ॥విజా॥ 1

హరి యిందరిలో నంతరాత్ముఁ డిదె ।
ధరణి జాతిభేదము లెంచిన ।
పరమయోగు లీభావ మట్టమదము భవనికారమని మానిరి ।
ధరణిలోనఁ బరతత్వ జ్ఞానము ధర్మమూలమే సుజాతి ॥ విజా ॥ 2

లౌకికవైదిక లంపటులకు నివి ।
కైకొనునవశ్య కర్తవ్యంబులు ।
శ్రీకాంతుఁడు శ్రీవేంకటపతినేసిన సంపాదనమిందఱికి ।
మేకొని యిన్నియు మీఱినవారికి మీనామమే సుజాతి ॥ విజా ॥ 3

అన్న. అధ్యా. 177 తేకు.

నాదనామక్రియ.

ప్రపన్నులకు నిది పరమాచారము ।
విపరీతాచారము విడువఁగ వలయు ॥ పల్లవి ॥

భగవదపచారము భాగవతాపచారముఁ ।
దగులక దేవతాంతరము మాని ।
నగధరు శరణము నమ్మి యాచార్యుని ।
బగి వాయనిదే పరమవైష్ణవము ॥ ప్రప ॥ 1

దురహంకారము దుఃఖము సుఖమునుఁ ।
బొరయక ప్రాకృతుల పొంతఁ బోవక ।
దరిశనాభిమానాన ధర్మము వదలక ।
పరిశుద్ధి నుండుటే పరమవైష్ణవము ॥ ప్రప ॥ 2

ఉపాయాంతరము లొల్లక భక్తి చేపట్టి ।
యెపుడూఁ దీర్థప్రసాదేచ్ఛతోడ ।
నిపుణత శ్రీవేంకట నిలయుండై గతియని ।
ప్రపత్తి గలుగుటే పరమవైష్ణవము ॥ ప్రప ॥ 3

అన్న. అధ్యా. 166 చేకు.

లక్ష్మీవిలాసము:—

గుండక్రియ.

రూకలై మాడలై రువ్వలై తిరిగీని ।
దాకొని వున్నచోటఁ దా నుండ దదివో ॥ పల్లవి ॥

ఒకరిరాజుఁ జేసు నొకరి బంటుగఁ జేసు ।
యొకరికన్నిల వే యొకరికి నమ్మించు।
యొకచోట నున్నధాన్య మొకచోట వేయించు ।
ప్రకటించి కనకమే బ్రమయించీ జగము ॥ రూక ॥ 1

కొందరిజాళెలు నిండు కొందరికి సొమ్ములవు ।
కొందరిపుణ్యులఁ జేసుఁ గొందరి పాపులఁ జేసు ।
కొందరికొందరిలోనఁ గొట్లాట వెట్టించు ।
పండె మాడినటువలెఁ బచరించు పసిఁడీ ॥ రూక ॥ 2

నిగనిగమనుచుండు నిక్షేపమై యుండు ।
తగిలి శ్రీవేంకటేశు తరుణియై తానుండు ।
తెగనిమాయైయుండు దిక్కుదెసయై యుండు ।
నగుతా మాపాల నుండి నటియించుఁ బసిఁడీ ॥ రూక ॥ 3

అన్న. అధ్యా. 92 చేకు.

తత్త్వవిచారణ:—

భూపాళం.

చెప్పవే నన్ను మన్నించి శ్రీసతి నాకు ।
ఎప్పుడును జింతించే నిదే పనై నేను ॥ పల్లవి ॥

పొలసి నీరూప మెట్టు పొడసూపేవో ।
ఎలమి నాభాగ్య మింక నెట్టున్నదో ।
అలరి నా కేబుద్ధి ఆన తిచ్చేవో ।
కలిగిననీమాయ యేగతిఁ గడచేనో ॥ చెప్పవే ॥ 1

వరుస నాకెట్లాఁ గైవస మయ్యేవో ।
ఇరవై నాజన్మ ఫల మెట్లున్నదో ।
పరగ నామతికెట్లు పాయకుండేవో ।
కరుణానిధిని నిన్నే కరణి మెప్పించేనో ॥ చెప్పవే ॥ 2

పనిపడి యెట్లా నీభక్తి యిచ్చేవో నా ।
మనసుచంచల మెట్టు మట్టు పడీనో ।
ఎనలేనినాతలఁపు లెట్టేఁగి శ్రీవేంకటేశ ।
నను నేలితివి యెట్లా నాకోరిక చెల్లీనో ॥ చెప్పవే ॥ 3

భౌళి.

పట్టినచోనె వెదకి భావింపవలెఁ గాని ।
గట్టిగా నంతర్యామి కరుణించును ॥ పల్లవి ॥

ఇంటిలోనిదీపకే యిట్టె తప్పక చూచితే ।
వెంటనే కొంతవడికి వెలుఁగిచ్చును ।
అంటి కానరాని తనయాత్మ తప్పకచూచు ।
కొంచెఁ దనయాత్మయును గొబ్బునఁ గాన్పించును ॥ పట్టి ॥ 1

మించికఠినపురాతిమీఁదఁ గడువ వెట్టితే ।
అంచెలఁ దానే కుదురై నయట్లు ।
హెంచి హరినామ మేప్రొద్దు నాలికతుదను ।
ఎంచి తలఁచఁదలఁచ నిరవౌ సుజ్ఞానము ॥ పట్టి ॥ 2

ఒక్కొక్కయడుగడుగె ఒగి ముందు వెట్టితే ।
ఎక్కువౌ కొండైన నెక్కుఁ గొనకు ।
ఇక్కువశ్రీవేంకటేశు నిటు దినదినమును ।
పక్కునం గొలిచితె బ్రహ్మపట్ట మెక్కును ॥ పట్టి ॥ 3

లలిత.

ఆడుతాఁ బాడుతా నీతో నట్టే ముద్దు గునుసుతా ।
వోడక నీదండ చేరి వున్నారమయ్యా ॥ పల్లవి ॥

ఆనఁ దల్లిదండ్రిమోము లట్టె చూచి శిశువులు ।
యేసుఖదుఃఖములుఁ దా మెఱుఁగనట్లు ।
వాసుల శ్రీపతి మిమ్ము వడి నాత్మఁ దలఁచుక ।
యీసులఁబుణ్యపాపము లెఱుఁగమయ్యా ॥ ఆడుతా ॥ 1

ఏలినవారు వెట్టఁగా నేపునఁ దొత్తులు బంట్లు ।
ఆలకించి పరులఁ బో యడుగనట్లు ।
తాలిమి శ్రీపతి మీరు తగ మమ్ము రక్షించఁగా ।
యేలని యేమియుఁ గోర నెఱుఁగమయ్యా ॥ ఆడుతా ॥ 2

చేతఁ జిక్కి నిధానము చేరి యింటఁ గలవాఁడు ।
యేతులఁ గలిమిలేము లెఱుఁగనట్లు ।
ఆతుమలో శ్రీవెంకటాధిప నీ వుండఁగాను ।
యీతల నేవెలుతులు నెఱుఁగమయ్యా ॥ ఆడుతా ॥ 3

ఖైరవి.

కరుణానిధి నీవే కనుఁగొంచు నున్నాఁడవు ।
యిరవై నాలో నున్నాఁడ వేది గతి యింకను ॥ పల్లవి ॥

పేరుచున్నవి నాలోనఁ బెక్కువికారములు ।
వూరుచున్న వెనైనినా వూహ లెల్లాను ।
చేరుచున్న వొకొక్కటే నేనా సెన కోరికలు ।
యీరీతి నున్నాఁడ నాకు నేది గతి యింకను ॥ కరు ॥ 1

పట్టుచున్నవి నానాప్రకృతులవోజలు ।
వుట్టుచున్నవి యనేకభోగేచ్ఛలు ।
చుట్టుకొనుచున్నవి సులభపువేడుకలు ।
యిట్టివి నానడకలు యేదిగతి యింకను ॥ కరు ॥ 2

నందడింపుచున్నవి సారెకు నామమతలు ।
ముందువెనకై వున్నవి మోహా లెల్లా ।
చెండె నీపై భక్తి శ్రీవెంకటేశ్వర ।
యెందునూ నీవే కాక యేది గతి యింకను ॥ కరు ॥ 3

అన్న. అధ్యా. 238 తేకు.

లలిత

సమో నారాయణ నావిన్నప మిదివో ।
సమానుఁడఁగాను నీకు సర్వేశ రక్షించవే ॥ పల్లవి ॥

మనసు నీయాధీనము మాటలు నీ వాడేటివే ।
తనువు నీవుట్టించినధన మిది ।
మునునీపంపున నిన్ని మోచుకున్నవాఁడ నింతే ।
వెనక ననున్ను నేరాలు వేయక రక్షించవే ॥ సమో ॥ 1

భోగము లెల్లా నీవి బుద్ధులు నీవిచ్చినవి ।
యీగతి నాబతుకు నీ కిరవై నది ।
చేగదేర నీవు నన్నుఁ జేసినమానిసి నింతే ।
సోగల నాయజ్ఞానము చూడక రక్షించవే ॥ నమో ॥ 2

నెలినీవే లోనీవే వేడుకలెల్లా నీవే ।
కలకాలమును నీకరుణే నాకు ।
యిల శ్రీవెంకటేశ నీవేలుకొన్న బంట నింతే ।
నెలవు దప్పించక నీవే రక్షించవే ॥ నమో ॥ 3

అన్న. అధ్యా. 285 చేకు.

పెండ్లి తిరునాళ్లు:—

సామంతం.

పసిఁడి యట్టంత లివె పట్టరో వేగమె రారో ।
దెసలఁ బేరంటాండ్లు దేవుని పెండ్లికిని ॥ పల్లవి ॥

శ్రీవెంకటేశ్వరునికి శ్రీమహాలక్ష్మికి ।
దైవికపుఁ బెండ్లిముహూర్తము నేఁడు ।
కావించి భేరులు మ్రోసె గరుడధ్వజంబెక్కి ।
దేవతలు రారో దేవుని పెండ్లికిని ॥ పసిఁడి ॥ 1

కందర్ప జనకునికిఁ గమలాదేవికిఁ బెండ్లి ।
పందిలి లోపలం దలఁబోలు నేఁడు ।
గందమూ విడె మిచ్చేరు కలువడాలు గట్టిరి ।
అందుక మునులు రారో హరి పెండ్లికిని ॥ పసిఁడి ॥ 2

అదె శ్రీవెంకటపతి కలమేలుమంగకును ।
మొదలి తిరుణాళ్లకు మొక్కేము నేఁడు ।

యెదుల నేగేరు నీరే యిచ్చేరు వరము లివె।
కదలి రారో పరువపునులు పెండ్లికిని ॥ పసిఁడి ॥ 2

అన్న అధ్యా. 234 తేకు.

రామక్రియ.

గరుడధ్వజంబెక్కి కమలాతు పెండ్లికి।
పరుషలదివో వచ్చిబైపై సేవించను ॥ పల్లవి ॥

పాడిరి సోభాన నదే భారతియు గిరిజయు।
ఆడిరి రంభాదులైన అచ్చరలెల్ల।
కూడిరి దేవతలెల్ల గుంపులై శ్రీవేంకటాద్రి।
వేడుకలు మీఱఁగ శ్రీవిభుని పెండ్లికిని ॥ గరుడ ॥ 1

కురిసెఁ బువ్వులవాన కుప్పలై యెందు చూచిన।
మొరసె దేవదుందుభి మ్రోఁత లెల్లను।
బెరనె సంపద లెల్ల పెంటలై శ్రీవేంకటాద్రి।
తిరమైమించిన దేవదేవుని పెండ్లికిని ॥ గరుడ ॥ 2

వేసిరి కానుక లెల్ల వేవేలు కొప్పెరల।
పోసి రదే తలఁబాలు పుణ్యసతులు।
ఆసల శ్రీవేంకటేశుఁ డలమేలుమంగఁ దాను।
సేసలు వెట్టిన యట్టి సింగారపు పెండ్లికిని ॥ గరుడ ॥ 3

అన్న. అధ్యా. 204 తేకు.

వెంకటేశ్వరస్వామిపెండ్లి తిరునాళ్లు మన యన్నమాచార్యుఁడే తొలుత వెలయించినవాఁడుగాఁ దోచుచున్నాఁడు. ఆగమ శాస్త్రమున వివాహోత్సవముచేయుచున్న మాన్యుఁడే కన్యాదాతగావర్తిల్లనగునని కలదట. కనుకనే శ్రీపాదరేణు మాహాత్మ్యమనిట్లున్నది.

శ్రీలలరంగ మంగమును శ్రీహరి కెన్నఁడు దారవోయుచోఁ।
దాళులపాక యన్నమయ దాఁగడిగెంబదముల్, ధరిత్రిమా।
తాళుపాక చిన్ననపదంబులు పాడిన నాడె సర్వరాట్ ।
శైలవిభుండు తత్పదరజంబును మాకు నొసంగఁజెల్లదే ॥

శకుంతలా పరిణయ కృత్యవతరణిక నిట్లున్నది.

"మఱియు నమ్మహాదేవుండు మదీయ మాతామహ వంశశిఖా రత్నంబగు నన్నమాచార్యునకు జామాతరుండనిపించుకొని, భవదీయ సంకీర్తనంబు లాలించిన కర్ణంబుల నితర సంకీర్తనంబు లాలించనని ప్రతిజ్ఞ గావించెనట."

దేవాలయములో సంవత్సరోత్సవములను తెల్లుదేశమున కళ్యాణోత్సవములనీ ద్రవిడదేశమున బ్రహ్మోత్సవములనీ నేఁడు పేర్కొనుట కలదు. ఆలయములలో స్వామిప్రతిష్ఠజరగినవాళ్లే యీ యుత్సవములనాళ్లట. శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మప్రతిష్ఠితుఁడు గనుక ఆప్రతిష్ఠజరగించిన బ్రహ్మవేర తిరుపతి వర్షోత్సములు బ్రహ్మోత్సములయ్యెననీ దాని ననుసరించి దక్షిణదేశపు దేవోత్సములకెల్ల బ్రహ్మోత్సవములని పేరు సంకమించెననీ అయుత్సవములలో కళ్యాణము జరుపుట తెల్లుదేశమునఁగ్రొత్తగాఁగలిగిన యాచారమని శ్రీపరవస్తు రామానుజస్వామి ఎం. ఏ., గారు చెప్పుచున్నారు.

బ్రహ్మోత్సవము :—

అహిరి.

నానా దిక్కుల నరు లెల్ల ।
వానల లోనని వత్తురు గదలి ॥ పల్లవి ॥
సతులు సుతులుఁ బరిసరులు బాంధవులు ।
హితులు గొలువఁగా నిందరును ।

శతనహస్ర యోజనవానులు సు ।
వ్రతములతోడని వత్తురు గదలి ॥ నానా ॥ 1

ముడుపులు జాళెలు మొగిఁ దలమూటలు ।
కడలేనిధనము గంతలును ।
కడుమంచిమణులు కరులు తురగములు ।
వడిగొని చెలఁగుచు వత్తురు గదలి ॥ నానా ॥ 2

మగుటవర్ధనులు మండలేశ్వరులు ।
జగదేకపతులుఁ జతురులును ।
తగువేంకటపతి దర్శింపఁగ బహు ।
వగల సంపదల వత్తురు గదలి ॥ నానా ॥ 3

అన్న. అధ్యా. 331 తేకు.

అంపకాలు:—

ముఖారి,

భోగీంద్రులును మీరుఁ బోయి రండు ।
వేగిన మీఁదటి విభవములకు ॥ పల్లవి ॥

హరుఁడ పోయిరా అజుఁడ నీవునుంబోయి ।
తిరిగిరా మీఁదటి తిరునాళ్లకు ।
సురలు మునులు భూసురులు పోయిరండు ।
అరవిరి నిన్నాళ్లు నలసితిరి ॥ భోగీం ॥ 1

జముఁడపోయిరా శశయు నీవునుఁ బోయి।
సుముఖుఁడవై రా సురలఁ గూడి ।
గుములై దిక్పతులు దిక్కులకుఁ బోయి రండు ।
ప్రమదాన నిన్నాళ్లు బడలితిరి ॥ భోగీం ॥ 2

నారద సనక సనందనాదులు ।
భూరి విభవములఁ బోయి రండు ।
దూరముగాఁ బోకిట్టె తొరలి వెంకటగిరిఁ ।
జేరి నన్నిట్లనే సేవించుఁడి ॥ భోగి ॥ 3

అధ్యా. 35 II వాల్యం.

ఇంతవఱకు అధ్యాత్మసంకీర్తనలే ఉదాహరించినపి
శృంగారసంకీర్తనలు గూడఁ దెండు:—

కేదారగౌళ-అటతాళం.

నీవు గాఁగా నేను గాఁగా
నేఁటి కాయఁ బోయను ।
మీవంటి చులుకనివారము మేమైతే
మేల్కొసంతలేసిపనులు నేఁడౌను ॥ పల్లవి ॥

మంచిగంధము నెఱపూఁత పూసుకొని
మావాడ కాతఁడు రాఁగాపోఁగాఁ జూచి ।
పొంచులు మాయింటిపంచ నుందువట
బోగాలవారమఁటే ।
ఎంచనేటికి తప్ప నీమగఁడైతే
యిలువెళ్లకుండ నరికట్టుకొని వల ।
పించవలెఁగాక వూరివారిమీఁద
పొంచులుండవచ్చునా యోచెలియ ॥ నీవు ॥

ఎమ్మెకాఁ డాతఁడు మావీథి నిలుచుండి
యెవ్వరితోనో మాటలాడఁగా విని ।
కొమ్మరో చూపెట్టుకొనివుందువట
గుట్టు విడిచివున్నామా ।

అమ్మరో అతఁడు నీమగఁడై తే
ఆన లిడుకొని వుండవలెఁగాక ।
దిమ్మరికి తెవై మాయింటిచుట్టూ
తిరుగులాడ నాయమా ॥ నీవు ॥ 2

నాయముగా అలమేల్మంగ వెంకటనాథుఁడు
ననుఁగూడి నవ్వినంతలోనే ।
ఓయమ్మ నేఁజెల్ల పూర నాఁట చాట
వున్నపనులవారమా ।
పాయక అతఁడు నీపతియైతే పక్క
పవ్వళించి వుండవలెఁ గాక ।
కాయనికాపులు పూయనిపూతలు గట్టి
కాపురాలు గుత్తగొందురకె ॥ నీవు ॥ 3

శేషా. వ్రాతప్రతి.

(రాగము పేరు లేదు)

కటకటా అయ్యో కాంత నింత యేపుదురా ।
అటమటముగాదు నీయానసుమ్మీ నిజమయ్య ॥ పల్లవి ॥
కొసరినా నిన్నేకాని కోపించినా నిన్నే కాని ।
కసరినా నిన్నేకాని కాదన్నా నిన్నే కాని ।
విసరినా నిన్నేకాని వేసరినా నిన్నే కాని ।
ఇసుమంతైనా అన్యమెఱుఁగదయ్యా ॥ కట ॥ 1
అలసినా నిన్నేకాని ఆఁకొన్నా నిన్నేకాని ।
పిలిచినా నిన్నేకాని పేరుకొన్నా నిన్నేకాని ।
సొలసినా నిన్నేకాని సోకనాడినా నిన్నేకాని ।
కలనైనా తలఁపెందూ కలుగదు గిదవయ్యా! ॥ కట ॥ 2

కొనియాడినా నిన్నే కాని గుంపించినా నిన్నే కాని ।
పనివినా నిన్నే కాని పాడినా నిన్నే కాని ।
మనసిచ్చి యలమేలుమంగపతి వేంకటేశ ।
యెనసితివి మాచెలినింక నేచ నేమిటికయ్యా ॥ కట ॥ 8

ఆళ్వార్లు—అన్నమాచార్యుడు.

ద్రవిడవేదాంతగ్రచనమునకై శఠకోపయతీంద్రు లవతరించినవిధముగా నంధ్రవేదాంతరచనమునకై యన్నమాచార్యుఁడవతరించినాఁడు.

శఠకోపయతి వైశాఖమాసమున విశాఖానక్షత్రమున నవతరింపఁగా-నన్నమాచార్యుఁడును వైశాఖమాసమున విశాఖానక్షత్రమున నవతరించినాఁడు. శఠకోపయతి పదునాఱేండ్లవయసువాఁడయినతర్వాత సర్వవిద్యలు గోచరించి ద్రవిడసంకీర్తనములు రచింప దైవానుగ్రహమందఁగా - నన్నమాచార్యుఁడును నల్లె పదునాఱవయేట స్వామిప్రత్యక్షమైయుద్బోధింపఁగా సంకీర్తనరచనము సాగించెను. శఠకోపయతి శ్రీతిరువేంగడనాథునినిమ్నాదను నింకననేకదివ్యస్థలములలోని విష్ణుమూర్తులమీఁదను సంకీర్తనములు రచింపఁగా నన్నమాచార్యుఁడును ప్రధానముగా శ్రీవేంకటనాథునిమీఁదను నింకననేకపుణ్యస్థలముల విష్ణుమూర్తులమీఁదను సంకీర్తనలు రచించెను. శఠకోపయతిస్వామికౌస్తుభాంశమున జన్మించినట్లు విజ్ఞులు విశ్వసింపఁగా నన్నమాచార్యుఁడు స్వామినందకాంశమున నవతరించినట్లు ప్రాజ్ఞులు పరిగణించిరి.

పెరియాళ్వార్లు (విష్ణుచిత్తులు) తులసీవనమున జనించిన గోదాదేవిని రంగనాథస్వామి కొనఁగి పెండ్లిచేసి మామగా రయిన్నల్లె యన్నమార్యులుగూడఁ బద్మసరోవరమున జన్మించినయుంగాంబికను వేంకటేశ్వరస్వామికిచ్చి పెండ్లిచేసి మామగా రయ్యెను.

ఇట్టిమహా త్త్వముగలవాఁడు గనుకనే తిరుపతివేంకటేశ్వరస్వామి సన్నిధి నీతనికి, నీతనివంశమునకుఁగూడ నానాఁడఖండగౌరవ మలవడినది.

అంధ్రసంకీర్తనములు—ద్రవిడపాశురములు.

ఆళ్వార్లు రచింపఁగా నరవమున ద్రావిడవేదమనీ పంచమాగమ మనీ పేర్కొనఁబడుదివ్యప్రబంధము నాల్గువేలసంకీర్తనములు పాట్లులు (సీసపద్యాదులవంటివి) కలదికాఁగా అన్నమాచార్యుఁ డొక్కఁడే రచించినయంధ్రవేదము ముప్పదిరెండువేలపాటలు గలది. ఈసంకీర్తనలు దివ్యప్రబంధముల ననువర్తించియే పరమాత్మునకు భక్తజీవులకు పతిపత్నీభావము నాయికానాయకభావము కల్పించి యుజ్జ్వలరసానుభూతి నొదవించుచు ననేకదేవాలయములలోనియర్చామూర్తుల సభివర్ణించుచు శరణాగతిమహా త్త్వమును బ్రతిపాదించుచు నింక ననేకవిధముల లోకనీతి ధర్మోద్బోధభూతదయాదివిశేషాంశముల వెలయించుచు నెంతో నింతగా వేడుకగా సంగీతసారస్యముతో సవరనిభాషతో వేదవేదాంతేతిహాసాది సూక్తి తదర్థప్రతిపాదనములతో వెల్విరిసి పెరియవాచ్చాంబిళ్ళైవంటిమహా వ్యాఖ్యాత వెలసెనేని యఖండానందతాండముగాఁ బెదపెద్దవ్యాఖ్యాచమత్కారములు త్రప్పితీయఁదగినట్లు విజ్ఞాననిధులై విరాజిల్లుచున్నవి.

తిరువాయ్‌మొఝి మొదలగు దివ్యప్రబంధరచనల కివి తీసిపోవు. దేశప్రజాదార్భాగ్యముచే నివి వెలసిననాఁటనుండి నేటిదాఁక రహస్యరక్షలో నున్నవేకాని రాణ కెక్కవయ్యెను. అన్నమాచార్యులయుఁ దత్పుత్రపౌత్రులయుఁ బ్రాభవము చెల్లునప్పుడు వారే స్వామికి వైభవములు కల్పించునప్పు డుత్సవములందేకాక యనుదినమును సీసంకీర్తనములు స్వామిసన్నిధిని విన్నపించుట జరగిది. తమతర్వాత నట్లు జరగుటకుఁ గూడ వారు వసతులు గల్పించిరి. తర్వాతఁ గొన్నాళ్లట్లు తనరె

నేమో ! ఇందుకుఁ దార్కాణగాభ్యజనగోష్ఠులవారు తొలుదొలుత తాళ్ల పాకవారి సంకీర్తనములనే యాలాపింతురు. కాని యిటీవల వీనియెఱుక మఱుగుపడిపోయినది. వీనిజన్మస్థానమగు తిరుపతిలోనే వీనిప్రాభవము వెలయ లే దనఁగా నిఁక నితరస్థలములమాట చెప్పనేల ?

ఈ సంకీర్తనములు తెల్లునాఁటివిష్ణ్వాలయములలో దివ్యప్రబంధ ములుగా నిత్యసంకీర్తనార్హ్యములుగా నెగడఁదగినవి. ఆయాదేవాలయముల యధికారులును ప్రభుత్వమునారును వీని కర్హ్యమయినయాదరము కల్గింతు రుగాక ! త్యాగరాజకీర్తనలవలె నివి సంగీతపుఁజమత్కారములు రాగ స్వర విహారములు పుక్కిలించునవిగా నున్నవో లేదో నిరూపించుయో గ్యతనాకు లేదు. గానవిశారదులే దానిఁగనుఁగొనఁ దగినవారు.

ఈ సంకీర్తనఫలములు గాయకులగానామృతమునఁ దోగి మాగి యాస్వాద్యము లయినప్పుడే వానితీయన తెలియనగును.

శ్రీవేంకటేశ్వర వైభవము.

ఉపనిషన్మంత్రములవలె శ్రీవేంకటేశ్వరమూర్తి తొలుత నాయా మతములవారికిఁ గొంతకొంత యానుకూల్యము గొల్పు నవయవాలంకా రాదికముతో వెలసి తన నిజాంతరంగమును నీరు కొలఁది తామరయన్న ట్లుపాసకు లగువారి యోగ్యత కొలఁదిగా గోచరింపించుచు మహిమాభి రామమైరహికెక్కినది. పలుమతములువారు పలుదెఱఁగుల వేంకటేశ్వ రుని భావించుచుండుట నన్నమాచార్యుఁడును వివరించినాఁడు.

(చూ. 26 పుట. పీఠిక.)

శివుఁడని, శక్తియని, భైరవుఁడని, జినుఁడని, స్కందుఁడని, తమ తమ నిర్ణయముల కనుకూలము లయిన రూపలేఖలను బ్రమాణములను జూపుకొనుచు పలుమతములవారు పలుకుబడి చెల్లించుకొనుచు వైవిధ్య

ముతో నర్చించుచు వచ్చిన శ్రీవేంకటేశమూర్తిని ఆళ్వారాచార్యుల యభివర్ణనానాగుణముగావిష్ణుమూర్తినిగాశ్రీరామానుజాచార్యులవారు క్రీ. పదొకొండవ శతాబ్దిలో విఖ్యాతపటిచిరి. సింహాచలముశ్రీకూర్మము మొదలగు స్థలములఁగూడ నిట్టి నిర్ధారణములే వారు చేసిరట!

పర్వతారణ్యమధ్యస్థమై, దుర్గమమై పలుమతముల పలుకుబడికి చెల్లుబడికి లోఁబడుచు, పూజాపురస్కారములు సరిగా సాగక, ఎవరో ప్రగాఢభక్తిపరులగు నిశితవ్రతులే నిలువఁ దగిన ట్లున్న స్వామి సన్నిధిని శ్రీవైష్ణవుల స్థానపతిత్వమును స్థాపించి శ్రీరామానుజులు తమకు రామాయణోపదేశముచేసిన గురువులు తిరుమలనంబిగారిని శిష్యులు ఆనందాళ్వార్లను ఇద్దఱు జియ్యంగార్లను ఇర్వదినల్గుర నేకాంగులను సదా స్వామిని గాచియుండునట్లుచేసిరి.

వైఖానసాగమ విధానమునకు తిరుపతి ప్రధానక్షేత్రము. ఇది మధ్యరంగముగా నాంధ్రద్రవిడకర్ణాట దేశములందు విష్ణ్వాలయములలో వైఖానసాగమ ప్రకారమునఁ బూజోత్సవాదికము లెప్పటనుఁడియో సాగుచున్నవి. స్వామి కీయుభయులు నుభయరక్షకులు.

పదునాల్గవ శతాబ్దిలో దేశికులవారును వారిశిష్యులును మనవాళ మహాములును వారిశిష్యులును స్వామివైభవములకు విఖ్యాతిగూర్చిరి. పదునైదవ శతాబ్దిలో అహోబలమఠప్రతిష్ఠాపకులు శఠకోపయతులును, వారిశిష్యుఁడన్న మాచార్యుఁడును స్వామివైభవమునకుఁబ్రఖ్యాతిగొల్పిరి. అన్నమాచార్యుఁడొకసంకీర్తనమున:—

"నేనొక్కండ లేకుండితే నీకృపకుఁ బాత్ర మేది
పూని నావల్లనే కీర్తిఁ బొందేవు నీవు."

అనెను. అతఁడు స్వామిసన్నిధి నివసించి సంకీర్తనములు సాయించుట చేతను, పైయెల్లరు రాజుల నాకర్షించుకొని వారికృతముగాను స్వకృత

శతనహస్ర యోజనవాసులు సు ।
వ్రతములతోడని వత్తురు గదలి ॥ నానా ॥ 1

ముడుపులు జాళెలు మొగిఁ దలమూటలు ।
కడలేనిధనము గంతలును ।
కడుమంచిమణులు కరులు తురగములు ।
వడిగొని చెలఁగుచు వత్తురు గదలి ॥ నానా ॥ 2

మగుటవర్ధనులు మండలేశ్వరులు ।
జగదేకపతులుఁ జతురులును ।
తగువేంకటపతి దర్శింపఁగ బవ్వు ।
వగల సంపదల వత్తురు గదలి ॥ నానా ॥ 3

అన్న. అధ్యా. 331 లేకు.

అంపకాలు:—

ముఖారి,

భోగీంద్రులును మీరుఁ బోయి రండు ।
వేగిన మీఁదటి విభవములకు ॥ పల్లవి ॥

హరుఁడ పోయిరా అజుఁడ నీవునుంబోయి ।
తిరిగిరా మీఁదటి తిరునాళ్లకు ।
సురలు మునులు భూసురులు పోయిరండు ।
అరవిరి నిన్నాళ్లు నలసితిరి ॥ భోగీం ॥ 1

జముఁడపోయిరా శశయు నీవునుఁ బోయి।
సుముఖుఁడవై రా సురలఁ గూడి ।
గుములై దిక్పతులు దిక్కులకుఁ బోయి రండు ।
ప్రమదాన నిన్నాళ్లు బడలితిరి ॥ భోగీం ॥ 2

ముగాను ఆలయ గోపురారామ మార్గసోపానాది నిర్మాణములను ఉత్స వవిశేషములను బెంపొందించుటచేతను వైష్ణవమతపు శరణాగతి మాధు ర్యముచేతను కలౌవెంకటనాయక యన్ననూత్తికిఁ దార్కాణగా లోక రక్షకమై యాపన్నివారకమై ప్రజ్వరిల్లుచుండు స్వామిమాహాత్మ్యవిశే షముచేతను పదునై దవ శతాబ్దిలో తిరుపతి క్షేత్రము భక్తపరిషత్తులరాక పోక లధికముగా గలదై జనరంజకమై వర్ధిల్లినది. పదునాఱవ శతాబ్దిలో విజయనగర చక్రవర్తి శ్రీకృష్ణరాయఁడు, నంతకుఁ బూర్వుఁడు సాళ్వనర సింగరాయఁడును వమవిజయము లెల్ల శ్రీవేంకటేశ్వరానుగ్రహమున వెలసినవే యన్నవిశ్వాసముగలవారయి దిగ్విజయ యాత్రలలో శ్రీవై ష్ణవాచార్యులను, కవీశ్వరులను, శ్రీవేంకటేశ్వర విగ్రహమును దోడఁ గొంపోవుచు శ్రీవేంకటేశ్వరభక్తిని దేశ మెల్ల వెల్లివిరియించిరి. దిగ్వి జయ యాత్రా రంభములందు విజయ నిర్వాహాంతములందు వారు శ్రీతిరుపతి వేంకటేశ్వరస్వామి దర్శనము చేసికొని కానుకలర్పించుకొను చునుండెడివారు. శ్రీకృష్ణరాయఁడు క్రీ 1512 నుండి, 1528 దాఁకనేడు తూర్లు తిరుపతి కివిచ్చేసెను.

తొలితూరి:— ఇర్వురుభార్యలతో వచ్చిస్వామికి నవరత్నఖచితకిరీ టమును కర్పూరహారతికి ఇరైవ్వయిదువెండిపళ్లెములను భార్యలచే స్వామి పాలాగగింప బంగారుగిన్నెను,

రెండవతూరి:— శ్రీభూదేవుల కనేకాభరణములను,

మూడవతూరి:— 5 గ్రామములను,

నాల్గవతూరి:— ముప్పదివేలవరహాలతో స్వామికి కనకాభిషేక మును కొన్నియాభరణములను తాళ్లపాకగ్రామమును (చిన్నాదేవిచే) కంఠమాల ఏదకము ఒక గ్రామమును (తానే) నవరత్నప్రభావళియను మకరతోరణమును,

అయిదవతూరి:— కంఠమాలను పదకమును ఆనందవిమానపుబం గారుపూతకు ముప్పదివేలవరహాలను పులికాపునిర్వాహమునకు వెయ్యి వరహాలను ఉదయన్నై వేద్యమునకు 500 వరహాలను,

ఆఱవతూరి:— కొన్ని భూములను,

ఏడవతూరి:— నవరత్నఖచితమయిన పీతాంబరమును నవరత్న ఖచితములయిన రెండువింజామరలను పదకమును పదివేలవరహాలను సమర్పించెను.

అచ్యుతరాయఁడు ప్రతివత్సరము స్వామికిఁ బ్రబంధపుస్నాంజలు లర్పించుచుండెను. సదాశివరాయఁడునుస్వామికెన్నో సేవలుచేసెను. దాన శ్రీవేంకటేశ్వరమాహాత్మ్యము దక్షిణభారతదేశమం దెల్లఁ బ్రజ్వరిల్లినది. పదునాఱుపదునేడు శతాబ్దుల తెలుగుప్రబంధములలో శ్రీవెంకటేశ్వర స్వామికి సమర్పితములే లెక్క కెక్కువగా నున్నవి. పుణ్యక్షేత్రయాత్ర లలో ముఖ్యములయిన యనేకవిష్ణ్వాలయ శివాలయ దేవతలతోపాటుగా పంతదాఁకఁగీర్తనీయమగుచున్న శ్రీవెంకటేశార్చామూర్తి పదునాఱవ శతాబ్దియారంభమున నుండి సర్వభారతదేశమునకు ముఖ్యార్చామూర్తి కాఁజొచ్చినది. బ్రాహ్మణుల మొదలుగాఁ బంచములదాఁక నన్నిజాతుల వారును తమయిండ్లలో శుభకార్యములు జరగునప్పుడు మనుముందుగా వెంకటేశ్వర దీపారాధన, సమారాధన, జరుపుట,ఇంట నెవరికిఁగాని యనా రోగ్యము కలిగినప్పు డాపద మ్రొక్కుల వాఁడని స్వామికి ముడుపు గట్టి కొండకు వచ్చి వడ్డితో ముడుపు చెల్లించుకొనుట సంప్రదాయమయి నది. తలనీలా లిచ్చువారు నిలువుదోపిల్లిచ్చువారు అనర్ఘ రత్నాభర ణము లిచ్చువారు బ్రహ్మోత్సవ కళ్యాణోత్సవాదులు జరిపించువారున్నై ప్రజలు, ప్రభువులు, మహారాజులు తండోపతండములుగా తిరుపతికి రాఁ

పోకలు జరపసాగిరి. భారతదేశమున నెక్కడగాని ప్రజలు తమకుఁ జేరైవ్ యున్న దేవాలయార్చామూర్తుల పేళ్లఁ బెట్టుకొనుటకలదు. కాళహస్తీశ్వరుడు, వరదరాజు, మల్లికార్జునుఁడు, పానకాలరాయఁడుఇత్యాది నామములు దాల్చినవా రాయాపుణ్యక్షేత్రములచేరిక గ్రామములవారని తెలివిడికలుగును. కాని వెంకటేశ్వర వెంకటాచలపతి త్యాదినామములు దక్షిణాపథమందెల్ల నూరూర నింటింట సర్వసామాన్యమై వెలయసాగినవి. శ్రీతిరుపతి వెంకటేశ్వరస్వామి పోలికగా ననేకప్రదేశములలో వెంకటేశ్వర దేవాలయములు వెలసినవి. దక్షిణాపథదేవాలయములలో శ్రీతిరుపతి వెంకటేశ్వరాలయమున కున్నంత యాదాయమే దేవళమునకు నుండదు. విజయ నగరరాజ్యము తర్వాత మట్ల మైసూరు తంజావూర్యాది రాజ్యములు నేటిజమీందారీలు స్వామి కెన్నో కైంకర్యములు జరపినవి. అవి నేఁడు ప్రజాస్వామ్యముచేఁ జిదికిపోయినను, పోవుచున్నను గూడ శ్రీవెంకటేశ్వరవై భవము ప్రజాసామాన్యపరమై యఖండమై యలరారుచునే యున్నది.

అన్నమాచార్యచరిత్ర పరిశోధనము.

ఈశ్వరసంకల్ప మెట్టిదోకాని తాళ్లపాకవారి యధ్యాత్మసంకీర్తనములు చదువుచుండునపుడు నాహృదయ తంత్రులలో ననురణనము సాగుచు పరమానంద పారవశ్యముకలుగుచు కర్తవ్యమేదో వ్యక్తమగుచున్నట్లుండును. ఈయన్న మాచార్యచరిత్రము ముద్రించుచు నందు సాళ్వనరసింహరాయనిదగ్గఱ నన్నమాచార్యుఁడు పాడిన శృంగారసంకీర్తనప్రతికము చదివి ఈకథనిజమా? ఇట్టికీర్తనము దొరకఁగలదా? ఉన్ననునది వేలకొలఁది సంకీర్తనములలో నెక్కడనున్నదోకదా అనుకొనుచుఁ జేతనున్న తాళ్లపాక శేషాచార్యులుగారి వ్రాతప్రతిని దెఱతునుగదా నరిగానా సంకీర్తనమే యందు నాకన్ను లెదురఁగానవచ్చెను. ఆనందమాయెను.

నాతోనిందుఁబరిశ్రమించుచున్న చిరంజీవి శ్రీనివాసాచార్యునకిది చూపి చెప్పి మఱొకసంకీర్తనము నంకెల విడిపించుకొనుటకుఁబొడినదాని ప్రతీకమును జదివి యిదికూడదొరకిన భాగుగదాయనఁగా ఇదిగో యిప్పుడే యిట్టి సంకీర్తనమును జదివితిని అని యాతడంతలోనే దానినెత్తియిచ్చెను. ఇట్లునాలుగు మూఁడు నాళ్లలోనే మాకుఁగావలసిన సంకీర్తనము లెన్నో పుటపుట దొరకసాగినవి ! అందుముఖ్యములఁ గొన్నింటి నీ పీఠికలో వెల్లడించితిని. ఇట్లు సంకల్పసిద్ధి సంతోషములతో పీఠిక రచించుచు దేవస్థానశాసనములలో మంగాపురమున తాళ్లపాక చినతిరుమలాచార్యుఁడు కట్టించిన కల్యాణవెంకటేశ్వర దేవాలయమున అన్నమాచార్యునివిగ్రహపుఁ బ్రతిష్ఠయు జరిగినట్లుండుటచే నదికలదేమోయని బరిశీలింపఁ బోఁదలచి మిత్రులతో ముచ్చటించితిని. మహమ్మదీయ విప్లవముచే పాడుపడి విగ్రహములు విరిగి సర్వధ్వంసమైయున్న యీదేవళమునొక పుణ్యపురుషుఁడు (సుందరరాజరాయస్వామి) స్వప్నోద్బోధమువలన వెదకివచ్చి చేరి చాల శ్రమపడి తిరుపతి కొండమీది దివ్యమంగళమూర్తి వలెనే మహనీయమై దర్శనీయమైయున్న యక్కడిమూలమూర్తిని చక్కఁజూచుకొని పూజాపురస్కారములు ఉత్సవాదులు కొలఁదియేండ్ల నుండి జరపుచున్నట్లును, వారప్పుడు తిరుపతిలోనే ఉన్నట్లును తెలియవచ్చెను. వారితో మిత్రులతో మూలమూర్తిని దర్శించి మాటమాట మీఁద తాళ్లపాకవారి విషయమెత్తఁగా తాళ్లపాకవారి దేవతార్చన విగ్రహోదులిక్కడికిఁ జేరినవనివారొక పెద్దకథ చెప్పిరి వానినెల్లఁజూపిరి. అందు అన్నమాచార్యునినాఁటి భజనచిఱుతలు, తులసితావళము, స్ఫటికహారము సాలగ్రామములు శ్రీవేంకటేశ్వర, తద్దేవ్యాదులదేవతార్చన విగ్రహములు ఆవిగ్రహములకు ఎత్తడి మకరతోరణము, వెండిఛత్రములు మొదలగునవియున్నవి. వారి శ్రీతాళ్లపాక సూర్యనారాయణయ్యగారొకఁడిరని వారిప్పుడు తిరుపతిలోనే ఉన్నారని యాసత్పురుషుఁడు తెలి

యఁజెప్పెను. పరమానందముతో తిరుపతికిఁ దిరిగివచ్చి యా శ్రీసూర్య నారాయణయ్యగారిని గలసికొంటిని. వాఁడు అన్నమాచార్యచరిత్రమును శ్రీతిరుపతి వేంకటేశ్వరప్రాచ్య విద్యాలయమునకు ఇచ్చినవారు. కడప జిల్లా మడితాడును బీదరికముచేఁబడినాడి అన్నమాచార్యాదులర్చించిన దేవతావిగ్రహములను సరిగా నర్చించనునుపుఁడక తిరుపతిలో దేవునిసన్నిధిఁ నర్పింపఁగోరి తెచ్చితిననియు దమపూర్వులేకట్టించిన దేవాలయము పునరుద్ధారము చెంది పూజాపురస్కారములుగలదై యున్నందుకు పరితోషించి యావిగ్రహములనెల్ల నక్కడనర్పించితిననియు వారుచెప్పిరి.

ఆనాఁడెప్పుడో యన్నమాచార్యుఁడు తనదేవతార్చన విగ్రహములు పోయినందుకు విలపించిన సంకీర్తనము తలఁపున గోచరించెను. (చూ. 46పుట. పీఠిక) నాడాతని కవిమరలఁదొరకెనేమో దొరకినప్పుడెంత సంతోషించెనో ఏమిచేసెనో తెలియదుగాని యయిదువందలయేండ్ల తర్వాత నాతనిభజనచిరుతలు తావళములు దేవతార్చన విగ్రహములు వెదకఁబోయినతీవ కాలఁదవిలినట్లు నాకన్ను లెదుటగానవచ్చుట, వారు వెలయించిన దేవళము పూజా పురస్కారములతో మరలవెలయుట, చూడఁగా నాకుఁ బరమాహ్లాదముగలిగినది. శ్రీయన్నమాచార్యుఁడు నిత్యసూరులతో నారదాది మహర్షులతో నాళ్వారులతోఁగలసి శ్రీవేంకటేశ్వరస్వామి పుష్కరిణీతీరమున ఆకాశగంగా ఝరులలో దరులలో సూర్యమండలములో నిత్యానంద విహారము సల్పుచుండెనని యానాఁటి వారానందించిరి. (చూ. 75పుట పీఠిక) అన్నమాచార్యుఁడుపరమప్రాప్యము శ్రీవేంకటేశ్వర సన్నిధానమేయని యనేక సంకీర్తనములలో గొంతెత్తి చేయెత్తిగొప్పగాఁజెప్పుకొనెను. ఆయన పరమపదమందిన ఫాల్గున బహుళ ద్వాదశి ప్రత్యబ్దికశ్రాద్ధదినముగాన యాతని కుమారుఁడు పెదతిరుమలాచార్యుఁడిట్లు తన తండ్రిగారి నాహ్వానించెను.

శ్రీరాగం.

దినము ద్వాదశి నేఁడు తీర్థదినము నీకు ।
జనకుండ అన్నమాచార్య విచ్చేయవే ॥ పల్లవి ॥

అనంత గరుడముఖ్యు లయిన సూరిజనులతో ।
ఘననారదాది భాగవతులతో ।
దనుజమర్దనుఁడైన వైవశిఖామణితోడ ।
వెనుకొని యూరగింప విచ్చేయవే ॥ దిన ॥ 1

వైకుంఠాననుండి యాళువారలలోపలనుండి ।
లోకపు నిత్యముక్తులలోన నుండి ।
శ్రీకాంతతోడనున్న శ్రీవేంకటేశుఁ గూడి ।
ఈకడనారగించ నింటికి విచ్చేయవే ॥ దిన ॥ 2


సంకీర్తనము తోడ సనకాదు లెల్లఁబాడ ।
పొంకపు శ్రీవెంకటాద్రిభూమి నుండి ।
లంకె శ్రీవెంకటగిరి లక్ష్మీ విభుఁడ నీవు ।
అంకెల మాయింటవిందు లారగించవే ॥ దిన ॥ 3

అన్న. అధ్యా. తొలకు.

మదరాసువిడిచి శ్రీతిరుపతి వేంకటేశ్వరుల సన్నిధిసేవకావింప వచ్చుటలో నాతొల్లటికోరిక తాళ్లపాకవారిరచనల సన్నిహితుని వెల్లడించుట. ఎంతప్రయత్నించినను నడ్డంకులచే నింకి పోవుచున్న నాసంకల్పపు టూటలు చక్కఁజేసుకొనుట కద నిప్పటికి సమకూడినది. ఈక్కడనున్న తాళ్లపాకవారి సంకీర్తనముల రాగిరేకు లన్నింటిని స్వాధీనముచేసికొంటిని. అస్మదీయుఁడు నాప్తుఁడై దోడుగా ననువర్తించు పరిశోధనకార్యసహాయ విద్వాంసుఁడు చిరంజీవి ఎ.వి.శ్రీనివాసాచార్యుఁడు వేలలెక్క నున్న రాగి



కల్యాణ వెంకటేశ్వరస్వామి



మంగాపురంగుడి



తాళ్లపాకవారి పూజా విగ్రహములు



తాళ్లపాకవారి చిరతలు

రేకుల భరము మోయుచు బడలుచున్నను సంకీర్తనముల స్వారస్యా స్వాదనమున శ్రమతీర్చుకొనుచు సర్వపరిశోధన సందర్భములందు జాకరూ కుఁడై తోడ్పడుచున్నాఁడు. మిత్రులై డైరెక్టరు శ్రీపరవస్తు వెంకట రామానుజస్వామి, ఎం. ఏ. గారు నాకీకార్య నిర్వాహములో సహాయపడు చున్నారు. దేవస్థానమునఁ బై ముఖ్యాధికారి లిందుకుఁ జాల ముచ్చట పడువారుగా నున్నారు. ఇఁకఁజక్కఁగా దాళ్లపాక సంకీర్తనముల ముద్ర ణము సాగగలదను కొందును. ముద్రితము లయిన సంకీర్తనములఁగొనిం టిని సంగీతసాహిత్యపరిపుష్టులు శ్రీఅనంతకృష్ణశర్మగారు స్వరవిన్యాసము తోఁ బ్రకటించుచున్నారు. ఇట్లన్నాళ్లకుఁ దాళ్లపాక మహనీయులస్వామి సేవాఫలము పరిపక్వమై సహృదయాస్వాద్య మగుచున్నది. అన్నమా చార్యాదులారా! ఆనందింపుడు! అయిదునందలేండ్లకుఁ బిదప మీయభీ ప్సితము లన్వర్థములుగావలసిన ట్లున్నదిగాఁబోలునుస్వామియనుగ్రహము!

సీ॥ చెక్కిళ్లఁ జిఱునవ్వు చిందుద్రొక్కెడుజోడ!
యేడుకొండవాఁడ! యేలుకొమ్మ
అలమేలు మంగాంబ చెలికాఁడ! యడుగడ్డు
దండాలవాఁడ! మా కండ వగుము
అమటమ్రొక్కులస్వామి! గోవింద గో
వింద సందడిపేల్ప! వందనమ్ము
కలియుగప్రత్యక్షకులదైవమా! యెల్ల
డెందాలవిహరించువింద! శరణు

గీ॥ పిండివంటకములు కుండలవండిన
యోరెములును మాత్ర లారగించి
భక్తులకుఁ బ్రసాదపఱుచు మహాభోగి
వరకటూడ! పరమపురుష! రక్ష!

సీ॥ నిలువుదోపుడు దోచు నెఱిదొంగతన మేమి ?
పాపములో హరియించు భావ మొక్కో-
నడ్డికాసులఁ గూర్చు వ్యాపార మది యేమి ?
మేలు పెంపొందించు లీల యొక్కో-
తలమోది నీలాలఁ దొలఁచిపుచ్చుట యేమి ?
చిక్కులం బెగటార్చు ఫక్కి యొక్కో-
ఏడుకొండలమీఁద వీడౌటయేమి ? స
హస్రారవసతిరహస్య మొక్కో-

గీ॥ ఏటివో యివి పెద్దలనాఁటిమాట.
లీశ్వరుఁడు సర్వభూతసుహృత్తు, సుహృదు
డాపదపహర్త, యనవార్త కలరి యట్టి
వాఁడ వను కన్నెఱిఁగి కొల్చినాఁడ నిన్నె !

శా॥ ఏరీ కోరి మనోజ్ఞపుష్పములు నీ కీయెన్మిదే[1] యంచు నా
త్మారామమ్మునఁ బూవఁజేసితి నహింసాదిప్రసూనంబు లే
నారాధించెద వీనిచే నిను ననంతాళ్వార్లకై ంకర్యపుం
దీరుల్ గా వని వేఱుచేసెదవె తండ్రీ ! వేంకటాధీశ్వరా !

---

1 అహింసా ప్రథమం పుష్పం పుష్పమింద్రియనిగ్రహః
క్షాంతిః పుష్పం దయా పుష్పం జ్ఞానం పుష్పమతః పరమ్ ।
సత్యం పుష్పం తపః పుష్పం భావపుష్పమథాష్టమమ్
ఏవమష్టవిధం పుష్పం విష్ణోః ప్రీతికరం పరమ్ ॥

శా॥ దూరంబేల పరంబు నీ విహామునందుఁ భక్తరక్షార్థమ
ర్చారూపంబు ధరించి యుంటివన నిచ్చల్ నిన్నె లోకన్ను చె
న్నారం గాంచెద దేహదేవకులమూలాధారమం దాసహ
స్రారంబుఁ సుఖ సత్య చి త్కలిత దీపారాధనల్ సేయుచుఁ !

చ॥ కరకరపల్కులఁ బిరుసు గల్గినశర్కర నన్నుఁ బాగుగాఁ
గరఁచిపొరంకొంటివి నిగన్నిగమిాఁగడపాల వీవు ని
ల్వరమున నాకు మార్దవము వచ్చెను నీకు ఘనత్వ మబ్బె ని
ర్ధారము రసాయనంబగుటపోలదె యుర్వికిఁ గ్రొత్తకోవగాఁ.

వే. ప్రభాకరశాస్త్రి.

అన్నమాచార్యచరిత్రలో.

సంస్కరణములు.

పుట	పంక్తి.	ఉన్నది.	సంస్కరణములు.
1	2	కాయజుఁగన,	జుకన,
	7	కీర్తినవ	కీర్తనపు
6	4	గావింప	గాసింప
	6	ఒంటు...యొక,	వంట...వక(వగ ?)
	24, 25	అరి, పర,	అఱి, వఱి,
10	22	జతు	జోత,
13	13, 14	నెరు, నోర,	నెఱు, నోఱి,
	15, 16	ముల,	ములు,
	20	ముద్రికల	ముద్రికలు
	21	బాణముల్	(పాదముల్ ?)
	25		వనములఁగోనేటివాఁడెతిమ్మప్ప పనివిన్న పరుసలవాఁడెతిమ్మప్ప
14	16	తలియేఱు	(తలయేరు ?)
20	19	నడగోపురము,	(నడిగోపురము ?)
24	7	యూగాళ	యూకాళ,
31	5	బాంధవా	(శాత్రవా ?)
34	8	కెంబట్టు కుళ్లాయి	కబ్బాయికుళ్లాయి ?
48	6	దండనేత్రు	(దండనేతృ ?)
43		17 బంతితర్వాత	16 బంతి ఉండవలెను

---

* 16 పుటలముద్రణమయిన తర్వాత, మూలపుత్రాతప్రతిదొరకెను దానిలోని పాఠభేదములుకొన్ని, ఉన్న పాఠములకు ఊహసంస్కరణములు కొన్ని.

అన్నమాచార్య చరిత్రము.

విషయసూచిక.

			పేజినెం
1	అవతరణిక	...	1
2	పొ త్తపినాడు	...	3
3	తాళ్ల పాక	...	3
4	అన్నమాచార్య వంశ్యులు	...	4
5	నారాయణుఁడు	...	5
6	నారాయణసూరి	...	8
7	అన్నమయజననము	...	9
8	అన్నమయబాల్యము	...	10
9	అన్నమయవిద్యలు	...	11
10	అన్నమయతిరుమలయాత్ర	...	11
11	అన్నమయకు దేవిప్రత్యక్షమగుట	...	15
12	అన్నమయకొండపై దివ్యస్థలములదర్శించుట	...	18
13	అన్నమయస్వామినిదర్శించుట	...	22
14	అన్నమయస్వామిపై శతకముచెప్పుట	...	24
15	వైఖానసార్చకు లన్నయమహిమగుర్తించుట	...	25
16	అన్నమయకువైష్ణవయతిచే పంచసంస్కారములు	...	27
17	అన్నమయపెండ్లి	...	29
18	సాళ్వనరసింగరాయఁడిన్నమాచార్యుదర్శించుట	...	31
19	నరసింగరాయఁడు విజయములందుట	...	32
20	అన్నమాచార్యుఁడుసంకీర్తనములుపాడుట	...	33
21	రాయఁడన్నమాచార్యుసత్కరించుట	...	33
22	రాయఁడన్నమాచార్యునిమరలఁబిలిపించుట	...	34
23	మరలఁ బాటలు పాడించుట	...	36

24	సంకెలవేయించుట	...	37
25	రాయలపశ్చాత్తాపము	...	39
26	అన్నమాచార్యుఁడురాజుననుగ్రహించుట	...	40
27	అన్నమాచార్యునిమహిమలు	...	42
28	అన్నమాచార్యపురందరదాసులచెల్మి	...	44
29	అన్నమాచార్యులరచనలు	...	45
30	అన్నమాచార్యసంతతి	...	46



శ్రీ

అన్నమాచార్య చరిత్రము

అవతరణిక

శ్రీయలమేల్మంగఁ జిరకృపాపాంగఁ
గాయజుగనతల్లిఁ గాంతామతల్లి
శ్రీవేంకటేశుఁ బోషితపద్మకోశు
సేవకపరతంత్రు జితదైత్యతంత్రు
దనుజకర్ణనము మాధవసుదర్శనము
నినకోటితేజంబు హేతిరాజంబు
నరహరిసంకీర్తి నవనిధు లొసగు
పరమోపకర్తఁ దాళ్ళపాకాన్నయార్యు
నాచారవిజితామరాచార్యుఁ దిరుమ
లాచార్యు ఘను మదీయాచార్యుఁ గొలిచి
యార్యులు విని యన్నమాచార్యవర్యు
చర్యకు మిగుల నాశ్చర్యంబుఁ జెంద
జలజాతవాసినిచనుబాలపుష్టిఁ
బలికెద నానేర్చుపరిపాటి నిపుడు
జననపరంపరాశతసహస్రములఁ
దెనుకకు మేము దుర్విషయానురక్తిఁ
గుత్సింభరుల మైనకొద వెల్లఁ దీఱ

రక్షించి మాయపరాధము ల్మఱచి
యేప్పుట్టువున మిమ్ము నెఱుఁగంగఁ జేసి
నీపాలివారిఁగా నియమించి మమ్ము
హరి మిమ్మునే కొనియాడుమాజిహ్వా
నోరులను గొనియాడ కుండంగఁజేసి
కంటు లేనట్టిలక్ష్మణగురుమతము
వంటినన్మతము మీవంటిదై వతము
తనవంటిగురుని నందఱిలోనఁ దెచ్చి
వనజాక్షు నేఁడు మావంటివారలకు
కరతలామలకంబుఁ గావించెఁ గనుక
అరయఁగఁ దాళ్ల పాకాన్నయాచార్యు
పరమోపకార మెప్పటికి డెందమున
నరయుచుఁ గొనియాడు టది యెప్పుగనుక
నాయనఁ జూచి మాయపరాధకోటు
లేయెడఁ దలఁచక యెడఁబాయ కెపుడు
నేయాపదలు మమ్ము నెనయక యుండ
మాయిలువేల్పవై మన్నించుకతన
నందను సద్వర్ణము తండ్రి ప్రియము
నొందఁ గీర్తించుట యుచితంబు గనుక
అరలేక యీయన్నమాచార్యచరిత
మెఱవక నీకు నే విన్నవించెదను
మన్నించి యలమేలుమంగతో నీవు
నిన్నుఁ బాయనిభక్తనికరంబుతోడ
నవధారు శ్రీవేంకటాచలాధీశ
అవధరింపుఁడు గురుహరిభక్తులార

పొ త్తపినాడు

అనయము నయము సొంపారుక్రొవ్విరులు
గొనబైన చెంగల్వకొలఁకులు చుట్టి
పొదలు గొజ్జంగపూఁబొదలు క్రిక్కిఁతిసి
వదలక వెలుఁగుకై వడి వెలుఁ గొందు
తెరువరుల్ త్రోవ నేతెంచి యేతెంచి
పొరిపొరిఁ గన్పుగన్పునఁ బొలుగారు
రసదాళిచెలుకతోరపుతుంట లంది
మిసిమైన ముంతమామిడిపండ్లువైన
నారసంబులచేత నచటిరాజనపు
పైరులు ముక్కారుఁబండు నెయ్యేడల
పాలనే పెరిగినపసిఁడిశెంకాయ
పాళెల నెడనీరు పట్టి పెట్టినను
అనఁటిపండులు మేసి యలసి పైఁ దవ్వి
గొనివచ్చి కోవెలల్ గ్రోలు నచ్చటను
నరిమిఁతునామేటినాటినానాఁటి
సిరు లింక నే మని చెప్పంగవచ్చు

తాళ్లపాక

అట్టిపొ త్తపినాఁటియూఁదల సిరుల
పట్టుఁగొమ్మ్మ తాళ్లపాక చెన్నొందు
అపురిఁ గేశవుం డనురమావిభుఁడు
చేపట్టి జనుల రక్షింపుచునుండ
వరికించియచ్చటి ప్రజలెల్ల మిగుల
పరుదంద మున్నూటయఱువదినాళ్లు
ఫలములచక్కిర పప్ప పెర్గు రోగు

చెలఁగేగు నావేల్పుచెంత నెంతయును
అఖిలదేవతలకు నది యాటపట్టు
నిఖిలసన్మునులకు నిజనివాసంబు
సిరిగొల్చునవనాథసిద్ధులు మున్ను
పరుసంబు రససిద్ధిఁ బడసినచోటు
నళినాళి తులసీవనములు వైష్ణవులు
వెలయుదు రెచ్చోట విష్ణుఁ డచ్చోట
నన్నిధిసేయు నిచ్చలునంద్రు మాను
లన్నియు నచ్చోట ననిశంబునుండు
నందు వసించు నయ్యఖిలభూసురులు
నిందిరారమణపదైకమానసులు
అతులితవేదవేదాంగపారగులు
జితసర్వకరణు లంచితతపోధనులు
కనుట గోవిందుమంగళవిగ్రహంబె
వినుట నారాయణవృత్తాంతచయమె
చేయుట కౌస్తుభాంచితపూజె తలఁపు
సేయుట మాధవశ్రీపాదయుగమె
కుడుచుట వనమాలిగొనుప్రసాదంబె
నడచుట నందనందననగరికిని
కాని దుర్విషయసంగతి కలలోన

అన్నమాచార్యవంశ్యులు

నైనఁ జేయగ నొల్ల రమ్మహామహులు
అందులో నొక్కధరామరేంద్రుండు
నందవరాన్వయార్ణవసుధాకరుఁడు
గురుభరద్వాజనగోత్రుండు పావ

హారబుద్ధి యాశ్వలాయనసూత్రశాలి
నారాయణుం డనునయవేది వేద
పారాయణుఁడు విష్ణువదభ క్తిరతుఁడు
అసఘుని విట్ఠలాహ్వాయుఁ గాంచె నతఁడు
కనియె నారాయణు ఘనయశోనిధిని
నతఁడు విట్ఠలుఁ గాంచె నతఁడు లోకైక
నుతుఁడైన నారాయణునితండ్రియయ్యె

నారాయణుఁడు

అలొకమరుండు నారాయణాహ్వయుఁడు
చక్కఁగాఁ దనవద్దఁ జదువకయున్న
నూటుకూ రనుపొరుగూరఁ బుట్టముల
చాటునఁ గొనిపోయి చదువఁజెట్టుటయు
ఆచుట్టములు వేడ్క సయగారియొద్ద
నాచిన్న పాపని నమరించి నిలుపఁ
గొదుకుచు గురుఁడును గొన్నాళ్లు తోడఁ
జదివెడుపడుచులచందంబు చూచి
సామంబుచేతనె చదివించి చూచి
యామీఁదఁగొన్ని నా ళ్లదలించి చూచి
మఱికొన్ని దినములు మై నొత్తిచెప్పి
వెఱపారఁ దఱుటున వేయించి చూచి
నూఱుమాటలు చెప్పి నులిపెట్టి చెక్కు
నూఱిపోసినఁగాని నుడుగు నోరికిని
రాకున్న నిదియెట్టురా గొంటు వీని
పోకలఁ జూడ నబ్బుర మయ్యె నాకు
నని యొక్కనాఁడు చి ట్టదలించి తిట్టి

అన్నమాచార్య చరిత్రము

మొనసినకోదండమున ప్రేలవేసి
కోలగగ్గెరఁద్రోసి గుంజిళ్లఁబెట్టి
పైలావు దొరుగంగ బడిపెట్టు పెట్టి
యీలాగు గావింప నెదురుమాటాడఁ
జాలక కన్నీరు జార బాలకుఁడు
ఒంటు సేసెద నని యొకకొంతసేపు
నింటివారలఁ జూచి యిటు కొంతసేవు
గడపుచు నందును గదతేరకున్న
బడిబడి పెట్లను బడి చాల బడలి
ఆయూర నొక చింతల మ్మనుళ్ళ
బాయనిగుడిఁ దాచుఁబొమ్ముండు ననుచు
జగమెల్లఁ జెప్పి యాశ్చర్యంబు నొంద
నెనకకుఁ దా నది వినియుండెఁ గనుక
కఱుచనీ నాబాధకంటె నాపాము
కఱచిననెగు లెల్లఁ గడ కేగుననుచు
కోపంబుతోడ నాగుడిలోని కరిగి
ఆపుట్టలోఁ దనహస్తంబు నిడిన
దేవి త్రికాలవేదిని గాన శిశువు
భావించి తోడ రూపమున నేతెంచి
బాలకు కాలసర్పము సొమ్ముపుట్ట
నేల కేలిడితి విందేల వచ్చితివి
అనుడు నారాయణుఁ డనుబాలకుండు
కనుదోయి కన్నీరు గదుర ని ట్లనియె
అరిమురిఁ జదువురా దని యయ్యవారు
పరచునాపాటులఁ బడ నోప కేను

అలసివచ్చితి నిట కన్న నద్దేవి
వలవదు నీ కేల వగపు నాతండ్రి
గొనబుమీఱిన పలుకులఁజోటిమామ
జనమేజయునకుఁ బ్రబన్నుఁ డైనాఁడు
ఆశంకరాదులు నతని వేఁడుదురు
కేశవుం డాశ్రితక్లేశనాశకుఁడు
మీతాళ్ళపాకలో మెలయుచునుండు
నాతామరసనేత్రు నాలయంబునకు
వలసుట్టి మ్రొక్కు మవ్వల వానికరుణ
నలరుచు సకలవిద్యలు నీకువచ్చు
అదియునుఁ గాక మూఁడవతరంబునను
వదలనికీర్తి మీవంశంబుఁదుందు
పరమభాగవతుఁడు ప్రభవించు శౌరి
వరమున జగదేకవల్లభుం డనుచు
అనుచు నంతర్హిత యైన నాపాపఁ
డనయంబు హర్షించి యరుదందినొనుచు
ఆతాళ్ళపాకకు నరిగి వేవేగ
జాతరూపాంశుఁ గేశవు గాంచి మ్రొక్కు
స్వామిగేహములకు వలచుట్టి కేలు
దామరల్ మొగిచి యత్తతి శరణొంది
స్వామి కేశవ సరస్వతిమామ విద్య
తామసింపక నాకు దయసేయు మనుచు
ఆమాధవునికృప నంబుజాసనుని
భామ యాతనిజిహ్వపైఁ బొదుకొనియె
వరగున మఱునాఁడు సని యర్భకుండు

గురునకు మ్రొక్కి మక్కువఁ దనతోడఁ
జదివెదుపదుచు లాచార్యుండు శాస్త్ర
విదులును జూచి నివ్వెఱఁ గంది పొగడ
పంచిన-చో చెల్లఁ బదమును గ్రమము
లొంచించ కతఁడు గ్రక్కునఁ జెప్పి మఱియు
క్రీయుశిఖ జటయు వర్ణక్రమనరణి
గ్రభినయక నిజవేదపాఠంబు సలిపి
కడమవిద్యలయందుఁ గడు నేర్పు గలిగి
కడక వారలమెచ్చు గైకొని వచ్చి
జగతి నందఱుఁ జూచి సర్వజ్ఞుఁ డనఁగ
మిగుల వాక్పాఠిమ మెఱయుచు నుండె

నారాయణసూరి

ఆతఁడు గనియె నారాయణసూరి
నాతతసకలవిద్యాధురంధరుని
నామహాత్ముఁడు లక్కమాం బనుపేరి
భామినీరత్నంబుఁ బరిణయం బయ్యె
ఆకల్పకములాశ యగుతాళ్ల పాక
యాకడఁగడలేని యభినవశ్రీల
మాదుపూరనునూర మాధవమూర్తి
నోదునీడై యాపెతో మాటలాడు
నాలక్కమాంబతో నాసూనివరుఁడు
మేలిసంపదల నర్మిలిఁ దెప్పదేలి
కటపట వేవురు గలుగంగ నేమి
కొడు కొక్కరుం డైనఁ గుల ముద్ధరించు
తనయ ందు గల్గినతనపుట్టు చెల్ల

ననయంబు సఫలమానని యిటువంటి
తనయులు లేమి నెంతయుఁ జింతనొంది
మన మింక నేవేల్పుమ్రొక్కుఁ బొచ్చెదము
అడిగినయపుడె యిష్టార్థంబు లెల్ల
నెడపక చేసేత నియనోపువేల్పు
గలఁడె లోకమున వేంకటభ ర్తదక్క
నలమేలు బలువేలు పైయుండు మనకు
మనకేల వలవనిమనికితం బనుచు
చనుదెంచి వేంకటస్వామిసన్నిధికి
దండిమై గారుడ స్తంభంబుదండ
దండంబు లిడుచు సంతానంబువేఁడ
వరదుఁడై వెంకటేశ్వరుఁడు తాఁబూను
బిరుదుగజ్జియల ముప్పిడికతారంబు
కలలోన నొసగ నక్కజ మంది తపము
ఫలియించె ననుచు దంపతు లేఁగి రంత


అన్నమయ జననము

రాజీవనయను వరప్రసాదమునఁ
దేజంబు మతియు నెంతే విస్తరిల్ల
లక్కమాంబకుఁ బుణ్యలావణ్యనిధికి
చక్కనిగ్రహము లుచ్చమున మూఁడలర
అనుపమలగ్నంబు నందు వైశాఖ
మున విశాఖను జగంబున నుల్లసిల్ల
జనియించె నన్నమాచార్యుండు శక్తి
మునికిఁ బరాశరమునిపుట్టినటులు
జనకుఁడు కారణజన్ముఁడై నట్లి


తనయున కాగమో క్తప్రకారమున
జాతకర్మము చేసి సకలవేదాంత
జాతచోదితమునై జలజోదరునకు
నామమై వినఁ బరిణామమై మున్ను
హేమాంబరుం డానతిచ్చినయట్టి
అన్నమయ్యాహ్వయం బతనికి నొనగె

అన్నమయ బాల్యము

పన్నినభక్తి నావసిబిడ్డఁ జూచి
అన్నయ్య అన్నప్ప అన్నమాచార్య
అన్న ర మ్మనుచు ముద్దాడుచునుండ
హరి నందకాంశజుం డగుట డెందమున
పరమసుజ్ఞానసంపద పొదలంగఁ
బుట్టుచు నతఁడు నేర్పునఁ దల్లి జిడ్డు
పెట్ట రమ్మని యుగ్గు పెట్టఁ బోయినను
పనిఁబూని తిరుమలప్పనిప్రసాదంబు
గొనుమని యనక లోఁగొనఁడు కేరుచును
నెడపక తొట్లో నిడి యెంతపాటు
పడి యెంతవడి జోలఁ బాడెనేనియును
వేంకటపతిపేరు వివరించి పాట
పొంకించకుండినఁ బోరూరడిలఁడు
కొండలప్పనికి మ్రొక్కు మటంచు ననక
యెండులాగుల జతు లొనరించఁ డతఁడు
ఈలీల శేషశై లేంద్రునిమోద
బాలినే పడియుండుఁ బసిబిడ్డఁ డయ్యె



పెద తిరుమలాచార్యులు, తిన్నమాచార్యులు



సంకీర్తనముల తొలిపేకు

అన్నమయ విద్యలు

నింతయై యంతయై యీడేతి బుద్ధి
మంతుఁడై పంచసమంబు లై నంత
నియతిమై గురుఁ డుపనీతుఁ గావించి
నయవేది నధ్యయంబు సేయించె
నన్నమాచార్యున కహినాయకాద్రి
వెన్ననివరముచే విద్యలన్నియును
నమితంబులగుచు జిహ్వారంగసీమ
తముఁ దామె సొచ్చి నర్తన మాడఁదొడఁగె
నాపిన్నప్రాయంబునందు నామేటి
యేపారఁ దనమది కిచ్చయైనట్లు
అడినమా టెల్ల నమృతకావ్యముగ
పాడినపా టెల్లఁ బరమగానముగ
తనకవిత్వమునకుఁ దనగానమునకుఁ
గనుఁగొని సకలలోకములు గీర్తింప
వేంకటపతిమీఁద వింతవింతలుగ
సంకీర్తనంబులు సవరించు నిచ్చ
అసమాననిజరేఖ యాత్మఁ గీలించి
వసుధ నటించుసంవర్తుభావమున

అన్నమయ తిరుమలయాత్ర

నింటివారలు పిల్చి యేమి చెప్పినను
గెంట నాడక పరికించి సేయుచును
జననియు నన్నయు జనకుండు వదినె
యును గొన్నిపనులు సేయుచుఁ దన్నుఁ బిలిచి

అన్నమాచార్య చరిత్రము

వసులకు కనవుఁ దేఁ బనుప బొలుండు
వెసనేఁగి వాఁడిలవిత్రంబు పూని
మరకతాఁకూరకోమలభర్మరుచులఁ
గరమొప్పు పచ్చనిగటిక వీక్షించి
పాపవల్లరుల శ్రీపతినామహేతి
నేపారఁ దఱుగు యోగీంద్రుచందమున
కెసిమస నొకపిడికెఁడు గోసి మఱియు
గసవు గోయఁగ బోయి కడవ్రేలుసోకి
వడియునెత్తురు నూచి వాక్రుచ్చి శౌరి
యడుగులు దలఁచి శ్రీహరి హరీ యనుచు
నీకోఁతకొలఁది నాదెఱిఁగిన వదినె
చేకోఁత పడఁగాదు చీరోఁత యనుచు
హరి చరాచరదేహి యని పెద్ద లనఁగ
నిరవొంద నెఱిఁగియు నిటునేయఁ దగునె
చిడిముడి నేమి చేసిన నంచుచేతి
కొడవలి నేల గ్రక్కునఁ బాఱవై చె
నెన్నటిచుట్టంబు లిటువంటివార
లెన్నటిబంధుండ నేను వారలకు
నీవట్టివెఱ్ఱి నా కేల కావింప
భావింప నాలోనఁ బాయ కెల్లపుడు
తల్లియుఁ దండ్రియు దైవంబు గురువు
నెల్లసంపదలు నై యెల్లచందముల
ననుబ్రోచు శేషాద్రినాథునిఁ గొలిచి
మనియెద ననుచు నెమ్మది పాదుపఱిచి
నలుదెసల్ పరికించి|నానావిధముల

విలసిల్లు శ్రీరాగవెల్లువల్ వోలె
దండెలుశ్రుతి గూడి తాళనంగతుల
దండిమద్దెలలు చిత్తరముగా మ్రోయ
నానందబాష్పము లడర నాగతుల
నానందనందను నంకించి పాడి
తన్మయు లగుచుఁ జిత్రపునాట్యగతులఁ
జిన్మయునందునే చిక్కి చొక్కుచును
సనకాదు లనుపేరఁ జనుదెంచు వారి
ననుపదంబు నిదిమహార్లోకమనుచు
గోవింద గోవింద గోవింద యనుచు
నావరుసనె నరహరి హరీ యనుచు
తిరుమల ప్పను నాదుదీరకమున్న
వరములప్పనిమ్రొక్కి వర్ణించువారి
నెరులందు రంగువన్నెలు పిసాళించు
నొరపై ననిడుదమయూరకంతముల
నటియించుకృష్ణాజినపుఁగిరీటముల
బటువై నబేగడపారుటాకులును
పీలికుచ్చుల నెక్కుపెట్టినదిండ్లు
ఫాలరేఖల నిండుపట్టినామములు
ఘనమైనశంఖచక్రములముద్రిక
పనుపడ దేవరబాణముల్ పూని
కోనేటిరాయఁడె కొండలవాఁడె
కానికరూకలఁ గనఁజాలువాఁడె
వరుసబంగరుమేడవాఁడె తిమ్మప్ప
వరములరాయఁడె వాఁడె తిమ్మప్ప|

అన్నమాచార్య చరిత్రము

గొడ్డురాలికినై నఁ గొమరుల నొసగి
నడ్డికాసులఁ గొనువాఁడె తిమ్మప్ప
అనుచుఁ బేరెమువారి యడుగుల నిడిఁ
దినుచై నకంచుటందియలు సారెకును
ఘల్లుఘల్లునపాతకములగుండియలు
ఝల్లుఝల్లును విలాసములును మెఱయఁ
గరములబొణిగెలఁ గడురమ్యముగను
పరిమజ్జనంబుల పజ్జనేఁగుచును
ముక్తిదాయకపురములు నేడుచూడ
యుక్తివేంకటగిరియొద్దనున్నట్టి
పల్లెలో గొల్లలపాలింటిశక్తి
నల్లారునని మును లనిశంబుఁ బొగడ
గనుపట్టునట్టి యాగ్రామంపుశక్తిఁ
గనుఁగొని బహునమస్కారముల్ జేసి
అళిపుళిసింగరి నర్చించి మ్రొక్కి
తలియేటిగుండు సందర్శించి కదలి
పెద్ద లెక్కుడుగాగఁ బేరొక్కనుచుండు
పెద్దయెక్కుడు గూర్మి పెనఁగొన నెక్కి
కపురంపుఁదావులు గడునూలుకొలుపు
గపురంపుఁగాలువఁ గడచి యంతంత
నామహాచలవీథి నలరారుపుణ్య
భూమిజంబులఁ బుణ్యభూముల జనుల
పావననదుల శోభనవస్తుతుల
సేవించి కొనుచు మచ్చికవచ్చివచ్చి
వేకువజామున వెడలి జా మెక్కి

దాఁక మిక్కిలి యెండఁదాఁకంగ నడిచి
యెన్నఁడుతల్లిప క్కిడసియొండెడల
నున్నట్టివాఁడు కాకుండుటవలన
కడపవాకిలిదాటికడయిండ్లకడకు
నడచుట మునుపు నెన్నఁడు లేదుగనుక
నాఁకట నసురుసురై చాలకుండు
మోఁకాళ్లముడుపు నిమ్ములఁ జేరవచ్చి
కమ్మని గణుపు చెంగట వాటమైన
తుమ్మెదతొలుల సందుల చల్లగాలి
రాణ దూరగ వింతరాగంబు పొసగ
వేణునాదముసేయువెన్నఁడో యనఁగ
పరువంపుఁదలిరుబొంపములఁ బెంపొలయు
మరకతశ్యామనిర్మలనిజాకృతుల
నెదురుచల్లనితావు లెసగించువెదురు
పొదక్రిందఁగూర్చుండి పొలయులేఁ జెమటఁ
దొడిగినచెప్పులతోడనే మిగుల
బడలిక నొకరాతిపై శయనింప

అన్నమయకు దేవి ప్రత్యక్షమగుట

నితరు లెవ్వరియాత్మ లెఱుఁగనియట్టి
యతనియాఁకలి జగదంబ తా నెఱిఁగి
యలమేలుమంగ తియ్యమునెయ్య మెసగ
బలుచన్నుఁగవతుదఁ బాలు చిప్పిలగ
మినుకారుక్రొక్కారుమెఱుఁగుచందమున
ఘనపయోధరములఁ గడుఁ జూడఁగలిగి

దినుఁడై నలేవువ్వుఁదిగొకై వడిని
మినసినబలుమొల్ల మొగడలఁ దనరి
వనుఁపై నరాచిల్క భాతిఁజక్కఁరలు
గొనరెదుపల్కులగొనబుచూపుచును
విరివింటివానిచే విడవింటినారి
దొరసినిక్కినకొప్పుతో నొప్పుమీఱి
కమనీయమగుచంద్రకళసోయగమున
నమృతాధరస్థలి నలరి చూపట్టి
కులుకుతావులతమ్మికొలనిభావమున
పొలుచుహంసకనాదములు బిడారించ
పెద్దముత్తైదువ పేర్మితో బాలు
నొద్దకు నేతెంచి యూరడింపుచును
పడుచ యేమిటి కిటుఁబడియున్నవాఁడ
వదలక లేచి రమ్మన్న నా శిశువు
బై కొన్నయాకలి బలుదవ్వు నడచి
రాకఁ గన్నులు గానరావు మాయమ్మ
అందుల కొకయుపాయముఁ జెప్పి నాకు
గందర్వజనకునిఁ గనఁజేయు మమ్మ
యనవుడు కమలామహాదేవి శిశువు
దనకృపామృతధారఁ దనిపి నొందించి
బాలక యామహాపర్వతేంద్రంబు
లాలితసకలనాల్గ్రామమయము
ఘనులకు నిది చెప్పఁగాళ్లు నెక్కఁగఁ
దీనదు నీచెప్పులు నడలించి వై చి
కనుఁగొనుకన్నులఁ గనవచ్చు ననిన


విని బాలుఁడట్లు కావింతు నే ననుచు
గ్రక్కునఁ బొదరకిలు దీసివై చి
యక్కొండ గనుఁ గొనునపుడు గన్నులకు
వనమాలికలచే సువర్ణరేఖలను
గనుపట్టుగొనవెండ్రుకలకురంగముల
వేణుబాణాసనవితతచక్రముల
రాణించి ధరణి వరాహావై ఖరుల
నారమానారాయణాకృతి గలిగి
శ్రీరామకృష్ణలక్ష్మీనృసింహాది
మూర్తులన్నియు నొక్కమొత్త మైనట్లు
వర్తింపుచున్న నావడువు వీక్షించి
మహితసాలగ్రామమయ మానటంచు
బహువిస్మయము లొంది ప్రణతులొనర్చి
యాజగజ్జననికి నభినందనంబు
లోజఁ గావింప నయ్యువతీలలామ
శౌరియుఁ బాను సిచ్చలు పొత్తు గలసి
యూరగించిన ప్రసాదాన్నముల్ దెచ్చి
పరిపరిరుచుల నేర్పడ నేదనేర
పెరిమతో భుజియింపఁ బెట్టి యూరార్చి
తిరుమలప్పని దేవదేవునిఁ గొలువ
నరుగు మటంచు నయ్యరవిందసదన
తొల్లింటికరణి కౌస్తుభరత్నహారు
నుల్లంబుమోదట నుండె నుండుటయు
శ్రీమూర్తులందులచిహ్నంబు లిపుడు
నామహాచలశిల లందు నింపొందు

అన్నమయ దేవిపై శతకముచెప్పుట

నత్తతి నలుదిక్కు లరసి యాశిశువు
చిత్తంబులోన నచ్చెరు వందుకొనుచు
కలయొ యాఁదోళమొ కాక నిక్కంబొ
కలవళంబో దీనికరణి యేకరణి
యని నిక్కమని యాత్మ నలరి యాపద్మ
తనకేల నిడుప్రసాదప్రభావమున
పరమసారస్వతపారీణుఁ డగుచు
సరసకవిత్వవాచాప్రౌఢి మెఱసి
యలమేలుమంగకు నాశుమార్గమున
నలలితంబుగ నొక్కశతకంబుఁ జెప్పె

అన్నమయ కొండపై దివ్యస్థలముల దర్శించుట

నానావిధావనోన్నతమైనట్టి
కోనేఱు గడతెంచి గురుపుణ్యవారి
కోనేఱుదానేఱుకొన్నమన్ననల
నీనేరు పరు దని యెల్లలోకములు
వినుతించునాతీర్థవిభుని సేవించి
చనుదెంచి యటకృతస్నానుఁడై యతఁడు
సేవంతిపూనీటిసెలయేటివఱుత
తావితామరలనిద్దంపుఁబుప్పొళ్ల
ముగ్గుల పరుసల మురిపెంబుచేత
నగ్గలంబైపొంగు నంబుపూరములు
పెనుసోబనాలుచూపెడుసోబనాలు
గనుపట్టుస్వామిపుష్కరిణిసోయగము



వరాహస్వామి.

అన్నమయ దేవిపై శతకముచెప్పుట

నత్తజి నలుదిక్కు లరసి యాశిశువు
చిత్తంబులోన నచ్చెరు వందుకొనుచు
కలయొ యాదోళయొ కాక నిక్కంబొ
కలవళంబో దీనికరణి యేకరణి
యని నిక్కమని యాత్మ నలరి యాపద్మ
తనకేల నిడుప్రసాదప్రభావమున
పరమసారస్వతపారీణుఁ డగుచు
సరసకవిత్వవాచాప్రౌఢి మెఱసి
యలమేలుమంగకు నాళుమార్గమున
నలలితంబుగ నొక్కశతకంబుఁ జెప్పె

అన్నమయ కొండపై దివ్యస్థలముల దర్శించుట

నానావిధావనోన్నతమైనట్టి
కోనేఱు గడతెంచి గురుపుణ్యవారి
కోనేటిదానేటికొన్నమన్ననల
నీనేరు పరుదని యెల్లలోకములు
వినుతించునాతీర్థవిభుని నేవించి
చనుదెంచి యటకృతస్నానుఁడై యుతఁడు
నేవంతిపూనీటిసెలయేటివఱుత
తావితామరలనిద్దంపుఁబొయ్యల
ముగ్గుల పరుసల మురిపెంబుచేత
నగ్గలంబైపొంగు నంబువూరములు
పెనుసోబనాలుచూపెడుసోబనాలు
గనుపట్టుస్వామిపుష్కరిణిసోయగము

వెండియుఁ జూచె నవిన్మయుం డగుచు
పుండరీకముల యొప్పుల కన్ను లయ్యె
నురగేంద్రుశిరసుపై నొకపాదమూఁది
చరణ మొక్కటి రసాస్థలి మోవఁ జాఁచి
డాకేలు పుడమి పడంతుక నలమి
యూకేలు కటినూఁది యనుర క్తిఁ జక్కఁ
బంటవలంతిగుబ్బలతావి మోవి
పంటితేనియ లొకపరి యూను తమిని
మోముదామరఁ జూచి మొగసిరి కేలి
తామరలనుశ్రుతిద్వయము నిక్కించి
సంకుచక్రములహా స్తమ్ములరెంటఁ
బొంకించు కరుణ చూపుల జొబ్బిలంగ
నాదరిఁ బెంపొందునాదివరాహు
నాదరంబునఁ గొనియాడి సేవించి
వలచుట్టుకొని వచ్చి వచ్చి కుందనపుఁ
బొలుపుల పెద్దగోపురము సేవించి
తరగనిఫలపుష్పతతితోడ నీడ
తిరుగనిచింత వర్తిల నమ్రుఁడగుచు
పరుసల కిష్టసంపద లిచ్చుపసిఁడి
గరుడగఁ భము పేర్మి గని సాగి మ్రొక్కి
కారుమించులకును గలరీతి ముద్దు
గారుపువ్వులు నొత్తుగాఁ బడి రాల
రమణబహ్మాండకరండ మంతయును
ఘుమఘుమతావులు గులికి వాసింపఁ
గనుపట్టునాచంపకపుఁబదఘ్రీణము

చనుదెంచి స్వామిపుష్కరిణిఁ బూజించి
తిమ్మప్పనికి నివేదితమైన మోద
బమ్మ యమ్మోదుపైఁడిపళ్లెరంబులును
వారకయమృతంపువారలు వట్టు
నూరివారలకు నో రూరించుచవుల
పరికరంబులచేతపడిఁ గదంబించు
పరిపరివిధముల భక్ష్యభోజ్యములు
వెన్నగాచిననేతివింతపచ్చళ్లు
సన్నరాజనపుఁ బ్రసాదంబుతోడ
పెన్నెలగుజ్జుపర్వినవన్నెనున్న
యున్నతం బైనదధ్యోదనంబులును
అతిరసం బగు నడ లప్పాలు పాలు
అతిరసంబులు మొదలగు ప్రసాదములు
పచ్చకప్రపుఁగలపంబు కుంకుమము
పచ్చకస్తురి సరినాటుగాఁజేసి
తిగిచి పన్నీట మేదించి కుందనపుఁ
బిగువుచూపుచునున్న భృంగారుకలును
కమ్మగా వాసనల్ క్రమ్మఁగాఁ జిత్త
రమ్మగునడగోపురమ్ము సొత్తెంచి
దందడి నవ్వేల్పుతళికులక్రిందఁ
జిందఁగాఁజేత నూర్చిన నంటివచ్చు
నొకనాఁటినెయ్యి వేఱొకదేవళమున
నొకయేట నైనను నున్నదే యనుచు
తలయూచి మెచ్చుచుఁ దనలోనె తాను
పలుమారు నాశ్చర్యపడుచు నాపడుచు

శ్రీనివాసుని నమస్కృతి చేసి దండ
గానుపించినభాష్యకారులఁ బొగడి
శ్రీనరసింహునిసేవ గావించి
దానవాంతకు జనార్దను సన్నుతించి
అలమేలుమంగకు నభివందనములు
నలిపి చెంగటి యాగశాలఁ గీర్తించి
మెఱుఁగులు గప్పఁ గ్రమ్మినభాతిరుచుల
నెఱయించు నానందనిలయంబు గాంచి
మరుగురుకల్యాణమంటపంబునకు
కరములు మొగిచి చెంగటితేజి కెఱఁగి
బంగారుగరుడుని భజియించి చెంత
సింగారమైయున్న శేషునిఁ గొలిచి
వాసన సలుదెసల్ వలగొన రాశి
పోసియుండెడు గోనపునుఁగుచట్టలును
గట్టిబంగరుసలాకలఁ గ్రుచ్చి కాచి
తట్టుపునుంగు లత్తఱి నొత్తువిధము
వసిఁడివల్లెరమునఁ బసనిచక్కెరలు
గొసరి గోవింద ముకుంద తిమ్మప్ప
అసిపరుసలవార లంతంతఁ జేరఁ
జనుదేర వేంకటశై లభర్తకును
గుట్టున మది మ్రొక్కికోరో కానుకలు
పెట్టరో దండముల్ పెట్టరో యిపుడె
కోరినకోర్కె చేకూరు నటంచు
నేరుపుపంచవన్నియచిలుకలును
కినకభూషణవస్త్రఘనవస్తుతతుల

మొనసినబండారమును దీరకొనుచు
తడబడఁ జుట్టినతనపంచకొంగు
కడకొన్న దొకకాను కానుకపెట్టి

అన్నమయ స్వామిని దర్శించుట

బంగారుగాదెలపజ్జ సాష్టాంగ
మంగవింపుచుఁ బులకాంకితుఁడగుచు
గ్రక్కున దగ్గఱఁ గనుపట్టుపసిఁడి
టక్కులతలవాకిటను గాన వచ్చు
ధళధళల్ తులకించుదరచక్రహస్త
ములు బొడ్డుమానికమును గతారమును
మంజీరకింకిణీమంజులపాద
కంజద్వయంబును గాంచనాంబరము
కటిమీదఁ జేర్చినకరపంకజంబు
తటుకునవరమిచ్చుతమ్మికెంగేలు
కులికెడుమణిమయకుండలద్యుతులు
కలకల నగు ముద్దు గారు నెమ్మొగము
మంచిముత్యాలనామంబుపైఁగాను
పించురత్నాంశుదీపితకిరీటంబు
తట్టుపునుంగుపూఁతయుఁ గిరీటాది
చుట్టినచెంగల్వచొక్కెంపుదండ
వనమాలికయును శ్రీవత్సకౌస్తుభము
అనుపమదివ్యధూపాదివైభరులు
గలిగినదివ్యమంగళవిగ్రహంబు
గలయంగఁ గన్నులకర వెల్లఁ దీర


సేవించి తనివోక శ్రీవెంకటేశు
దేవుని మటియుఁ గీర్తింపంగఁ దొణఁగె
కంటి నయ్యఖలాండకర్త నే నధికుఁ
గంటి నాయఖము నిక్కము వీడుకొంటి
పావనంబై నపాపవినాశనమ్ము
గోవిదుల్ గొనియాడు గోనేటు గంటి
నావంటిదీనువిన్నప ముద్ధరించు
శ్రీవేంకటేశ్వరు సేవించఁ గంటి
అనునర్థ మలవడ నాదేవునెదుట
ననువుగ్గా సంకీర్తనంబులు సేయ
తనుఁ జూచి యచట నందఱు మెచ్చి మెచ్చి
చనవిచ్చి తీర్థప్రసాదంబు లిడుచు
ఎదఁజేర్చి శఠగోప మిడుచు దీవింపఁ
దదనుజ్ఞ నొకవిడిదల కేఁగె నంత
ప్రాయ మెక్కుచు విష్ణుపదపల్లవంబు
చాయచాయల నెఱనంజ చూపట్టె
నలకలానిధి భక్తి కారాత్రి మేను
పులకించె నన మింటఁ బొడమెఁ దారకలు
గగనాచ్యుతుఁడు సుధాకలశంబుగొన్న
పగిదిఁ జందురుఁడు చూపట్టె నెంతయును
అరయ నన్నయగురు ననుర క్తి బెరయు
హరిబింబమో యనిహరిబింబ మలరె
హరిచరణస్మరణానక్తుఁ డగుచు
హరివాసరంబై న యమ్మఱునాఁడు
నీరీతి నెనిమిదియేఁడులపిన్న

అన్నమాచార్య చరిత్రము

బాలుఁడయ్యును నిష్ఠఁ బనిఁబూని యతఁడు
దైత్యదారకుగొంతు దఱిగినబ్రహ్మ
హత్య నేనానిఁ బాయఁగఁ జేయునట్టి
కొమరధారను దేవకులములు గొలుచు
నమరతీర్థమున నయ్యంజనాదేవి
కనకాంబరునిమెచ్చుఁ గను పనిమంతు
హనుమంతుఁ గాంచిన యాగాశ్మగంగ
సారెకు జనులదోసములు నీరగుచుఁ
బారి పోఁజేయుపాపవినాశనమున
బార్థుకోరిక లిచ్చుపాండవనామ
తీర్థంబు మొదలై నదేవతీర్థముల

అన్నయమయ స్వామిపై శతకములు చెప్పుట

నవగాహనము నేసి యాతేటనీట
ధవళంబుగా మును దాఁ గట్టు చీర
నుదికి యారగవై చి యొకరాతిదండ
నది యెండ నారెడునంతలోపలనె
నితతవృత్తంబుల వెంకటపతికి
శతకంబు కుతుకంబు సమకూరఁ జేసి
పదిరెండు నామముల్ బాగుగాఁ దీర్చి
సదమలాచారుఁడై చనుదెంచి యతఁడు
వరుసతో హరిపరివారంబుఁ గొలిచి
మరుగురుద్వారసీమకు వచ్చి మ్రొక్కి
నలవేంకటేశ్వరునపరంజితగడ
తలుపులు బీగముల్ దాచి యున్నెడను



ఆకాశగంగ.

వేంకటపతిమీఁద వివరస్తవముగ
వేంకటశతకంబు విన్నవించుటయు

వైఖానసార్చకు లన్నయమహిమ గుర్తించుట

గాలంపుఁజిక్కులు గదియించునట్టి
తాళములు వీడియుఁ దనుదనె పడిన
అలతలుపులు పెళ్ పెళ్ఞన తెఱచుటయు
నలరుచు నర్చకుం డరుదెంచి చూచి
భళిభళి యనుచు నబ్బాలకు మెచ్చి
యలదేవుమహిమకు నాశ్చర్య మొంది
గురుభక్తి నతనిఁ దోడ్కొనిపోయి చెంత
గరుడనేనేశులఁ గపిరాజముఖుల
జనకజాసౌమిత్రిసహితు రాఘవునిఁ
గనుపించుకొని నమస్కారములు చేసి
ముందరనే జగన్మోహనాకారుఁ
బొందినపసిఁడిసొమ్ముల నిమ్ముగొనుచు
కారుమెఱుంగుతీగలుచుట్లు నిలుపు
ధారాధరంబుచందముఁ జూపువాని
పంచాస్త్రకోటిసంపదఁ జక్రసహిత
పంచబేరాకృతి బొగ్గైనవాని
శ్రీవేంకటేశు నాశ్రితకల్పకంబు
నేవించి వినతుఁడై చేతులు మొగిచి
బహులాంగరంగవైభవములతోడ
మహితచందనపుష్పమాల్యవైఖరుల
ధూపనీరాజనాదులతోడ వైది

అన్నమాచార్యచరిత్రము

కోపచారముల నాయుర్వీధరునకు
మురవైరి రెండవమూర్తియో యనఁగఁ
గరమొప్పుచున్న వైఖానసోత్తముఁడు
నంబి చెంగటఁ బూజనము సేయుతఱిని
పంబినభక్తి నబ్బాలుండు మఱియు
వేంకటప్పకు విన్నవించినతొంటి
వెంకటశతకంబు విన్నవించుటయు
పెట్టినముత్యాలపే రాయశోద
పట్టి పాదములపైఁ బడఁ బ్రసాదించె
నది చూచి యర్చకుం డరు దంది వచ్చి
ముదమున శఠగోపమును ప్రసాదించి
యీయన్న బాలుఁడే యెన్నఁ గోనేటి
రాయనిదివ్యవరప్రసాదుండు
కాకున్న నీనవ్యకావ్యంబు సేయఁ
జేకూరు నెట్లు చర్చింపంగ ననుచు
నఁదఱు పిన బాలు నాదరింపుచును
జందనతీర్థప్రసాదంబు లొసగ
చేకొని బాలుండు శిరసావహించి
దాకొని కోనేటిదరి భుజియించి
యాదివరాహుగేహమున సుఖించి
ద్వాదశినాఁడు నాధవళాక్షుఁ గొలిచి
దేవునియాఁపెద్దతిరువీథివెంటఁ
గోనెల వలచుట్టుకొని యేఁగియేఁగి
సారెసారెకు రాగసంగతి గదుర
నారాయణస్మరణంబు సేయుచును

నకలంకమై చల్లనై చూడఁ దగిన
యొకపంచతిన్నెపై నుండె నుండుటయు

అన్నమయకు వైష్ణవయతిచే పంచసంస్కారములు

పాయనితనమీఁదిపరమానుర క్తిఁ
దోయజాక్షుఁ డలతోలినాఁటిరాత్రి
ననఘుండు హరిపరాయణచిత్తుఁడైన
ఘనవిష్ణుఁ డనుమానికలలోన వచ్చి
దయమీఱ నిట్లనుఁ దార్ల్లపాకాన్న
మయనామకుండైన మద్భక్తుఁ డొకఁడు
వడుగు నల్లనిచిన్నవాఁడు నన్నెపుడు
నడుఁగక సంకీర్తనముసేయు నెపుడు
ముద్దుగారెడువాఁడు మోహనంబైన
మద్దికాయలవాఁడు మనవాఁడె వాఁడు
గుదిగొన్ననునుపట్టుకుచ్చులద్రండె
ముదమున నిజభుజంబున నించువాఁడు
కడవేగ రేపు నీకడ కేఁగుదెంచుఁ
దడయక నీవు ముద్రాధారణంబు
గావింపు నామాటగా వాని కనుచు
దేవుఁడు తనదుముద్రిక లిచ్చె నంత
యతి మేలుకొని యరు దంది గోవిందు
సతమైనభక్తవాత్సల్యంబుఁ బొగడి
యటిమటి సూర్యోదయంబున కెల్ల
మఱవక నిత్యకర్మంబులు దీర్చి
కరమున శంఖచక్రపుముద్ర లంది

హరియాజ్ఞ వాఁకిటి కరుదెంచి నిలిచి
కేళిమై వెన్నునిఁ గీర్తింపుచున్న
బాలునిరూపు తప్పక విలోకించి
యెఱుఁగఁగా హరియానతిచ్చినయట్టి
గుఱుతు లన్నియుఁ దొరకొన సంతసమున
నన్న నీపే రేమి యనిన నావడుగు
నన్నయ నానామ మని సాగి మ్రొక్కి
వినుతింపఁ జూచి ననిన్మయుం డగుచు
మునినాథుఁ డాతనిముద్దుసేయుచును
తనచేత నీవు ముద్రాధారణంబు
గొనకొని సేయించుకొనఁగ నోపుదువె
యన విని శిశువు కృతార్థుండనై తి
నన విని వేదమార్గానుసారమున
నాతని శంఖచక్రాంకితుఁ జేసి
రీతిగాఁ బంచసంస్కృతులు గావించి
శ్రీసతుఁ డానతిచ్చినప్రకారంబు
తాను వైష్ణవులు నాతఁడు భుజియించి
తనకలగన్నయంతయుఁ దేటపఱచి

(గ్రంథపాతము)

వేద్యంబులగు వేద వేదాంతిముఖ్య
విద్యల నధికుఁడై వెలసియుండుదురు
తెల్లంబుగా దేహదేహిభావమున
నెల్లవస్తువులును నీవెకాఁ దలఁచి
పరచింత లుడిగి నాపైనె విన్యస్త
భరుఁడవై యుండు శుభంబు లన్నియును

నేమో ! ఇందుకుఁ దార్కాణగాభజనగోష్ఠులవారు తొలుదొలుత తాళ్ల పాకవారి సంకీర్తనములనే యాలాపింతురు. కాని యిటీవల వీనియెఱుక మఱుగుపడిపోయినది. వీనిజన్మస్థానమగు తిరుపతిలోనే వీనిప్రాభవము వెలయ లే దనఁగా నిఁక నితరస్థలములమాట చెప్పనేల ?

ఈ సంకీర్తనములు తెల్గునాఁటివిష్ణ్వాలయములలో దివ్యప్రబంధ ములుగా నిత్యసంకీర్తనార్హములుగా నెగడఁదగినవి. ఆయాదేవాలయముల యధికారులును ప్రభుత్వమునారును వీని కర్హమయినయాదరము కల్గింతు రుగాక ! త్యాగరాజకీర్తనలవలె నివి సంగీతపుఁజమత్కారములు రాగ స్వర విహారములు పుక్కిలించునవిగా నున్నవో లేదో నిరూపించుయో గ్యతనాకు లేదు. గానవిశారదులే దానిఁగనుఁగొనఁ దగినవారు.

ఈ సంకీర్తనఫలములు గాయకులగానామృతమునఁ దోగి మూగి యాస్వాద్యము లయినప్పుడే వానితీయన తెలియనగును.

శ్రీవేంకటేశ్వర వైభవము.

ఉపనిషన్మంత్రములవలె శ్రీవేంకటేశ్వరమూర్తి తొలుత నాయా మతములవారికిఁ గొంతకొంత యానుకూల్యము గొల్పునవయవాలంకా రాదికముతో వెలసి తన నిజాంతరంగమును నీరు కొలఁది తామరయన్న ట్లుపాసకు లగువారి యోగ్యత కొలఁదిగా గోచరింపించుచు మహిమాభి రామమైరహికెక్కినది. పలుమతములువారు పలుదెఱఁగుల వేంకటేశ్వ రుని భావించుచుండుట నన్నమాచార్యుఁడును వివరించినాఁడు.

(చూ. 26 పుట. పీఠిక.)

శివుఁడని, శక్తియని, భైరవుఁడని, జినుఁడని, స్కందుఁడని, తమ తమ నిర్ణయముల కనుకూలము లయిన రూపరేఖలను బ్రమాణములను జూపుకొనుచు పలుమతస్థులవారు పలుకుబడి చెల్లించుకొనుచు వైవిధ్య

ననఘాత్మ నినుఁ జెందు నని వరం బిచ్చి
జననివాక్యము ద్రోయఁ జనదు కుమార
పోయి రమ్మనిన నప్పుడు మేలుకాంచి
యాయచ్యుతునిఁ గొనియాడి మ్రొక్కుచును
జననియు దాను నిచ్చలుఁ దొంటిపురికిఁ
జనుదెంచి నిజనివాసముఁ బ్రవేశించె

అన్నమయ పెండ్లి

నెలజవ్వనము మేన నిగురొత్తుకొడుకుఁ
దలిదండ్రు లరసి యాశనిఁ దోడుకొనుచు
కులములవారింట్లకును బోయి సుతున
కెలమి మీఁదుచులు నీవలె నన్న
నేవేళఁ జూచిన నితఁడు శ్రీరామ
గోవింద హరి యనుకొనుచుండుఁ గాని
యలవోక సంసార మది యిచ్చఁ దనకు
వలె ననఁ డది యెట్టువంటిగొం కైన
నాచారములదాసరయ్యను జూచి
చూచి యేగతిఁ బడుచుల నిచ్చు ననిన
వారలకలలోన వారిజోదరుఁడు
దారియు మొనఁ జూపి తనదుభక్తునకు
నన్న యార్యునకుఁ గన్యకల నిమ్మనిన
నన్నన్న యని వారు నరు దందికొనుచు
తిరుమల మ్మనునొక్కతిరువాలుఁగంటి
నరుదై నయక్కలమ్మను నొక్కకన్య
బంగారు ప్రతిమలభావంబుఁజూప
సింగార మొలుపుగాఁజేసి మోదమునఁ

గ్రన్నన నాగమో క్తప్రకారమునఁ
జెన్నుగాఁ బెండిండ్లు చేసి రంతటను
పరమేశుఁడగు నహోబలనృసింహుండు
గురుభావమునఁ జేరుకొని త్రిదండంబు
నానరసింహు చక్రాదిమంత్రములు
తానె ప్రత్యక్షంబు దయనేయఁగొనుచు
హరి హయగ్రీవుఁ బ్రత్యక్షంబుఁజేసి
ధరనర్వతంత్రస్వతంత్రుఁడై నట్టి
వేదాంతదేశికు వెంకటాచార్యు
నాదివ్యసాంప్రదాయమున వర్తించు
శఠకోపమునివద్ద సకలవేదాంత
పఠనంబుఁ జేసి యభంగవిస్ఫూర్తి
హరిపూజ హరిసేవ హరికీర్తనంబు
హరిమననము ధ్యాన మనిశంబుఁ దనకు
ఘనతరసకలభోగంబులుగాఁగ
మనుచువాల్మీకిరామాయణ మెల్ల
రాగంబుతో ననురాగంబుతోడ
బాగుగా గంధర్వ బాగుగాఁ జదివి
పాటలన్నియుఁ దనపాటపిమ్మ టన
పాటపాటనె పాటపాడి చూపఁగను
విన్నవా రెల్ల నుబ్బిళ్లూరి యొక్క
ప్రన్నవీనులు నిండుపండువుల్ సేయ
తుంబురుఁడో నారదుఁడో కాక యీవి
ధంబునఁ దిరుగు గంధర్వుఁడో కాక
మనుజుఁడో యీయన్నమయ యని సర్వ
జనులును గొనియాడి సంతసింపఁగను

సాళ్వనరసింగరాయఁ డన్నమాచార్యు దర్శించుట

నావా ర్తవిని విని యట్టిమహాను
భావునిఁ గన బాళిఁ బడుచు డెందమున
నాచేర్వ టంగుటూ రను పురంబేలు
రాచమూకలలోఁ బరాక్రమశాలి
నాళీకబాంధవాన్వయుఁడజేయుండు
సాళువ నరసింహజనపాలుఁ డొకఁడు
పరివారవాద్యసంభ్రమము రెట్టింప
కరమొప్పఁ జేకానికలు గొనివచ్చి
యూతాళ్లపాకాన్నమయ్యకు సాగి
చేతులు మొగిచి మచ్చికఁబూజ చేసి
శ్రీకృష్ణమన్ననఁ గ్రీడిభూచక్ర
మేకచక్రంబుగా నేలినపగిది
నాలాగు మీసహాయము నాకు గలుగ
నేలుదు ధరయెల్ల నేకచక్రముగ
ననుఁ మన్నించి విన్నప మాలకించి
క్రన్నన మాయూరి కడకేగుదెంచి
మాకు బుద్ధులు సెప్పి మాచేయుపూజ
చేకొని మమ్ము రక్షింపరే యనిన
సహజవైష్ణవభ క్తి సలిపెడువాని
సహవాసమైన దోసములే దటంచు
నతఁడు పట్టించిన యందలంబెక్కి
యతఁడు భృత్యప్రాయుఁడై కొల్చిరాఁగ
చని టంగుటూరి కేశవమూ ర్తిఁ గాంచి

వినతుఁడై యతఁడు కోవెలదండఁ దనకు
సకలసంపదలతో సవరించియున్న
యొకపెద్దనగరిలో నొగిఁబవేశించె

నరసింగరాయఁడు విజయములందుట

నానాఁట నానరనాథుండు వేఱు
లేనికూరిమితోడ లీయనెయుండె
తనసంపదలు సమస్తము నన్నమయ్య
వని యెన్ను నడకల నారీతి నడచు
నేపని గలిగిన నెఱిఁగించికాని
చేపట్టి తనయంతఁ జేయఁ డెప్పుడును
హితునిఁగా గురునిఁగా నెల్ల బంధులఁగ
నతనినే భావించి యుంగవింపుచును
పావనుం డగుతాళ్ల పాకాన్నమయ్య
దీవెన లంది వర్ధిలుచు నారాజు
బలియుఁడై పరిపంథిబలముల నడఁచి
నలిరేగి సింహాసనంబు చేఁగొనుచు
తనరాజధానియై తనరారుపసిఁడి
పెనుగొండ గతినుండు పెనుగొండ నుండి
యన్నమాచార్యుల నటకు రావించి
యెన్నిక నెదురుగా నేతెంచి మ్రొక్కి
కనకాంబరాదుల గ్రామసంతతుల
గనువారలకు దండగాఁ బూజ చేసి
వెన్నునిపై విన్నవించిన లోక
సన్నుతంబైన మీసంకీర్తనములు

విన నాకు మిక్కిలి వేడు కయ్యెడును
ననఘాత్మ వినిపించు మనిన నగ్గురుఁడు

అన్నమాచార్యుఁడు సంకీర్తనములుపాడుట.

కెలనఁ జూపట్టుసంకీర్తనపరులఁ
బిలిచి లెస్సగ వినిపించఁగా వలయు
నిపు డన్న వారలు నెడఁ బాఁఁబాఁఁ
దిపిరిదండెలు శ్రుతుల్ తిన్నగాఁ గూర్చి
దండిమై నెఱుగానదండెయు వాద్య
దండెయుఁ దానసంతానంబు చూప
స్థాయి షడ్జమును బంచమమును జేసి
తాయముల్ కడువింత డాలుగాఁ జూప
తేనెల్పె తేట తిన్ననిచెఱకు
పానకముల నేరుపఱిచినమేలు
చక్కెరలోతీపు చల్లఁదెమ్మెరలు
చిక్కనికపురంబు జీవరత్నములు
కలయమృతంబు మీఁగడ మీఁదిచవులు
చిలుకుచుఁ గవులెల్లఁ జేయెత్తి మ్రొక్క
వెంకటపతికిఁ గావించినమంచి
సంకీర్తనముల రసంబు లుట్టఁ గను
సింగార మొకకుప్పఁ జేసినరీతి
రంగై నరాగవర్ణములఁ బొడుటయు

రాయలన్నమాచార్యుసత్కరించుట

తవిలి యెన్నినఁ గాళిదాసాదు లైన
కవులందుఁ బిక్కినకవులందు నిట్టి

కవితయు నిట్టిశృంగారభావంబు
వివరింపఁ గంటిమే వింటిమే మున్ను
కన్నవిన్నవి గావు గదర యీపదము
లన్నయార్యునివి మోహనమూర్తు లనుచు
వీనులవిందుగా విని చాల మెచ్చి
యానందవార్ధి నోలాడి యారాజు
పచ్చలకడియాలు బంగారువ్రాఁత
పచ్చడంబులును గెంబట్టుకుళ్లాయి
యంగదంబులు నుభయాతపత్రములు
రంగైనవింజామరలజోడు మంచి
యుదిరిచేసినగిండియును గళాచికయు
మొదలైన నెల్ల సమ్ముఖమున నొసగి
తనపెద్దనగరియొద్దనె యొక్కనగరు
ననువొందఁ జూపించి యట నుండఁ బనిచి
యనుదినంబును వేంకటాద్రీశుఁ గొనాది
వినుతులు వేడుక వినుచుండి యుండె
నరనాథుఁ డట నొక్కనాఁ డన్నమార్యుఁ
బరిచరవర్గంబుఁ బంపి రమ్మనిన

రాయలన్నమాచార్యుని మరలఁ బిలిపించుట

కనకాంబరునిగుణగణమణుల్ శ్రుతులు
గని చిక్కుగొనురీతి గనుకపోలములు
నత్తజి మదిలోని హరికీర్తి మొలక
లొత్తినగతి నున్న యూర్ధ్వపుండ్రములు

కళాయి కుళాయి-వ్రాఁతప్రతి గనకపొంగళ్లు-వ్రాఁతప్రతి.

లాలితాచ్యుతభక్తిలలన వసించు
మాలికగతి తిరుమణివడంబులును
తలనిడువిష్ణుపాదపుఁదమ్మిపువ్వు
మెలుపైనకెంబట్టుమేలుకుళ్లాయి
నరవిందనయనుకృపామృతధార
కరణిఁ జూపకైడుకంఠమాలికయు
నరహరికై కంకణము గట్టియున్న
నరణిఁ జూపట్టుపచ్చలకడియములు
ధవళనేత్రుని శారదాపిలాసంబు
నివసించు నట్లున్న నిలువుపేరణము
వాసుదేవునియాజ్ఞ వడిఁ జుట్టుకొన్న
యాసత్త్వగుణమన నలరుదుప్పటము
నలవడఁ జతురంతయానంబు నెక్కి
బలసి సంకీర్తనపరులు సేవింప
ఘనతరధవళశంఖధ్వాన మడరఁ
జనుదెంచి నృపతియాస్థానంబు చెంతఁ
బల్లకి డిగి వెంటఁ బరగువైష్ణవుని
నల్లన చెయ్యూఁది యాలోని కరిగి
కూరిమిఁ దనరాక కోరి వీక్షించు
నారాజుఁ గదిసి నెయ్యముతియ్య మెఱగి
సాలవక "శ్రీనివాసో రక్ష" తనుచు
నెలమిఁ జేతిరుమణి నిచ్చి నిచ్చటయు
నెదురుగాఁ జనుదెంచి యెలమిఁజేకొనుము
ముదమున గరపద్మములు సాగి మ్రొక్కి

యన్నమాచార్యుతో ననుగు దీపింప
తిన్ననిపసిఁడిగద్దియమీఁద నుండి

మరలఁ బాటలుపాడించుట

కవులు విద్వాంసులు గాయకుల్ భూమి
ధవులు సామంతులు దనుఁ జుట్టి కొలువ
నంగజగురుమీఁద నభినవంబైన
శృంగారయుతపదశ్రేణిఁ బాడింప
"చెలులార వేంకటశిఖరినాయకుని
కలికికిఁ గడగంటఁ గనుపట్టు నెఱుపు
చెలువ మేగతి నుండెఁ జెప్పరే" యనిన
"నలువునఁ బ్రాణేశునాటినచూపు
నిలువునఁ బెఱుక నూనినశోణితంబు
తలపోయఁ గాదు గాదా" యన్నపదము
పలుమరుఁ బాడించి పాడించి చొక్కి
తలయూచి "యిది! కవికర్త్వం" బని మెచ్చి
యనుపమంబైన ద్రోణాచార్యమహిమ
గనియుఁ ద్రౌపదితండ్రి గర్వించినటుల
నన్నమాచార్యమహత్త్వ మంతయును
గన్నారఁ గనియును గర్వాంధుఁ డగుచు
పదరక వేంకటపతిమీఁద నుడువు
పదములరీతి నాపై నొక్కపదము
చెప్పుమా యనవుడుఁ జెవు లిరుగేల
నప్పళింపుచు మూసి హరిహరీ యనుచు
పరమపతివ్రతాభావంబుఁ బూని
హరిముఖుండునిఁ గొనియాడు నాజిహ్వ

నినుఁ గొనియాడంగ వేర దెంతైన
నను నెట్లు పలికితి నైచ్యంపుఁబలుకు
నాయచ్యుతునిఁ దక్క నన్యుల వినుతి
సేయుట నాకన్న చెలియలివావి

సంకెలవేయించుట

నిను నొల్ల నిటువంటి నీపొందు నొల్లఁ
జనియెద వేంకటేశ్వరుఁ గొల్వ నేను
అనుచు దిగ్గనలేచి యరిగెడుగురుని
పనిఁబూని భటులచేఁ బట్టి తెప్పించి
తనబొల్యసఖ్యంబుఁ దలఁచి సంపదలఁ
దనయంతవానిఁగా దనరఁజేసితిని
గబ్బిమై నొకమాట కావలె నన్న
గొబ్బునఁ గోపించుకొన నేలవచ్చె
నీ వేమిసేయుదు నిను నింతసేయు
నావల్ల నేరము ననుఁ నింతసేసె
ననిఁ కనుఁగవ యెఱ్ఱనై నిప్పు లురుల
ననుచరవర్గంబు నదలించి పిలిచి
లోఁగి నే నెంత దాళుచుఁ వేఁడుకొనిన
లోఁగనిపుడమివేలుపుదంటకోడి
అంకెలు చన మూరురాయరగండ
సంకెల నిడి మొగసాలలో నిడుఁడ
యన మాడిగెలవార లాచార్యుఁ దోడు
కొనిపోయి మొగసాలఁ గూర్చుండ నిలిపి
కొంకుచు రాజునకును భయంపడుచు

శంక లేమియులేక నంకెలవేసి
కావలియై నలుగడ నుండి రంత
కోవిదుఁడైన యగ్గురువరేణ్యుండు
మునుపు ప్రహ్లాదుండు మురవైరిఁ దలఁచి
దనుజబాధలఁ గాలఁ దన్నిజకరణి
ఫణిరాజశై లేంద్రుఁ బ్రణతార్తిహరుని
గణుతించి హృదయపంకజవీథి నిలిపి
"పంకెల లిడువేళఁ జంపెడువేళ
నంకిలి ఋణదాత లాగెడువేళ
వదలక వెంకటేశ్వరునినామంబె
విదలింపఁ గతిగాని వేఱొండు లేదు
వనమాలి యతఁడె నావగపెల్ల నుడుపు"
ననుధర్ములతోడ నలవడియుండ
నంకిలితాత్ముఁడై పరగువ నొక్క
పంక్తి రసము జెప్పి శరణు సొచ్చుటయు
ఘల్లున వీడి శృంఖల లూడి గుండె
ఝల్లని చూచి యచ్చటవారు బెగడి
యీవిధం బంతయు నారాజుతోడ
వేవేగఁ బ్రకటించి విన్నవించుటయు
వసి ఘడి సింహాసనము డిగ్గ నుఱికి
పగడొన్న బెబ్బులి పగిది నేతెంచి
అన్నయాచార్యునిఁ జూచి యయ్యారో వద్ద
నున్నవారల కెల్ల నొగిలించి మించి
మేయ వీనంకెల్లు వీడె నటంచు
మాయురె నీ వెంతమాయవన్నిననుఁ

నేనేల పోనిత్తు నిది నిక్కమైన
నేనుండి తిరుగ వేయించెద నిప్పుడు
కిదుకక నీదునంకీర్తనంబునకు
నది వీడెనా నిజం బని యెన్నవచ్చు
నీపాలిదైవంబు నిన్ను నీమహిమ
బాపురే యని మెచ్చి పాటింపఁ దగును
ననుచు నొద్దనె యుండి యానిగళంబు
తనికి చే నెత్తి యిద్దఱు దేర మగుడ
నెకసక్కమునకు వేయించిన గుఱ్ఱఁడు
నగి తొంటినంకీర్తనము నేయుటయును
కాలినంకెల చిటికనవ్రేలిఱలుము
చీలలు వీడి చెచ్చెర నూడి పడిన

రాయలపశ్చాత్తాపము

పరికించి భూపతి భయ మంది యతని
చరణాబ్జములఁ జక్క సాగిలి మ్రొక్కి
కన్నీరు గదుర గద్గదకంఠుఁ డగుచు
పన్నినదైన్య మేర్పడఁగ ని ట్లనియె
నపరాధి నపరాధి నన్నమాచార్య
కృపఁ జూడు ననుఁ నీవు కృపణశరణ్య
యెఱుఁగనిపసిబిడ్డఁ డేమైనఁ జేయ
నరుదై నతల్లికి నలుగంగఁ దగునె
నను నీవు పిన్నటనాఁటఁ నుండియును
బోషపడ బంటుగాఁ బనిగొంటి గనుక
మండెమేళమున నీమహిమఁ జింతింప

కిందఱవలె నేన యిట్టు చేసితిని
వేంకటపతివి నీవే మాకు మనసు
శంక లింకించి ప్రసన్నుండ వగుము
నీవలిగిన నల్లు నీలవర్ణుండు
నీవు మెచ్చిన మెచ్చు నీరజోదరుండు
నాయర్థ మంతయు నన్న మాచార్య
నీయండె కంటిమి నిక్కంబు గాఁగ
నని పట్టమహిషితో నతనిఁ గీర్తించి
పనిఁ బూని పన్నీటఁ బొదములో కడిగి
బంగారువిరులజొంపములఁ బూజించి
పొంగారువేడుక భూషణావళులఁ
జిత్రాంబరంబులఁ జిత్రవస్తువులఁ
చిత్రంబుగాఁగ భూషించి తోషించి
తనకుఁగా మునుపాయితం బై నపసిఁడి
యనుసులచతురంతయాన మెక్కించి
భజయించి తనమూఁపు పల్లకికొమ్మ
నిజభుజంబున నిడి నెమ్మి గాపింప

అన్నమాచార్యుఁడు రాజు ననుగ్రహించుట

నది గని ముద మంది యన్నయార్యుండు
సదయుఁడై నృపతి నెంజలిఁ బ్రస్తుతించి
మునుపటినీచేయు మొక్కలంబునకు
ననుతాపమును జెంది తది కారణమున
మునుకొన్న యపరాధమును తాళుకొనియె
ననుజారి యింక నింతట నుండి నీవు

నరహరినంకీర్తనము సేయువారిఁ
బరనమానులుగాఁగఁ బరికింపవలదు
మురవైరికృతయుగమున సర్వజనుల
నిరతనిజధ్యాననిష్ఠచే మెచ్చు
క్రతువులఁ ద్రేతాయుగమున నర్చనల
బ్రతిలేనియట్టిద్వాపరమున నలరు
నామూఁడుయుగముల ధ్యానాదివిధుల
నేమేమి నరులకు నిచ్చు నన్నియును
జలజోదరుఁడు నిజసంకీర్తనమునఁ
గలియుగంబున నిచ్చుఁ గావున నీవు
ప్రతిలేనివేంకటపతిమీఁద భక్తి
నతనిదాసులమీఁద నారీతిభక్తి
వదలక మను మని వరదుఁడై పలికె
నదిమొద లారాజు నఱలేనికూర్మి
సభయుఁడై యన్నమాచార్యు శేషాద్రి
విభునిఁగా నాత్మ భావింపుచు నుండె
సకలలోకములు నాచందాన గురుని
సకలంకగతిఁ గొనియాడంగఁ దొడఁగె
నారాజు వీధ్యాని యాదేశికుండు
నారాయణాచలనాథు సేవించి
శృంగారమంజరిఁ జేసి శేషాద్రి
శృంగవాసునకు నర్పించి యిచ్చుటయు
నాదుచుఁ బతకమా కన్నుల జోల
పాడఁగ నాఁ డెల్లఁ బసిబిడ్డ నైతి
నాకృష్ణమాచార్యునధ్యాత్మవినుతి

రాశిఁ గొన్నాళ్లు విరక్తుండ నై తి
జగతి నీశృంగార సంకీర్తనముల
కగపడి మంచిప్రాయపువాఁడ నయితి
నని వేంకటేశ్వరుఁ డన్నమాచార్యుఁ
గనుఁగొని వాత్సల్యు గారవించుటయు
వేదముల్ పొగడఁ గోవిదులు నుతింప
నా దేవతలు కొనియాడ గోవింద
నే నిన్నుఁ గొనియాడ నెంతటివాఁడ
నానేర్పు నీనేరు పరసి చూచినను
పలికెడువీణలోపలిచక్కఁదనము
పలికించునతనిదై పరగినరీతి
నని వినుతించి యయ్యంబుజోదరునిఁ
దనుఁ గన్నతండ్రి నెంతయు మెచ్చుఁజేసి
ప్రతివత్సరంబు తప్పక వృషభాద్రి
పతికిఁ గావించునాబ్రహ్మోత్సవములు
సేవించుకొనుచు నాశ్రీశై లనాథు
పావనవినుతిప్రభావంబుచేత
జగతిపై సకలవాచాళుద్ధి కలిగి
నగుచు నై ననుఁ దీవనల నిచ్చెనేని
లలిమీఱఁ గినిసి యెల్లమిఁ దిట్టెనేని
యల రెండు నెపుడు ప్రత్యక్షమై చూపు

అన్నమాచార్యుని మహిమలు

నావరకృత్యంబు లన్నింటి లెక్క
గావింప నాకు శక్యమె నాటివార

లెఱిఁగుదు రవి పెద్ద లెఱిఁగింప వినుచు
నెఱిఁగినకృతకృత్యు లిపుడును గలరు
అయిన నందొకకొన్ని యనఘమానసుల
వీనులవిందుగా వినుతింతు నేను
మండెమురాయనామకనరసింహ
దండనేత్రున కిష్టధనబలస్ఫూర్తి
ననుపమంబుగ వేంకటాద్రిచెంగటను
తనయగ్రహారమై తనరుచునున్న
మరులుంక (?) నొకజీడిమామిడి దాన
సరసంబు వోయినచవిపండ్లు పండు
నెట్టనె గొప్పవై యేపారుపండ్ల
విఱ్ఱవీఁగుచుఁ దనవీథి నెన్నడిమి
మినుకై నమంచిమామిదీతి నెదుటఁ
గనుపట్టు నాచెట్టుఁ గనియొక్కనాఁడు
కపటమానసులయాకారంబు పోలె
నపు డెంతో దృష్టప్రియంబు లైయున్న
శ్రీమాధవునకు నర్పించి యాపండ్లు
తా మారగింప వత్తఱిఁ బండ్లు పులియ
నమృతంబు తోఁబుట్టు వగుపద్మమోవి
నమృతంబు తనివోవ నానువెన్ననికి
నీయెడ నెఱుఁగక యీజీడిపులుసు
కాయ లెట్లాసఁగితిఁ గటకటా యనుచు
నాచెట్టు ముట్టితి నప్పయ్య దీన
నేచినదుర్గుణం బెల్లఁ బోఁజేసి
యించైనతియ్యమాడిసేయు మనిన

పంచదారలవంటిఫలముల దయ్యె
నానుద్దివిని యొకఁ డట పెండ్లియాడ
గానువీనము నాకుఁ గల్గ దీపింపు
మన విని యటువలె నౌఁగాక యనిన
వెనుకొని వాఁ డెన్ని వేఁడినఁ గాని
కానువీసంబునే కాని యొక్కరుఁడు
చేసేత నొకరూక చేతిలో నిడఁడు
అది విని యది యొట్టిదని గాయకుండు
తదనుజ్ఞ మహిమగాఁ దలఁచి యేతేంచి
ఓతండ్రి నాపెండ్లి కొదవెడుధనము
చేతికి రా దయసేయవే యనుడు
నటువలె నౌఁగాక యనిన నావిప్రుఁ
డట వీథి కేఁగెడునపుడు రా జొకఁడు
నాదరంబునఁ బిల్చి యడిగినధనము
ద్వాదశీకన్యకాదాన మిచ్చుటయు
నావార్త విని జను లరు దందికొనుచు
వావిరి నొడివలావళికిఁ గాఁ బెగడి
చెలువొందునాగురుశ్రీపాదరక్ష
తల నిడి తమయాపదల వీడికొనిరి

అన్నమాచార్య పురందరదానుల చెల్మి

గద్యపద్యముల డెబ్బదిరెండుమంది
యాద్యులచేఁ గొనియాడించుకొన్న
రసికుండు శ్రీపండరంగవిట్ఠలుఁడు
కొనరెడుభక్తి చేకూరఁజేసేత

నెనయ సంధ్యలకు నీ ల్లియ్యఁ జేకొనుచుఁ
దనరుపురందరదాసాహ్వయుండు
పరమభాగవతుఁడై పరగుచు నంద
వరకులాగ్రణి యైనవైష్ణవోత్తముఁడు
సహరించు మురవైరినంకీర్తనములు
కువలయంబునఁ బేరుగొన్న మాత్రమున
తలఁచినభూతబేతాళపిశాచ
ములు పాతిపోవ నిమ్ములఁ శుభఁ బొనగ
విని కనియును లోన వెఱఁ గందికొనుచు
చని తాళ్ళపాకశానమఁ డన్న మయ్య
వెన్నునిఁ గాని భావించి కీర్తించి
సన్నుతిసేయ నాచార్యవర్యుండు
నతని పిల్లలునిఁగా ననయంబు దలఁచి
ప్రతిలేనిగతుల సంభావించె నపుడు
నీరీతిమహిమ లనేకముల వెలయ
వారక వరభాగవతులు గీర్తింప

అన్నమాచార్యులరచనలు

యోగమార్గంబున నొకకొన్ని బుధులు
వైరాగ్యరచనతో వాసింపఁ గొన్ని
రాగిల్ల శృంగారరసరీతిఁ గొన్ని
సారసనేత్రుపై సంకీర్తనములు
సరసత్వమునఁ దాళవముఖముల్ గాఁగ
పరమతంత్రమును ముప్పది రెండువేలు
ప్రవిమలద్విపదప్రబంధరూపమున

పవముగా రామాయణము దివ్యభామ
నావేంకటాద్రిమాహాత్మ్య మంతయును
గావించి రుచుల శృంగారమంజరియు
శతకముల్ పదిరెండు సకలభామలను
ప్రతిలేనినానాప్రబంధముల్ చేసి


అన్నమాచార్య సంతతి.

సిరివరు మెప్పించి చెలఁగి యాదేవు
వరమున దనయంతవారిఁ బుత్రకుల
నరనయాచార్యు నున్నతయశోధనుని
తిరుమలాచార్యుని ధీవిశారదుని
గాంచి వారును దనకరణి విద్యలను
గాంచనాంబరుభక్తికలిమిఁ బెంపొంద
శౌరికథాసుధాసల్లాపగరిమ
ధారుణి నెంతయుఁ దనరారుచుండె
మనసునఁ గపటంబు మాని సద్భక్తి
శనఘుమా నీయన్నమాచార్యచరిత
వినిన వ్రాసినఁ బేరుకొనినఁ జదివిన
జనులకు నిష్టార్థసౌఖ్యంబు లొదవు
నని యలమేలుమంగాధీశుపేర
ననమండలాంతరాహితమూర్తిపేర
హరిపేర దరచక్రహస్తునిపేర
ధర నెన్నుమాకులదైవంబుపేర
నాలీలఁ దాళ్ళపాకాన్నమాచార్యు
నేలినశ్రీవేంకటేశ్వరుపేర

నంకితంబుగను శ్రీహరిభక్తపాద
పంకజార్చక తాళ్ళపాకాన్నమార్య
తనయ తిమ్మార్యనందన రత్నశుంభ
దనుపమశ్రీవేంకటాధీశదత్త
మకరకుండలయుగ్మమండితకర్ణ
నకలవైష్ణపాదసంసేవ కాబ్జ
నదనావధూలబ్ధనరసకవిత్వో
విదితమానస తిరువేంగళనాథ
[1] విరచితసద్భక్తివిభవాన్నమార్య
చరితంబు జగదేకసన్నుతం బగుచు
నాచక్రశంఖాంకయశముతోఁగూడ
నాచంద్రతారార్కమై యుండుఁగాత.

---

1 విరచితం బైసయ్యాయన్నమాచార్య-వ్రాఁతప్రతి.


తిరుమల తిరుపతి దేవస్థానం
ముద్రాక్షరశాలయందు ముద్రితము.
తిరుపతి.
ప్ర. 250 9—11—48.